
# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 114 | హైదరాబాద్ | బుధవారం 22-10-2025 | పేజీలు : 12 | వెల : 1.00

11లో

జపాన్ కొత్త ప్రధానికి
మోదీ శుభాకాంక్షలు

## రాముడి స్ఫూర్తితోనే ఆపరేషన్ సిందూర్

### దీపావళి లేఖలో ప్రధాని మోదీ

- దేశ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధాని మోదీ లేఖ
- రాముడి స్ఫూర్తితోనే 'ఆపరేషన్ సిందూర్' చేపట్టామన్న ప్రధాని

11లో






150కి పైగా నామినేషన్లు

## ముగిసిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నామినేషన్ గడువు

- నేడు మధ్యాహ్నం 3 గంటల వరకు ముగిసిన నామినేషన్ గడువు
- గేటు లోపల ఉన్న వారికి నామినేషన్ వేయడానికి అవకాశం
- బరిలో ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్రులు, రీజనల్ రింగ్ రోడ్డు బాధిత రైతులు

11లో

## నేటి భారతం

- ప్రకృతిని కాపాడితేనే మనిషి నిలుస్తాడు.. లేకపోతే మనిషి అంతమవుతాడు.
- పర్యావరణం మన సొత్తు కాదు.. మన పిల్లల నుంచి తీసుకున్న అప్పు.
- ఒక మొక్క నాటు అంటే భవిష్యత్తు నాటినట్టే.
- వాతావరణాన్ని రక్షించడం మన బాధ్యత కాదు.. అది మన జీవనాధారం.
- ప్రకృతిని ప్రేమించు, అది నిన్ను రక్షిస్తుంది.
- భూమి మనకు వారసత్వం కాదు.. మనం భూమికి సంరక్షకులం.
- ఆక్సిజన్ కొనలేం, కాబట్టి మొక్కలను నాటుదాం.
- పచ్చదనం మన పండుగ, పర్యావరణం మన పూజ.
- నువ్వు మారితే నీ చుట్టూ ప్రపంచం మారుతుంది..
- పర్యావరణాన్ని రక్షించు. ప్రకృతి కోపం భయంకరం.. ప్రకృతి ప్రేమ అనిర్వచనీయం.

– విష్ణు ప్రసాద్

## విషతుల్యంగా మారుతున్న హైదరాబాద్ వాతావరణం



తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నేటి రోజుల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న మహానగరంగా నిలుస్తోంది. అయితే ఈ అభివృద్ధి వెనుక ఒక గంభీరమైన సమస్య ముంచుకుని వస్తోంది.. అది విషతుల్యమైన వాతావరణం. వాయు కాలుష్యం, నీటి కాలుష్యం, చెత్త నిర్వహణలో లోపాలు, వాహనాల సంఖ్య పెరుగుదల, పారిశ్రామిక కాలుష్యం మొదలైనవి నగరంలోని పర్యావరణ సమతౌల్యానికి భంగం కలిగిస్తున్నాయి. కాలుష్య నియంత్రణ మండలి ఉన్నా అది కూడా అవినీతి మురికితో నిండిపోయింది అన్నది బహిరంగ వాస్తవం.. అడ్డదిడ్డంగా ఏర్పాటు చేస్తున్న కెమికల్ కంపెనీలకు ఎంతో సులువుగా అనుమతులు లభిస్తున్నాయి.. కనీస జాగ్రత్తలు తీసుకోకుండా ఫ్యాక్టరీలు నడుస్తున్నాయి.. వాటిద్వారా విపరీతమైన విషవాయువులు వెలువడుతున్నాయి.. ఆ కంపెనీల నుండి వెలువడుతున్న రసాయనాలు కలిసిన నీరు నగరమంతా వ్యాపిస్తోంది.. దీంతో తాగునీరు కూడా విషతుల్యం అవుతోంది.. అలాగే ఎంతో సారవంతమైన నెల నిస్సారంగా మారిపోతోంది.. ఇన్ని కాలుష్యాలతో నగర ప్రజల ఆరోగ్యం అనారోగ్యం పాలవుతోంది.. దీనికి కారణం ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు, లంచాలతో నిర్మించుకున్న పరిశ్రమలు.. చివరికి ప్రజలు కూడా కారణభూతులవుతున్నారు.. ఈ పరిస్థితుల్లో మార్పు రావాలి.. అప్పుడే ఆరోగ్యవంతమైన, స్వచ్ఛమైన నగరంగా మారిపోతుంది..

12లో

- భావితరాలు పెను ప్రమాదంలో పడబోతున్నాయి..
- మన నగరాన్ని కాపాడుకోవడం కోసం ప్రతిన బూనుదాం..
- ప్రభుత్వం నివారణ చర్యలు తీసుకుంటోంది..
- ప్రభుత్వ విధులు సక్రమంగా జరగడానికి సహకరిద్దాం..
- మన నగరాన్ని కాపాడుకోవాలన్సిన కర్తవ్యాన్ని గుర్తిద్దాం..
- నీరు కాలుష్యం అవుతోంది.. వాయువు కాలుష్యం అవుతోంది..
- చెత్త నిర్వహణలో అంతులేని లోపాలు కనిపిస్తున్నాయి..
- కాంట్రాక్టర్లు, జీ.హెచ్.ఎం.సి. సిబ్బంది కలిసి చేస్తున్న నేరం..
- చెత్త వాహనాల విషయంలోనూ అంతులేని అవినీతి..
- ఏమీ చేయకపోయినా చేసినట్లు బిల్లులు.. దానికి అధికారుల వత్తాసు..
- లంచాల మత్తులో పడి.. నగరాన్ని నాశనం చేస్తున్న దుర్మార్గం..
- ప్రజల్లో కూడా చైతన్యం రావాల్సిన అవసరం ఉందని సూచిస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..

## జనజీవన స్రవంతిలో కలవండి.. మావోయిస్టులకు సీఎం పిలుపు

- పోలీసు అమరవీరుల దినోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి
- విధి నిర్వహణలో పోలీసుల త్యాగాలు మరువలేనివని కొనియాడిన సీఎం
- అమరవీరుల కుటుంబాలకు అన్నివిధాలా అండగా ఉంటామని భరోసా

11లో





11లో

## జూబ్లీహిల్స్‌లో గెలిపిస్తే పెద్దమ్మ గుడి కట్టిస్తాం: బండి

## సీఎం రేవంత్‌రెడ్డితో కొండా సురేఖ దంపతుల భేటీ

11లో





11లో

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

### కేసీఆర్ సహా బీఆర్ఎస్ స్టార్ క్యాంపెయినర్ల జాబితా

- 40 మంది స్టార్ క్యాంపెయినర్ల జాబితాను విడుదల చేసిన బీఆర్ఎస్
- జాబితాలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు పేర్లు
- 40 మందికి వాహన అనుమతి పాస్‌లు మంజూరు

## కోనసీమ ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్

- మృతుల కుటుంబాలకు రూ.15 లక్షలు
- కోనసీమ బాణసంచా పేలుడు ఘటనపై సీఎం చంద్రబాబు సమీక్ష
- మృతుల కుటుంబాలకు రూ. 15 లక్షల చొప్పున పరిహారం ప్రకటన
- నిబంధనలు ఉల్లంఘిస్తే పీడీ యాక్ట్ కింద కేసులు పెట్టాలని ఆదేశం
- తయారీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, కార్మికులకు బీమా తప్పనిసరి
- ముడి పదార్థాల కొనుగోళ్లు ఇకపై ఆన్‌లైన్ ద్వారానే జరగాలి
- అనధికార యూనిట్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతివద్దని స్పష్టం

11లో



భారత శక్తి
VOICE OF INDIAN

# బ్రహ్మోస్ దబిడిదిబిడే

ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత శక్తి ప్రపంచానికి తెలిసింది. ఇదే సమయంలో మిత్రులు ఎవరో.. శత్రువులు ఎవరో భారత్‌కు అర్థమైంది. మన చుట్టూనే శత్రువులు ఉన్నారని గుర్తించిన భారత్.. ఆయుధాల తయారీపై దృష్టి పెట్టింది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో సరికొత్త టెక్నాలజీతో ఆయుధాలు రూపొందిస్తోంది. ఆపరేషన్ సిందూర్‌లో కీలకపాత్ర పోసించిన బ్రహ్మోస్ క్షిపణిని మరింత శక్తివంతంగా మారుతోంది. శబ్ద వేగాన్ని మించిపోయే బలమైన సూపర్‌సోనిక్ మిసైల్ ఇది. శత్రు శిబిరాలను క్షణాల్లో ధ్వంసం చేసే దీనిది ప్రత్యేకత. ఇప్పుడు భారత రక్షణ శాస్త్రవేత్తలు దాని దూరప్రయాణ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచే దిశలో ముందుకెళ్తున్నారు.ప్రస్తుతం ఉన్న 450 కిలోమీటర్ల పరిధిని 800 కిలోమీటర్లకు విస్తరించేందుకు పరీక్షలు జరుగుతున్నాయి. కొత్త వేరియంట్‌ను 2027 నాటికి సైనిక వినియోగంలోకి తెచ్చేలా ఏర్పాట్లు సాగుతున్నాయి. దాదాపు అన్ని హార్డ్‌వేర్ అప్‌గ్రేడ్లు పూర్తయి, ఇప్పుడు ఎలక్ట్రానిక్ నావిగేషన్ సిస్టమ్ పరీక్షల దశలో ఉంది. ఈ పరీక్షలు విజయవంతమైతే, బ్రహ్మోస్ ప్రపంచంలోని అత్యంత వేగవంతమైన ఎయిర్?టు?సర్ఫేస్ ఆయుధాలలో ఒకటిగా మరింత స్థానం సంపాదిస్తుంది.సముద్ర ఆధారిత బ్రహ్మోస్ వెర్షన్‌తో మొదట ఈ సాంకేతిక రూపాంతరం మొదలుకానుంది. నౌకాదళానికి ఉపయోగించే ఫైర్ కంట్రోల్ సిస్టమ్, సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ ఆధారంగా రేంజ్ పెంపు సాధ్యమవుతుందని రక్షణ వర్గాలు పేర్కొంటున్నాయి. ఆర్మీ వేరియంట్‌ను తరువాత, చివరగా వాయుసేనకు అనువైన మోడల్‌ను అప్‌గ్రేడ్ చేయనున్నారు. ఇదే సమయానికి ఆయుధ మోడ్యూల్‌లో పెద్దగా మార్పులు చేయకుండా సామర్థ్యం పెంపు సాధనమే ప్రధాన లక్ష్యంగా ఉంది.ఇక గగనతలంలో భవిష్యత్ యుద్ధానికి సిద్ధమవుతూ, “అస్త్ర” సిరీస్ క్షిపణుల శక్తివృద్ధి వేగంగా సాగుతోంది. అస్త్ర మార్క్?2 పనితీరును 160 నుంచి?280 కిలోమీటర్ల దూరం వరకు విస్తరించనున్నారు. కొత్త రామ్‌జెట్ ఇంజిన్‌తో నిర్మితమవుతున్న అస్త్ర మార్క్?3 350 కిలోమీటర్ల రేంజ్ కలిగి ఉండనుంది. ఈ క్షిపణులు బియాండ్ విజువల్ రేంజ్ యుద్ధ పరిస్థితుల్లో కీలక పాత్ర పోషించనున్నాయి. భారత వాయుసేన, సుఖోయ్?30 ఎంకేఐ, తేజస్ యుద్ధవిమానాల్లో వీటిని అమర్చే ప్రణాళికలో ఉంది.ఈ కొత్త పరిణామాలతో భారత్‌కి విదేశీ దిగుమతులపై ఆధారపడే అవసరం తగ్గనుంది. రష్యా, ఫ్రాన్స్, ఇజ్రాయెల్‌ల వంటి దేశాల నుంచి బీవీఆర్ ఆయుధాల దిగుమతి తగ్గి, స్వదేశీ అభివృద్ధికి బలం చేకూరుతుంది. దీని వల్ల భారత్ ‘రక్షణాత్మక స్వయం సమృద్ధి‘ దిశగా మరొక అడుగు ముందుకేసినట్లవుతుంది.ఈ మధ్య అమెరికా అండ చూసుకొని పాకిస్తాన్ రెచ్చిపోతుంది. పాకిస్తాన్ దేశంలో విస్తారమైన వనరులను అమెరికా కంపెనీలకు కట్టబెట్టడం ఇటీవల విజయవంతంగా పూర్తయింది. పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఇటీవల అమెరికాలో పర్యటించారు. ఆ సమయంలో పాకిస్తాన్ దేశంలో లభ్యమవుతున్న అరుదైన వనరులను తవ్వే బాధ్యత అమెరికా కంపెనీలకు అప్పగిస్తున్నట్టు ఆయన ప్రకటించారు. అందువల్లే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆయనతో లంచ్ చేశారు. శ్వేత సౌధంలో ఏకాంతంగా మాట్లాడారు. ఆ తర్వాత పాకిస్తాన్ దేశాన్ని గొప్పగా కీర్తించారు. అమెరికా కంపెనీలు పాకిస్తాన్ దేశంలో అడుగుపెడితే చెప్పుకోవడానికి ఏమీ ఉండదు. ఎందుకంటే సామ్రాజ్యవాదానికి అమెరికా బలమైన ఉదాహరణ. అటువంటి అమెరికా పాకిస్తాన్లో అడుగుపెడితే.. ఏ ఒక్క సహజ వనరును కూడా వదిలిపెట్టకుండా తవ్వుకొని తీసుకెళుంది. ఇంత బిచ్చం మొహం మీద వేసినట్టు.. పాకిస్తాన్ చేతిలో చిల్లర వేస్తుంది.అమెరికా కంపెనీలు వస్తుండడం.. ట్రంప్ నుంచి బలమైన వర్తమానం అందడంతో పాకిస్తాన్ ఆనందానికి అవధులు లేవు. అందువల్లే మనతో యుద్ధం చేస్తామని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. న్యూక్లియర్ బాంబులు ఉన్నాయని.. తమను రెచ్చగొడితే పరిణామాలు వేరే విధంగా ఉంటాయని హెచ్చరిస్తోంది. అంతేకాదు సింధు నది మీద భారత్ కడుతున్న ప్రాజెక్టులను నేలమట్టం చేస్తామని వార్నింగులు కూడా ఇస్తోంది.. వీటికి సరైన స్థాయిలోనే భారత్ బదులు చెప్పింది. తిక్క తిక్క వేషాలు వేస్తే తోకలు కత్తరిస్తామని హెచ్చరించి. ఇంకోసారి ఇలాంటి లేకి మాటలు మాట్లాడితే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని గట్టి స్వరంతోనే కౌంటర్ ఇచ్చింది. అయితే ఇప్పుడు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పాకిస్తాన్ కు మరోసారి గట్టి హెచ్చరికలు పంపారు. ఈసారి ఏకంగా భస్మీ పటలం చేస్తామని డెడ్లీ వార్నింగ్ ఇచ్చారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో రూపొందించిన తొలి విడత బ్రహ్మోస్ మిసైల్స్ ను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. “పాకిస్తాన్లోని ప్రతి అంగుళం మా బ్రహ్మోస్ మిసైల్స్ రేంజ్ లోనే ఉంది. ఆపరేషన్ సిందూర్ ద్వారా బ్రహ్మోస్ రేంజ్ ఏమిటో ప్రపంచానికి తెలిసింది. ఆపరేషన్ సిందూర్ అనేది ట్రైలర్ మాత్రమే. దానిద్వారా మన శత్రువుకు సత్తా ఏమిటో చూపించాం. పాకిస్తాన్ దేశానికి జన్మనివ్వగలిగిన ఇండియా.. అవసరమైతే ఏమైనా చేస్తున్నారని నిరూపించింది. అందువల్లే పాకిస్తాన్ ఒళ్ళు దగ్గర పెట్టుకొని ఉంటే మంచిది. అనవసరంగా మా దేశాన్ని గెలికితే పరిణామాలు వేరే విధంగా ఉంటాయని” కేంద్ర రక్షణ శాఖ మంత్రి హెచ్చరించారు.కేంద్ర రక్షణ శాఖ మంత్రి చేసిన హెచ్చరికల నేపథ్యంలో పాకిస్తాన్ దేశానికి మరో షాక్ తప్పదా అనే వార్తలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే పాకిస్తాన్ దేశం ఇప్పటికే అంతర్యుద్ధంతో ఇబ్బంది పడుతోంది. ఆఫ్ఘనిస్తాన్ పాకిస్తాన్ దేశానికి చుక్కలు చూపిస్తోంది. పాకిస్తాన్ సైనికులను దారుణంగా హతమార్చుతోంది. సరిహద్దుల వద్ద ఆఫ్ఘనిస్తాన్ భీకరంగా కాల్పులు జరుపుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో పాకిస్తాన్ దేశం పైకి భారత్ గనుక ఆపరేషన్ సిందూర్ లేదా సర్జికల్ స్ట్రైక్స్ ను చేపడితే పరిస్థితి మరో విధంగా ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ భారత్ లో భాగమయ్యే అవకాశాన్ని కొట్టి పారేయలేమని విశ్లేషకులు పేర్కొంటున్నారు

# పీడీఎస్ బియ్యం కనిపెట్టేలా మొబైల్ టెస్టింగ్ కిట్స్




కాకినాడ, భారత శక్తి ప్రతినిధి,

పీడీఎస్ బియ్యం మాఫియా అనగానే కాకినాడ పేరు ఠక్కున గుర్తుకు వస్తుంది.. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై అంతటిస్థాయి వివాదం కాకినాడ చుట్టూ ముసురుకుంది.. రాష్ట్రవ్యాప్తంగా అక్రమ పద్ధతిలో సేకరించిన పేదల బియ్యాన్ని చివరకు కాకినాడ పోర్టు ద్వారా విదేశాలకు తరలించి అక్రమ సొమ్మును ఆర్జిస్తున్నారన్న ఆరోపణలపై ఎన్నికలకు ముందు నుంచి పెద్ద దుమారమే రేగింది.. ఈనేపథ్యంలోనే ఎన్నికలకు ముందు అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పీడీఎస్ బియ్యం మాఫియా అంతుచూస్తామని కూడా వాగ్ధానాలు చేశారు... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెంటనే ఆదిశగా చర్యలు ప్రారంభించారు.. కూటమి ప్రభుత్వం వచ్చాక డిప్యూటీ సీఎం హోదాలో పవన్ కళ్యాణ్ కాకినాడ పర్యటకు వచ్చి నేరుగా పోర్టుకు వెళ్లారు.. అక్కడ అక్రమంగా ఎగుమతి అవుతున్న పీడీఎస్ బియ్యం ను టన్నుల కొద్దీ గుర్తించి సీజ్ చేయించారు.. ఆతరువాత ఏపీ సివిల్ సప్లై మినిస్టర్ నాదెండ్ల మనోహర్ కూడా మరో రెండు సార్లు కాకినాడ పోర్టులో విస్తృతంగా తనిఖీలుచేసి టన్నుల కొద్దీ పీడీఎస్ బియ్యం సీజ్ చేయించారు.. కానీ చాలా వరకు అవి పీడీఎస్ బియ్యం అని నిరూపించలేని పరస్థితి తెలెత్తింది.. ఇదిలా ఉంటే కాకినాడ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెక్ పోస్టులకు పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా ను అడ్డుకునేందుకు ప్రత్యేక విధివిధానాలు రూపొందించినప్పటికీ అవికూడా అనుకున్న స్థాయిలో ఫలితాలు ఇవ్వలేకపోయాయి.. కానీ యధారాజా తథా ప్రజా అన్న చందంగా పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా అనే నియంత్రణ కాలేని పరిస్థితి కనిపిస్తోంది..గత ప్రభుత్వం హయాంలో విచ్చలవిడిగా జరిగిన రేషన్ బియ్యం అక్రమ రవాణా కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా నియంత్రణ కాలేని పరిస్తితి కనిపిస్తోంది.. రేషన్ మాఫియాలో చాలా మంది పెద్దల హస్తం ఉందన్న ఆరోపణలు ఉన్నాయి..ముఖ్యంగా తీర ప్రాంతాల్లో రేషన్ మాఫియా రెచ్చిపోతుందని, దీనికి అడ్డుకట్ట వేయాలంటే చాలా ఇబ్బందులు తప్పడం లేదని అధికారులు సైతం చేతులెత్తేసిన పరిస్తితి కనిపించింది.. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఇలాంటి రేషన్ మాఫియాని కట్టడి చేసేందుకు మంచి ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకున్నట్లయ్యింది.. రేషన్ బియ్యం పట్టుకున్నా, అవి అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం అని అనుమానాలున్నా పీడీఎస్ బియ్యం అని రూడీ చేయడానికి టెస్ట్ చేయడానికి ల్యాబ్ కి పంపి వారం రోజులు వెయిట్ చేయాల్సి వచ్చేది. తాజాగా ప్రభుత్వం ఒక మొబైల్ కిట్‌ను రూపకల్పన చేయించి పంపిణీకు సిద్ధం చేసింది. మొబైల్ కిట్ లో ఉండే కెమికల్ బాటిల్స్ రేషన్ బియ్యం లో వేసినప్పుడు పోషక విలువల కోసం రేషన్ బియ్యంలో కలుపుతున్న ఫోర్టిఫైడ్ రైస్ ఎరుపు రంగులోకి మారతాయి. వెంటనే అది అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం అని అర్థం క్లియర్‌కట్‌గా అర్థం అవుతుంది. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 700 కిట్లు, 33 మంది అదనపు సిబ్బందిని విశాఖపట్నం లో 3 చెక్ పోస్ట్ ల దగ్గర నియమించారు. అలాగే కాకినాడ లో కూడా సుమారు 700 కిట్లు అదనపు సిబ్బందిని నియమించినట్లు తెలుస్తోంది.. దీంతో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాను చాలా సులభంగా గుర్తించి కట్టడి చేయడానికి వీలుంటుందని అధికారులు చెబుతున్నారు. పీడీఎస్ బియ్యంలో పోషక విలువలు పెంచేవిధంగా ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా రేషన్ బియ్యంలో ఫోర్టిఫైడ్ బియ్యం కలపడం ప్రారంభించింది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు రక్తహీనత, పోషకాహార లోపం సమస్యలను తగ్గించేందుకు ఈ ప్రక్రియను ప్రారంభించింది. వీటివల్ల ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బీ12 లాంటిముఖ్యమైన విటమిన్లు, ఖనిజాలు లభిస్తాయి.. ఈ ఫోర్టిఫైడ్ బియ్యాన్ని ప్రతీ క్వింటాల్ సాధారణ బియ్యానికి ఒక కిలో ఫోర్టిఫైడ్ రైస్ కర్నల్స్ కలుపుతున్నారు. 100 కిలోల బియ్యంలో అంటే ఒక శాతం వంతు ఫోర్టిఫైడ్ బియ్యం ఉంటుంది.. ఇప్పుడు పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా విషయంలో పట్టించేందుకు ఈ ఫోర్టిఫైడ్ రైస్ ఉపయోగ పడుతున్నాయి..

# యానాం బీచ్ లో సంక్రాంతి సంబురాలు

కాకినాడ, భారత శక్తి ప్రతినిధి,

సువిశాల సాగరతీరం.. తెలుపు వర్ణంలో ఆకట్టుకునే తీరంలోని ఇసుక తిన్నెలు.. కాసేపు తీరంలో గడిపితే మనసుకు, తనవుకు తాకుతూ అవధులు లేని ఉత్సాహాన్ని ఇచ్చే పిల్లతిమ్మెరలు.. అల్లంత దూరంలోనే పచ్చని తీవాచీ నిలబెట్టిన చందంగా కనిపించే సరుగుడు తోటలు.. బీచ్ కు వెళ్లే ముందే రా రమ్మని ఆహ్వానం పలికే ఉప్పుటేరుల్లో బోట్ షికార్లు.. ఇక నోరూరించే ఘుమఘుమల పసందైన గోదావరి వంటకాలు.. ఇక సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింభించేలా ప్రత్యేక కార్యక్రమాలు.. జాతీయ స్థాయిలో క్రీడా పోటీలు.. రాత్రి అయితే చాలు వినోద కార్యక్రమాలు.. ఇలా ఒక్కటేమిటి.. అన్ని హంగులతోనూ ఈ సారి సంక్రాంతి పండుగను అదిరిపోయే స్థాయిలో ప్లాన్‌చేస్తున్నారు. ఎక్కడ అనుకుంటున్నారా.. అదేనండీ ఆంధ్రా గోవా.. అంబేడ్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని ఉప్పలగుప్తం మండలం సూరసాన యానాం బీచ్‌లో కళ్లు మిరుమిట్లు గొలిపేలా సంక్రాంతి పండుగ సంబంరం బీచ్ ఫెస్టివల్‌గా ప్లాన్ చేస్తున్నారు. సంక్రాంతి పండుగకు ఇంకా మూడు నెలల సమయం ఉంది. అయినా ముందస్తుగానే అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ సారథ్యంలో పక్కాగా మౌలిక సదుపాయాల కల్పనకు భారీగా నిధులు విడుదల చేయడంతోపాటు చమురు, సహజ వాయు సంస్థల సీఎస్సార్ నిధుల ద్వారా పక్కా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా యానాం బీచ్ లో అధికారులు పర్యటించి ప్రణాళిక సిద్ధం చేశారు. సంక్రాంతి పండుగ మూడు రోజులు ఇక్కడికి స్థానికులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి భారీ స్థాయిలో తరలివచ్చే అవకాశాలు ఉండడం వల్ల రోడ్లు అభివృద్ధి, పర్యాటకులు ఉండేందుకు రిసార్ట్‌లు, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు, భద్రత, రవాణా సదుపాయం ఇలా అనేక అంశాలపై పరిశీలించి ముందస్తు ఏర్పాట్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. యానాం బీచ్ వరకు నేరుగా భారీ వాహనాలు సైతం వెళ్లేలా పక్కా సీసీ రోడ్లు నిర్మాణం ఇప్పటికే పూర్తయ్యాయి. బీచ్ ఫెస్టివల్‌కు వచ్చే క్రౌడ్ ఎక్కువగా ఉండనున్న నేపథ్యంలో గతేడాది అనుభవాలను దృష్టిలో పెట్టకుని ఇన్ రోడ్.. ఔట్ రోడ్డు లెక్కన రెండు విశాలమైన సీసీ రోడ్లు నిర్మాణాలు చేపట్టారు. ట్రాఫిక్‌కు ఎటువంటి అవాంతరాలు కలుగకుండా ఈ ఏర్పాట్లు చేశారు. సుదూర



ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటలకులకు హాస్ప?టాలిటీ సదుపాయం, ఇతర సదుపాయాలతోపాటు మూడు నెలల వ్యవధిలో నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు అధికారులు వెల్లడించారు..గతేడాది జాతీయ స్థాయి మహిళా బీచ్ వాలీబాల్ పోటీలు భారీ స్థాయిలో నిర్వహించారు. ఈ ఏడాది కూడా అంతకంటే భారీ స్థాయిలో సంక్రాంతి పండుగకు ముందే నిర్వహించాలని ఆలోచనలో ఉన్నామంటున్నారు. దీనికి తోడు పగటి పూట బోట్ షికార్, బీచ్ సాండ్ వెహికల్స్, స్కై డ్రైవింగ్, బెలూన్ డైవింగ్ ఇలా పలు అడ్వెంచర్ ఈవెంట్స్ నిర్వహించేందుకు కూడా సన్నాహాలు చేస్తున్నారు. తెలుగువారి పెద్ద పండుగ అయిన సంక్రాంతి 3 రోజులు కూడా యానాం బీచ్‌లోనే భారీ ఎత్తులో సంక్రాంతి సంబరాలు నిర్వహించనున్నట్లు నిర్వహణ కమిటీ తెలిపింది. దీనికోసం ఇప్పటి నుంచే అన్ని ఏర్పాట్లు దిశగా కృషిచేస్తున్నామన్నారు. భారీ భోగి మంటల నుంచి రంగవల్లుల అలంకరణ తదితర సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింభించేలా పండుగ నిర్వహిస్తామని, ఈ ఏడాది బీచ్ ఫెస్టివల్ తరలి వచ్చేందుకు వసతి, సదుపాయాల కల్పనకు ముందస్తుగానే ఆంధ్రాగోవా బీచ్ ఫెస్టివల్ అనే వెబ్ సైట్ ద్వారా స్లాట్లు తెరుస్తామని నిర్వాహకులు చెబుతున్నారు.. అంబేడ్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురం నుంచి ఎస్.యానాం బీచ్‌కు చేరుకోవాలంటే 34 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి ఉంటుంది. అమలాపురం నుంచి బీచ్ వరకు పక్కా రోడ్లు సదుపాయాలున్నాయి. బస్సు సదుపాయం కూడా ఉంది. ఇక రాజమండ్రి నుంచి వచ్చేవారు రాజమండ్రి రైల్వే స్టేషన్ నుంచి అమలాపురం వచ్చి అమలాపురం నుంచి ఎస్.యానాం చేరుకోవచ్చు. కాకినాడ నుంచి అమలాపురం వచ్చి అక్కడి నుంచి ఎస్.యానాం బీచ్‌కు సునాయాసంగా చేరుకోవచ్చు.

## యాక్టివ్ అయిన కేడర్

విజయవాడ, భారత శక్తి ప్రతినిధి,

వైసీపీ అధినేత జగన్ పార్టీకి కేవలం పదహారు నెలల్లోనూ ఆంధ్రప్రదేశ్ లో కొంత ఊపు కనిపిస్తుందని ఆ పార్టీ నేతలు అంచనా వేసుకుంటున్నారు. అందుకే ఇన్నాళ్లూ బయటకు రాని వారు కూడా ఇప్పుడు వైసీపీకి వచ్చే క్రేజ్ ను చూసి తిరిగి యాక్టివ్ అవుతున్నారు. ఇప్పటి వరకూ వచ్చే ఎన్నికల్లో తిరిగి అధికారం వస్తుందో రాదో అన్న అనుమానంతో ఇంటి గడప దాటని నేతలు కూడా నేడు బయటకు వచ్చి అధికార పార్టీ పై విమర్శలు చేస్తున్నారు. జనం నాడి కొంత తెలియడంతో వారి మనసులు కూడా మారాయంటున్నారు. వైసీపీ అధికారం కోల్పోయిన పదిహేను నెలల నుంచి కనిపించని నేతలు నేడు బయటకు రావడంతో పాటు వైసీపీ ఇచ్చిన కార్యక్రమాలకు కూడా హాజరవుతున్నారు.అదే సమయంలో మీడియా సమావేశాలు కూడా పెట్టి అధికార పార్టీపై విమర్శలు చేస్తున్నారు. నిన్న మొన్నటి వరకూ గుడివాడ అమర్ నాథ్, పేర్ని నాని, జోగి రమేష్, ఆర్కే రోజా, విడదల రజనీ, బొత్స సత్యనారాయణ వంటి నేతలు మాత్రమే మీడియాలో అధికార పార్టీపై విమర్శలు చేయడానికి ముందుండే వారు. కానీ దూరంగా ఉండే ధర్మాన ప్రసాదరావు వంటి నేతలు కూడా బయటకు వస్తున్నారంటే పార్టీకి కొంత హైప్ కనపడుతుందన్న భావన నేతల్లో వ్యక్తమవుతుంది. కేవలం పదహారు నెలల్లోనే వైసీపీ నేతలు ఇంత యాక్టివ్ అయితే రానున్న కాలంలో మరింతగా బయటకు వచ్చి ప్రజల్లోకి వెళతారన్న అంచనాలో కేంద్ర పార్టీ కార్యాలయం కూడా ఉందన్నది వాస్తవం.ముఖ్యంగా జగన్ పర్యటనలకు జనం నుంచి మంచి స్పందన రావడంతో పాటు క్యాడర్ కూడా భయం లేకుండా వచ్చి పాల్గొనడంతో ఈ మార్పునకు కారణమని అంటున్నారు. అనేక అంశాలు వైసీపీకి ప్లస్ గా మారాయన్న లెక్కలు వేసుకుంటున్నారు. ప్రధానంగా గుంటూరు మిర్చి రైతులు, పొదిలి పొగాకు రైతులు, బంగారుపాళ్యంలో చిత్తూరు మామిడి రైతుల కోసం వెళ్లిన పర్యటనతో పాటు పల్నాడు పర్యటన, తాజాగా ఉత్తరాంధ్ర పర్యటన కూడా సక్సెస్ కావడంతో ఒక్కొక్కరుగా నేతలు బయటకు వస్తున్నారు. దీంతో పాటు మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ అంశంతో పాటు కల్తీ మద్యం ఘటన కూడా తమకు అనుకూలంగా మారుతుందని అంచనా వేసుకుని మరీ నేతలు బయటకు వస్తున్నారని వైసీపీ కీలక నేత ఒకరు చెప్పారు.

# స్టేట్స్‌లో ట్వీట్స్ వార్...

విశాఖపట్టణం, భారత శక్తి ప్రతినిధి,

స్టేట్స్ అండ్ ట్వీట్స్ వార్ నడుస్తూనే ఉంది. ఏపీ, కర్ణాటక మినిస్టర్స్ మధ్య ఇన్వెస్ట్‌మెంట్స్‌పే డైలాగ్ వార్ కొనసాగుతోంది. బెంగళూరులో రోడ్లు బాలేవు..సౌకర్యాలు కల్పించడం లేదని కంపెనీల సీఈవోలు పెట్టిన పోస్టులతో వివాదం మొదలై..లోకేశ్ రెస్పాండ్‌తో హాట్ టాపిక్ అయింది. ఇప్పుడు మరోసారి గూగుల్ డేటా సెంటర్‌పై కర్ణాటక ఐటీ మినిస్టర్ చేసిన ట్వీట్‌కు లోకేశ్ అదే స్థాయిలో రియాక్ట్ కావడం ఆసక్తికరంగా మారింది. కర్ణాటక మంత్రులు?ఏపీ ఐటీ మినిస్టర్ లోకేశ్ మధ్య ట్వీట్ వార్ ఇంట్రెస్టింగ్‌గా మారింది. బెంగళూరులో పరిశ్రమలను రన్ చేయలేకపోతున్నామని..అక్కడి నుంచి వెళ్లిపోతామంటూ పలువురు ఇండస్ట్రియలిస్టులు స్టేట్‌మెంట్లు ఇవ్వడం ఆ మధ్య చర్చకు దారితీసింది. ఇదే అదునుగా..ఏపీకి వచ్చేయండి..మీకు రెడ్ కార్పెట్ వెల్‌కమ్ అంటూ లోకేశ్ చేసిన ట్వీట్స్ ఆసక్తికరంగా మారాయి. బెంగళూరులో రోడ్లు, ఇతర సౌకర్యాలు, వసతులపై ఏరో స్పేస్ పార్క్, బ్లాక్ బక్ అనే పరిశ్రమ అసంతృప్తిపై గతంలోనే లోకేశ్ రియాక్ట్ అయ్యారు.ఏరో స్పేస్ పార్క్‌ను అనంతపురంకు..బ్లాక్ బక్ పరిశ్రమలను విశాఖపట్నానికి తరలించాలని కోరారు. దీంతో కర్ణాటక రాజకీయాల్లో కాక రేగింది. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనం వల్లే పరిశ్రమలు ఏపీకి తరలిపోతున్నాయని అక్కడి విపక్షాలు సిద్దరామయ్య సర్కార్‌పై అటాక్ స్టార్ట్ చేయడంతో..15 రోజుల క్రితం పెద్ద రచ్చే అయింది. అప్పటినుంచే ఏపీ, కర్ణాటక మంత్రుల మధ్య ట్వీట్ వార్ మొదలై..ఈ మధ్య కాస్త చల్లబడిందిఇప్పుడు గూగుల్ డేటా సెంటర్‌పై కర్ణాటక ఐటీ మినిస్టర్ ప్రియాంక్ ఖర్గే చేసిన కామెంట్స్ చర్చకు దారి తీస్తున్నాయి. ఏపీ ప్రభుత్వం అడ్డగోలుగా రాయితీలు ఇచ్చి గూగుల్ డేటా సెంటర్‌ను ఏపీకి తెచ్చుకుందన్నారాయన. అన్ని రాయితీలు ఇస్తే ఏ రాష్ట్రం అయినా పెట్టుబడులు తెచ్చుకోవచ్చన్నారు. అంతేకాదు ఏపీ అప్పులు ఇప్పుడు దాదాపు రూ.10 లక్షల కోట్లకు పెరిగాయని, కేవలం ఒక సంవత్సరంలోనే రూ.లక్షా 61 వేల కోట్లకుపైగా అప్పులు తీసుకున్నారని కూడా ప్రియాంక్ ఖర్గే ట్వీట్ చేశారు.ఆంధ్రా ఫుడ్ స్పైసీగా ఉంటుందని..ప్రతి ఒక్కరూ తమ ఆహారంలో కాస్తంత ఘాటు ఉన్నా.. దాన్ని ఆస్వాదిస్తారు. కానీ పోషకాహార నిపుణులు ఆహారంలో సమతుల్యత ఉండాలని సిఫార్సు చేస్తున్నారు. అలాగే ఆర్థికవేత్తలు కూడా బ్యాలెన్స్‌డ్ బడ్జెట్‌ను మెయింటేన్ చేయాలని చెబుతున్నారంటూ ప్రియాంక్ ఖర్గే తన ట్వీట్‌లో చెప్పుకొచ్చారు. ఏపీ ఐటీ మంత్రి లోకేశ్..ప్రియాంక్ ఖర్గేకు కౌంటర్ ఇచ్చారు. ఏపీకి గూగుల్ డేటా సెంటర్ రావడంపై పొరుగు రాష్ట్రాల్లో అలజడి మొదలైందన్నారు. ఆంధ్రా ఆహారం కారంగా ఉంటుందని అంటున్నారని, తమ పెట్టుబడులు కూడా అలాగే అనిపిస్తున్నాయని చురకలు అంటించారు. పొరుగువారికి ఇప్పటికే ఆంధ్రా కారం ఘాటు సెగ తగులుతుందని లోకేశ్ ఇచ్చి పడేశారు.ఈ ట్వీట్ వార్ లో ఏపీ ఐటీ మినిస్టర్ చుట్టూ చర్చ జరుగుతోంది. ఏపీకి ఇన్వెస్ట్‌మెంట్స్ తేవడంలో లోకేశ్ కీరోల్ ప్లే చేస్తున్నట్లుగా ఆయనకు హైప్ క్రియేట్ అవుతోంది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇద్దరిలో ఎవరూ కూడా కర్ణాటక మంత్రుల ట్వీట్స్‌పై రియాక్ట్ కావడం లేదు. ప్రియాంక్ ఖర్గే అయినా..డీకే శివకుమార్ వ్యాఖ్యలు చేసినా..లోకేశే వారికి కౌంటర్ ఇస్తున్నారు. ఈ క్రమంలో ఏపీ ఐటీ మినిస్టర్‌గా లోకేశ్ పెట్టుబడులు తెస్తుంటే..కర్ణాటక మంత్రులు అడ్డుకుంటున్నారని..జనాల్లో చర్చ జరుగుతోంది.గూగుల్ డేటా సెంటర్ అగ్రిమెంట్ నుంచి..ఇటు ఏపీలో విపక్ష వైసీపీ విమర్శల దాక..అటు కర్ణాటక మంత్రుల ట్వీట్స్‌తో లోకేశ్ సెంట్రిక్‌గా డిస్కషన్ నడుస్తోంది. అటు ఐటీ ఫీల్డ్‌లోనూ..ఇటు ఏపీ పబ్లిక్‌లోనూ..నేషనల్ మీడియాలోనూ లోకేశ్ ట్వీట్స్‌పై డిస్కషన్ నడుస్తోంది. గూగుల్ డేటా సెంటర్ రాక సందర్భంగా ఎంతగా ప్రచారం చేసుకోవాలో అంతకంటే ఎక్కువే మైలేజ్ పొందే ప్రయత్నం చేస్తోంది కూటమి. పైగా బెంగళూరులో రోడ్లు, సౌకర్యాలు, వసతుల సరిగ్గా లేవని కంపెనీల సీఈవోలు చేస్తున్న ట్వీట్లను లోకేశ్ ప్లస్ పాయింట్‌గా మార్చుకోవడంతో..ఓవరాల్ ఎపిసోడ్‌లో ఏపీ ఐటీ మినిస్టర్ లోకేశ్ హైలెట్ అవుతున్నారన్న టాక్ వినిపిస్తోంది. కర్ణాటక మంత్రులు, ఏపీ మినిస్టర్ లోకేశ్ మధ్య ట్వీట్ వార్‌కు ఎండ్ కార్డ్ పడేదెప్పుడో చూడాలి.

# ఎమ్మెల్యేను బెదిరించి కోటి రూపాయలు

గుంటూరు, అక్టోబరు 21,

దేశవ్యాప్తంగా రోజురోజుకూ డిజిటల్ అరెస్టు మోసాలు పెరిగిపోతున్నాయి. సామాన్యులనే కాదు.. ప్రజాప్రతినిధులను కూడా కేటుగాళ్లు బురిడీ కొట్టిస్తున్నారు. తాజాగా.. ఏపీలోని ఓ ఎమ్మెల్యేను బెదిరించి అతని నుంచి కేటుగాళ్లు కోటి రూపాయలు కొట్టేశారు. అసలు విషయం తెలుసుకున్న సదరు ఎమ్మెల్యే.. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు రంగంలోకిదిగి విచారణ చేస్తున్నారు.ఏపీకి చెందిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని నివాసంలో ఉండగా.. ఈ నెల 10వ తేదీన ఓ ఫోన్ కాల్ వచ్చింది. తాను ముంబై క్రైమ్ బ్రాంచ్ అధికారి గౌరవ్ శుక్లాగా పరిచయం చేసుకున్నాడు. ఎమ్మెల్యే బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన వివరాలపై ప్రశ్నించాడు. ఆ తరువాత కొద్దిసేపటికి మరో నెంబర్ నుంచి వీడియో కాల్ వచ్చింది. యూనిఫాంలో ఉన్న ఆ వ్యక్తి ముంబై సైబర్ క్రైమ్ బ్రాంచ్ అధికారి విక్రమ్‌గా పరిచయం చేసుకున్నాడు.ఉగ్రవాదుల బ్యాంకు లావాదేవీల కేసులో మీకు ప్రమేయం ఉంది.. మనీ లాండరింగ్ జరిగిందని పేర్కొంటూ.. ఒక ఉగ్రవాది ఖాతా నుంచి రూ.3కోట్లు మీ బ్యాంక్ ఖాతాకు బదిలీ అయ్యాయంటూ నకిలీ పత్రాలు, అరెస్టు వారెంట్లు చూపించి బెదిరించాడు. అంతేకాదు.. మీ బ్యాంక్ అకౌంట్లు పరిశీలించాలి.. అందుకు సహకరించాలి.. ఏ క్షణమైనా అరెస్టు చేస్తామంటూ భయపెట్టాడు. ఈ క్రమంలో పలు దఫాలుగా ఎమ్మెల్యే నుంచి రూ.1.07కోట్లు తమ ఖాతాలకు బదిలీ చేయించుకున్నారు.మళ్లీ కొద్దిగంటల తరువాత మరో రూ.60లక్షలు ఇవ్వాలి అంటూ డిమాండ్ చేశాడు. దీంతో మోసపోయినట్లుగా గుర్తించిన ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్.. వెంటనే హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ లో జరిగిన విషయాన్ని వివరించి ఫిర్యాదు చేశారు.రంగంలోకి దిగిన హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు విచారణ చేస్తున్నారు. హరియాణా, ఉత్తరప్రదేశ్ సైబర్ గ్యాంగ్ చేతివాటంగా పోలీసులు గుర్తించారు. సైబర్ కేటుగాళ్లకు బ్యాంకు ఖాతాలు ఇచ్చిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ముగ్గురు అనుమానితులను పోలీసులు అరెస్టు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిసింది.

# విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం.

## రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,

గోదావరిఖని

:శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు త్యాగం, సేవకు నిజమైన ప్రతీకలు పోలీసులు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కుంటూ ముందుకు వెళ్లే యోధులు. విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని రామగుండం పోలీస్ కమిషనర్ తెలిపారు.



రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 191 మంది పోలీస్ అమరవీరుల పేర్లను అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్ చదివి వినిపించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న రామగుండం పోలీస్ కమిషనర్ తో పాటు మంచిర్యాల జిల్లాల కలెక్టర్ కుమార్ దీపక్ పెద్దపల్లి డిసిపి కరుణాకర్, ఆర్ జి వన్ జి ఎం లలిత్ కుమార్, ఎన్టీపీసీ , ఆర్.ఎఫ్ సి.ఎల్ అధికారులు ఏ.సి.పిలు, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్.ఐలు ఎస్ ఐ లు, ఆర్ ఎస్ ఐ లు పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాగుచ్చాలు వుంచి నివాళు లు అర్పించిన పిదప, ఆర్.ఐ మల్లేశం సారధ్యంలో సాయుధ పోలీసులు శోక్ శ్రస్త్ర చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సేవకోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీసులు మహనుభావులని, పోలీసు అమరవీరుల చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ, ప్రజల శ్రేయస్సు కొరకు పాటుపడాలని, ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నితీ, నీజాయితీతో పనిచేయాల్సి వుంటుందని పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని, వారు మన మధ్య లేనకున్నా మనం వారిని స్మరిస్తునే వుంటామని, అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై వుందని, వారికి ఎలాంటి సమస్య వున్న వారికి పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో అమరవీరుల కుటుంబ సభ్యులకు అందించారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ పోలీస్ అండగా ఉంటుందని ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చినట్లైతే సంబందించిన ప్రభుత్వ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్, మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఎవో శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇన్స్పెక్టర్లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్లు ఎస్సైలు ఆర్ఐలు ఆర్ఎస్ఐలు సిపిఓ సిబ్బంది స్పెషల్ పార్టీ ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదిహేనేళ్ల నినాదం వెనక చాలా వ్యూహం

విజయవాడ, అక్టోబరు 21, భారత శక్తి ప్రతినిధి,




జనసేన అధినేత పవన్ కల్యాణ్ పదిహేనేళ్ల నినాదం వెనక చాలా వ్యూహం ఉందంటున్నారు. పవన్ కల్యాణ్ పదే పదే పదిహేనేళ్ల పాటు కూటమి కలసి ఉంటుందని చెబుతూ వస్తున్నారు. అయితే వచ్చే ఎన్నికల నాటికి పవన్ కల్యాణ్ పెట్టే షరతులు కూడా మారతాయంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంటే పవన్ కల్యాణ్ గౌరవంగా వ్యవహరిస్తున్నారు. అదే సమయంలో తనతో పాటు తన కుటుంబ సభ్యులను ఇబ్బందిపెట్టే విధంగా మాట్లాడినా మిత్రధర్మం కోసం పవన్ కల్యాణ్ సహిస్తూ కూటమి విచ్ఛిన్నం కాకపోవడానికి తానే కారణమని గట్టిగా చెప్పదలచుకున్నారు. ఇప్పటి వరకూ మిత్రపక్షాల్లో ఉన్న టీడీపీ నేతలు మాత్రమే జనసేన పై కొంత నోరు జారారుఅదేసమయంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాత్రం చాలా వరకూ సంయమనం పాటిస్తూ వస్తున్నారు. అందుకు దూరాలోచన కారణమన్నది రాజకీయ వర్గాల్లో జరుగుతున్న చర్చ. మొన్నటి ఎన్నికల్లో హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ తో విజయం సాధించిన ఉప ముఖ్యమంత్రి పదవి చేపట్టగలిగారు. కీలకమైన పంచాయతీరాజ్, అటవీ, పర్యావరణ శాఖ వంటివాటిని ఏరికోరి తీసుకున్నారు. అంతేకాదు కొన్ని విషయాల్లో ప్రభుత్వ నిర్ణయాలను కూడా మంత్రి మండలి సమావేశాల్లో ప్రశ్నిస్తున్నారు. గతంలో అమరావతి రాజధాని రైతుల నుంచి అదనపు భూముల విషయంలో అభ్యంతరాలు తెలపడంతో పాటు ఇటీవల లూలూ సంస్థ పెట్టిన షరతులను కూడా ప్రశ్నించి తాను అవసరమైనప్పుడు ప్రశ్నిస్తానని సిగ్నల్స్ అధికార టీడీపీకి ఇవ్వగలిగారు.మరోవైపు 2024 ఎన్నికల వరకూ ఆయన ఎమ్మెల్యేగా కూడా ఎన్నిక కాలేదు. దీంతో అనుభవం లేకపోవడంతో సీట్ల పంపకంలో గాని, చివరకు మంత్రి పదవుల విషయంలోగాని ఒకింత రాజీ పడ్డారు. తాను తక్కువ సంఖ్యలో సీట్లు తీసుకున్నానని ఆయనకు తెలుసు. జనసైనికులకే కాదు తన అభిమానులకు కూడా అది నచ్చదని తెలిసినా చంద్రబాబు అనుభవానికి పెద్దపీట వేయాలని సహకరించారు. ఇకపై అలా ఉండదంటున్నారు. ఎందుకంటే ఉప ముఖ్యమంత్రిగా ఎటూ వచ్చే ఎన్నికల నాటికి ఐదేళ్ల అనుభవం ఉంటుంది. అందుకే వచ్చే ఎన్నికల్లో షరతులు ఉంటాయన్నది జనసైనికుల నుంచి వినిపిస్తున్నమాట. అలాగే సీట్ల విషయంలోనూ రాజీ ఉండదన్న అభిప్రాయం పార్టీ నేతల నుంచి వ్యక్తమవుతుంది. తనకు కూటమి కలసి ఉండటం ఎంత అవసరమో టీడీపీకి అంతకంటే ఎక్కువ అవసరం కావడంతో ఈరోజు షరతులు వర్తిస్తాయని జనసైనికులు బాహాటంగానే చెబుతున్నారు.

# రెండు లక్షల మందికి ఉద్యోగాలు

విశాఖపట్టణం, అక్టోబరు 21, భారత శక్తి ప్రతినిధి,

విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కూడా జరిగింది. ఈ ఒప్పందం ప్రకారం ఒక గిగావాట్ డేటా సెంటర్‌ను విశాఖలో గూగుల్ ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా ఐదేళ్లలో లక్ష కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టనుంది. అయితే గూగుల్ కోసం ఏపీ ప్రభుత్వం ఇప్పటికే మూడు ప్రాంతాలను ఎంపిక చేసింది. ముడసర్లోవ, తర్లువాడ, రాంభిల్లి మండలంలోని భూములను గూగుల్ కోసం కేటాయించనున్నారు. ఈ నేపథ్యంలో గూగుల్ ప్రతినిధులు ఆ ఆయా ప్రాంతాలలో పర్యటిస్తున్నారు.విశాఖపట్నంలో గూగుల్ సంస్థ భారీ పెట్టుబడులు పెడుతున్న సంగతి తెలిసిందే. ఐదేళ్లలో సుమారుగా లక్షా 33 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టేందుకు ఢిల్లీలో ఇటీవల ఏపీ ప్రభుత్వం, గూగుల్ సంస్థ మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం మేరకు గూగుల్ సంస్థ విశాఖలో వేయి మెగావాట్ల డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. ఈ నేపథ్యంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం విశాఖలో స్థల పరిశీలన జరుగుతోంది. గూగుల్ సంస్థ ప్రతినిధులు విశాఖలో పర్యటిస్తున్నారు. అనువైన ప్రాంతం కోసం అన్వేషిస్తున్నారు. గూగుల్ సంస్థ కోసం ఏపీ ప్రభుత్వం తర్లువాడ, ముడసర్లోవ ప్రాంతాలతో పాటుగా



అనకాపల్లిలో జిల్లాలోని రాంబిల్లి మండలంలోని భూములను కూడా కేటాయించనుంది. ఈ నేపథ్యంలో గూగుల్ సంస్థ కన్సల్టెంట్లు.. ఏపీ ప్రభుత్వం కేటాయించిన భూములను పరిశీలించారు. విశాఖ కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఇతర రెవెన్యూ అధికారులతో చర్చించారు. గూగుల్‌కు కేటాయించిన భూములలో సర్వే చేపట్టి అనంతరం హద్దులను నిర్దేశించనున్నారు.గూగుల్ కోసం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన భూములలో తొలుత తర్లువాడ వద్ద పనులు ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎందుకంటే ముడసర్లోవ వద్ద గూగుల్ సంస్థ కోసం ఏపీ ప్రభుత్వం కేటాయించే భూములు.. సింహాచలం ఆలయానికి చెందినవి. దీంతో దేవస్థానంతో చర్చించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే రాంబిల్లిలోని భూములు నౌకాదళం కేంద్రానికి సమీపంలో ఉన్నాయి. దీంతో నౌకాదళం నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకున్న మీదట.. తర్లువాడ వద్ద భూములు సిద్ధంగా ఉండటంతో అక్కడే తొలుత పనులు ప్రారంభించే ఆలోచనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో అక్కడ పోలీస్ భద్రతను కూడా పెంచారు. త్వరలోనే సర్వే చేపట్టనున్నారు. ఆ తర్వాత ఫెన్సింగ్ నాటే అవకాశాలు ఉన్నాయిమరోవైపు విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్న గూగుల్ సంస్థ.. ఐదేళ్లలో 15 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనుంది. గూగుల్ పెట్టుబడుల ద్వారా విశాఖపట్నం ఏఐ హబ్‌గా మారుతుందని ప్రభుత్వం చెప్తోంది. మరోవైపు అమెరికా వెలుపల గూగుల్ ఏర్పాటు చేస్తున్న అతిపెద్ద డేటా సెంటర్ కూడా ఇదే కావటం విశేషం. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు ద్వారా ఏపీ రాష్ట్ర స్థూల ఉత్పత్తికి 2028-32 మధ్య కాలంలో ఏటా రూ.10,518 కోట్లు సమకూరుతుందని అంచనా.అలాగే గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు వలన ప్రత్యక్షంగా, పరోక్షంగా 1,88,220 ఉద్యోగాలు వస్తాయని చెప్తున్నారు. మరోవైపు డేటా సెంటర్ వలన ఎక్కువగా ఉద్యోగాలు రావని వైసీపీతో పాటు మరికొందరి వాదన. కేవలం డేటా స్టోరేజీ కోసం మాత్రమే ఉపయోగిస్తారని.. దీనితో లక్షల సంఖ్యలో ఉద్యోగాలు రావటం కష్టమంటున్నారు. అయితే గూగుల్ వంటి ప్రతిష్టాత్మక సంస్థ పెట్టుబడులతో మరిన్ని కంపెనీలు విశాఖకు వచ్చే అవకాశం ఉంటుందని.. ప్రభుత్వం చెప్తోంది.

# మల్లారెడ్డిని మించిపోయిన కోడలు

హైదరాబాద్, అక్టోబరు 21,

వెనుకటి కాలంలో రాజకీయ నాయకుల వారసులు అంతగా కనిపించేవారు కాదు. ఒక నాయకుడు తన రాజకీయ జీవితాన్ని పూర్తిగా ముగిస్తే వారసులు తెర పైకి వచ్చేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. రాజకీయ నాయకులు రాజకీయాన్ని ఒక వారసత్వ వ్యవస్థగా మార్చుతున్నారు. దీంతో నాయకులు ఉండగానే.. వారి వారసులు తెరపైకి వస్తున్నారు. రాజకీయాలను చేస్తున్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో కుటుంబ పార్టీలు అధికంగా ఉండడం వల్ల రాజకీయం అనేది వారసత్వంగా మారిపోయింది. దురదృష్టవశాత్తు కాంగ్రెస్ లాంటి జాతీయ పార్టీలో కూడా కుటుంబ వ్యవస్థ కొనసాగుతూ విశేషం.తెలుగు నాట కుటుంబ పార్టీలు అధికంగా ఉన్నాయని చెప్పుకున్నాం కదా.. ఆ కుటుంబ పార్టీలలో తామరతంపరగా నాయకులు వస్తూనే ఉన్నారు. కొంతమంది రాజకీయాలలో ఉండగానే.. మిగతా వారు తమ బెర్త్ కన్ఫాం చేసుకుంటున్నారు. అంతేకాదు రకరకాల కార్యక్రమాల ద్వారా ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు ఆ పని మాజీ మంత్రి మల్లా రెడ్డి కోడలు ప్రీతి రెడ్డి చేస్తున్నారు.ప్రీతి రెడ్డి ఉన్నత విద్యావంతురాలు. మల్లా రెడ్డి ఏర్పాటుచేసిన విద్యాసంస్థలను ఆమె పర్యవేక్షిస్తున్నారు.. విద్యా సంస్థలను పర్య వేక్షిస్తూనే సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సోషల్ మీడియాలో ఆమె యాక్టివ్ గా ఉంటారు. తనకు సంబంధించిన అన్ని విషయాలను అందులో పంచుకుంటారు. తాజాగా ప్రీతి రెడ్డి కి సంబంధించిన ఒక వీడియో సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఆ వీడియోలో ప్రీతి రెడ్డి తన స్థాయిని మర్చిపోయారు. సరదాగా నృత్యాలు చేశారు. మల్లా రెడ్డి విద్యాసంస్థల విద్యార్థులతో ఉత్సాహంగా డ్యాన్సులు వేశారు. ఆమె డాన్సులు వేస్తున్న దృశ్యాలను మల్లా రెడ్డి ఆసక్తిగా గమనించారు. తన కోడలు తనను మించిపోయిందని ముసి ముసి నవ్వులు నవ్వారు.ప్రీతి రెడ్డి కేవలం విద్యాసంస్థల పర్యవేక్షకురాలు మాత్రమే కాదు? సామాజిక మాధ్యమాలలో చురుకుగా ఉంటారు. అంతకు మించి రాజకీయాలలో కూడా ప్రవేశించేందుకు ఆసక్తిగా ఉన్నారు. ఆ మధ్య ఆమె భారతీయ జనతా పార్టీ లో చేరుతారని ప్రచారం జరిగింది. అంతే కాదు బోనాల పండగ సందర్భంగా ఆమె పేరుతో ఫ్లెక్సీ లు కూడా ఏర్పాటయ్యాయి..ఓ కార్య కర్త ఇంటికి ఆమె భోజనానికి వెళ్ళారు. ఆ సమయంలో బండి సంజయ్ కూడా అక్కడికి వచ్చారని ప్రచారం కూడా జరిగింది. అయితే ఆ తర్వాత ఆమె బీజేపీ లో చేరతారని ప్రచారం జరిగిన ప్పటికీ..అది ప్రచారం మాదిరిగానే మిగిలి పోయింది.

# 5 వేల ఎకరాల్లో వక్క సాగు

అనంతపురం అక్టోబరు 21, భారత శక్తి ప్రతినిధి,

అనంతపురం రైతులు వక్క సాగుతో ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తున్నారు. ఒక్కసారి నాటితే వందేళ్ల పాటు దిగుబడినిచ్చే ఈ పంటతో ఎకరాకు రూ.4 లక్షల వరకు ఆదాయం పొందుతున్నారు. సేంద్రియ పద్ధతుల్లో సాగు చేస్తూ, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జిస్తున్నారు. అనంతపురం జిల్లాలోని పలు మండలాల్లో 5 వేల ఎకరాల్లో వక్క సాగు చేస్తున్నారు. చల్లని వాతావరణ ఈ పంట సాగుకు అనుకూలం అంటున్నారు రైతులు.వ్యవసాయం అంటే ప్రకృతితో జూదం ఆడటం లాంటిదే. వాతావరణం మొదలు వాడే విత్తనాలు, వేసే మందులు ఇలా ప్రతిది పంట దిగుబడి మీద ప్రభావం చూపుతాయి. ఒకవేళ అన్ని కలిసి వస్తే.. మార్కెట్‌లో ధర ఉండదు. అయితే ఈ సమస్య ఎక్కువగా సంప్రాదాయ పంటల సాగు విషయంలోనే ఎదురవుతుంది. అలా కాకుండా కాస్త భిన్నంగా ఆలోచించి... ఇతర పంటల సాగు మీద రైతులు దృష్టి సారిస్తే.. పెట్టుబడి ఖర్చులు కలిసి రావడం మాత్రమేకాకఏళ్ల తరబడి ఆదాయం పొందేందుకు కూడా అవకాశం ఉంటుంది. అనంతపురం రైతులు ఇదే మార్గాన్ని అనుసరిస్తున్నారు. ఒక్కసారి సాగు చేస్తే.. వందేళ్ల పాటు దిగుబడి ఇచ్చే పంటల సాగును ఎంచుకున్నారు...ఉమ్మడి అనంతపురం జిల్లా రైతుల జీవితాల్లో వక్క సాగు వెలుగులు నింపుతుంది. జిల్లా వ్యాప్తంగా 5 వేల ఎకరాల్లో వక్క సాగు చేస్తూ మంచి ఆదాయం పొందుతున్నారు పలువురు రైతులు. మరీ ముఖ్యంగా జిల్లాలోని అగళి, అమరాపురం, కుందుర్పి, మడకశిరి, గుడిబండ, కళ్యాణదుర్గం, శెట్టూరు వంటి మండలాల్లో.. దాదాపు 5 వేల ఎకరాల్లో వక్క సాగు చేస్తున్నారు. ఈ ప్రాంతాల్లో వక్క సాగుకు అనుకూలమైన వాతావరణం ఉండటమే కాక.. ఈ రైతులు సేంద్రియ పద్ధతుల్లో పంట సాగు చేస్తూ.., తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జిస్తూ..ఆర్థికంగా ఎదుగుతున్నారు .నీటి వసతి పుష్కలంగా ఉన్న ఏ నేలలో అయినా వక్కను పండించవచ్చు. ఒక్కసారి ఈ పంటను నాటితే వందేళ్ల వరకు దిగుబడి వస్తుంది.

ఎకరాకు 400-500 మొక్కలు నాటుకోవచ్చు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ రైల్వేలోని టెండరు ప్రకటన వివరాలను మా వెబ్‌సైట్
website : www.scr.indianrailways.gov.in

**ఇ-టెండరు కోరుతూ ప్రకటన ( http://ireps.gov.inద్వారా)** PUB/1323

భారత రాష్ట్రపతి తరపున CE/C-III/SC నిర్మాణ సంస్థ, ద.మ.రైల్వే, సికింద్రాబాద్ వారు దిగువ పనులకు ఇ-టెండరు కోరుచున్నారు.

క్ర.సం.01. NIT నం.: 26-CA0-C-SC-2025, తేదీ : 14.10.2025, పని పేరు : విజయవాడ డివిజన్-రాజమండ్రి స్టేషన్ యొక్క ప్రతిపాదిత పునరాభివృద్ధి - ప్రస్తుతం ఉన్న నిర్మాణాలను కూల్చివేసి మరియు దిగువ వాటి పున:నిర్మాణం. 1) RPF&GRP కార్యాలయం, 2) అధికారుల వసతి గృహం, 3) SSE/Electrical మరియు S&T కార్యాలయాలు, 4) మజ్దూర్ యూనియన్ కార్యాలయం, 5) పే అండ్ యూజ్ టాయిలెట్లు, 6) ADEE(TRD)/ADSTE కార్యాలయం, 7) రైల్వే హెల్త్‌యూనిట్, 8) ప్రత్యేక జ్యుడీషియల్ కార్యాలయం, 9) రైల్వే ఇన్‌స్టిట్యూట్, 10) వెస్ట్ కాలనీ వద్ద విద్యుత్ సబ్‌స్టేషన్ (33/11 కెవి) మరియు ఇతర సంబంధిత సకల విధ పనులు. **అంచనా వ్యయం** : రూ.16, 27,64,827.10 **బయానా**: రూ.9,63,800.00/- **పూర్తిచేయు కాలం** : 12 (పన్నెండు) నెలలు, **తెరచుతేదీ** : 11.11.2025 న 15.00 గం.లకు

1. బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కొరకు http://ireps.gov.in వెబ్‌సైట్ కు లాగిన్ కాగలరు.
2. టెండరుదారు టెండరు ముగింపు కాలం అయినట్టి సదరు పదిహేను రోజుల కాలం లోగా మాత్రమే వారి ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చేయవలెను.
3. టెండరుదారు ఏదేని సవరణ (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది) కొరకు టెంటరు దాఖలు ప్రారంభ కాలం తేది వరకు గమనించగలరు.

**చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, నిర్మాణం, సికింద్రాబాద్**

**ఇ-టెండరు ప్రకటన నం. B/E.EGS/13/ 2025-26 తేది : 17.10.205** PUB/1324

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు దిగువ తెలిపిన పనుల కొరకు దిగువ తెలిపిన 15-00 గం. వరకు ఇ-టెండరు కోరుచున్నారు.

క్ర.సం. 01, టెండరు నం : B/E.29/I/EGS/22/25-26 తేది : 17.10.2025, పని పేరు : BZA డివిజన్‌పై స్వల్పకాలిక భద్రతా చర్యలుగా ట్రాక్ మెషిన్ క్యాంపింగ్ కోచ్‌లకు విద్యుత్ అరేంజ్‌మెంట్ల ఏర్పాటు.
పరిమాణం : 27 కోచ్‌లు. టెండరు విలువ: రూ.23,84,910/- బయానా/బిడ్ సెక్యూరిటీ : రూ.47,700/- పూర్తిచేయు కాలం : 3 నెలలు, టెండరు డాక్యుమెంట్ ధర : లేదు. ముగింపు తేది : 10.11.2025

1. టెండరు నిబంధనలు / ఇతర వివరాలు అనగా పూర్తి పని పేరు వివరాలు. పైన పేర్కొన్న ఇదేతరహా పని స్వభావం, అర్హతా ప్రమాణాలు మొదలైనవి http://ireps.gov.in వెబ్‌సైట్‌లో ప్రచురితమైన టెండరు డాక్యుమెంట్లలో లభిస్తాయి.
2. ఏదేని టెండరు కోసం ఏవేని మార్పులను / సవరణలను గమనించడానికి టెండరు ముగింపు తేదీలోగా http://ireps.gov.in వెబ్‌సైట్‌ను దర్శించవలసినదిగా కాగోరు టెండరుదారులకు సూచించడమైనది.
3. టెండరు ప్రకటన సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, మెయింటెనెన్స్, ద.మ.రైల్వే, విజయవాడవారి కార్యాలయంలో ఉన్న నోటీసు బోర్డులో కూడా ప్రదర్శితమై ఉన్నది. దానిని చూడవచ్చును.
4.ఎలాంటి కారణాలను తెలియజేయకుండానే టెండరును రద్దుచేయడానికి రైల్వే హక్కు కలిగి ఉంది.

**డివిజనల్ రైల్వే మేనేజర్ (ఎలక్ట్రికల్), విజయవాడ**

**ఇ-టెండరు ప్రకటన నం. DRM/Works/ BZA/31/2025 తేది : 17.10.205** PUB/1325

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు దిగువ తెలిపిన పనుల కొరకు దిగువ తెలిపిన 15-00 గం. వరకు ఇ-టెండరు కోరుచున్నారు.

క్ర.సం. 01, టెండరు నం : E.21-South-BZA-2025 తేది : 17.10.2025, పని పేరు :Sr.DEN/ South/BZA అధికార పరిధిలోని స్టేషన్ల వద్ద దివ్యాంగుల సౌకర్యాల లభ్యతలో షార్ట్‌ఫాల్ కోసం మరియు కనీస ఆవశ్యక సదుపాయాల ఏర్పాటు. టెండరు విలువ: రూ.6,10,50,140/- బయానా : రూ.4,55,300/- పూర్తిచేయు కాలం : 12 (పన్నెండు) ముగింపు తేది : 10.11.2025

1. టెండరు నిబంధనలు / ఇతర వివరాలు అనగా పూర్తి పని పేరు వివరాలు. పైన పేర్కొన్న ఇదేతరహా పని స్వభావం, అర్హతా ప్రమాణాలు మొదలైనవి http://ireps.gov.in వెబ్‌సైట్‌లో ప్రచురితమైన టెండరు డాక్యుమెంట్లలో లభిస్తాయి.
2. ఏదేని టెండరు కోసం ఏవేని మార్పులను / సవరణలను గమనించడానికి టెండరు ముగింపు తేదీలోగా http://ireps.gov.in వెబ్‌సైట్‌ను దర్శించవలసినదిగా కాగోరు టెండరుదారులకు సూచించడమైనది.
3. టెండరు ప్రకటన డివిజనల్ మేనేజర్ (వర్క్స్), ద.మ.రైల్వే, విజయవాడవారి కార్యాలయంలో మరియు విజయవాడ డివిజన్‌లోని ADEN సబ్ డివిజనల్ కార్యాలయంలో ఉన్న నోటీసు బోర్డులో కూడా ప్రదర్శితమై ఉన్నది. దానిని చూడవచ్చును.
4.ఎలాంటి కారణాలను తెలియజేయకుండానే టెండరును రద్దుచేయడానికి రైల్వే హక్కు కలిగి ఉంది.

**డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్), విజయవాడ**

**No.NW/148/WIII/Tender Notice/ 2025-26 తేది : 17.10.205** PUB/1326

దిగువ తెలిపిన పని కొరకు టెండరు కోరబడుచున్నది. పని వివరాలు దిగువ విధంగా ఉన్నాయి.

క్ర.సం. 01, టెండరు నం : T-202526-3-082 అథారిటీ: Co-ord, పని వివరణ : హింగోలి గూడ్స్ షెడ్ వద్ద సౌకర్యాల మెరుగుదల/ఏర్పాటు. టెండరు విలువ: రూ. 11,46,100.00, పూర్తి చేయు కాలం: పన్నెండు నెలలు, టెండరుఫారంధర : రూ.0

క్ర.సం. 01, టెండరు నం : T-202526-3-082 ఇదేతరహా పని స్వభావం (50 లక్షల కంటే ఎక్కువ విలువైన పనుల కోసం) ఏదైనా సివిల్ ఇంజనీరింగ్ పని (ట్రాక్ పనులు/జోనల్ పనులు మినహా) పైన తెలిపిన టెండర్లు 10.11.2025న 15.00 గం.కు ముగుస్తాయి.

Sr.DEN/Co-ord/నాందేడ్

A1664

**తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు దర్శించండి వెబ్‌సైట్ : http://ireps.gov.in www.scr.indianrailways.gov.in**

# సీఎంగా ఆయనకే మద్దతు కానీ...

## స్థానిక ఎన్నికల్లో మాత్రం..

హైదరాబాద్, అక్టోబరు 21, భారత శక్తి ప్రతినిధి,

బిసి రిజర్వేషన్లు ఖరారు కాకపోవడంతో తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థలు ఆగిపోయాయి. కానీ తెలంగాణ రాజకీయాలు మాత్రం హాట్ హాట్ గా సాగుతున్నాయి. దీనికి ప్రధాన కారణం జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఉప ఎన్నికలు. ఈ నియోజకవర్గంలో మొన్నటిదాకా ఎమ్మెల్యేగా ఉన్న మాగంటి గోపీనాథ్ అనారోగ్యం వల్ల కన్నుమూశారు. దీంతో ఈ నియోజకవర్గంలో అనివార్యంగా ఉప ఎన్నిక వచ్చింది. ఈ ఉపఎన్నిక అటు భారత రాష్ట్ర సమితికి.. ఇటు అధికార కాంగ్రెస్ పార్టీకి సవాల్ గా నిలిచింది. దీంతో రెండు పార్టీలు హోరా హోరీగా పోరాడుతున్నాయి. బిజెపి తన అభ్యర్థిని పోటీలో నిలిపినప్పటికీ.. ప్రధాన పోరు మాత్రం కాంగ్రెస్, గులాబీ పార్టీ మధ్యలోనే ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు. గులాబీ పార్టీ తన అభ్యర్థిగా మాగంటి సునీతను రంగంలో నిలిపింది. కాంగ్రెస్ పార్టీ నవీన్ యాదవ్ ను పోటీలో ఉంచింది. ఈ రెండు పార్టీలు గెలుపును అత్యంత సవాల్ గా తీసుకున్న నేపథ్యంలో పోటీ హోరా హోరిగా సాగే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే ఈ రెండు పార్టీలు ప్రచారాన్ని వేగవంతం చేశాయి. భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఈ పోటీని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. క్షేత్రస్థాయిలో ఆయన విస్తృతంగా పర్యటిస్తున్నారు. కార్యకర్తలను ఏప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో నవీన్ యాదవ్ గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు ఆయన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయన తన గెలుపుపై బలమైన నమ్మకంతో ఉన్నారు. నవీన్ యాదవ్ కు ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ మద్దతు పలికారు. దీంతో గెలుపు తనదేనని నవీన్ యాదవ్ చెబుతున్నారు. గెలుపు, ఓటముల విషయం పక్కన పెడితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పరిస్థితి ఎలా ఉంది? అక్కడి ఓటర్లు ఏమనుకుంటున్నారు.. ఎవరు గెలిచే అవకాశం ఉంది.. ఈ అంశాలపై ఆర్ఆర్ పొలిటికల్ సర్వేస్ అనే సంస్థ ఒక సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా ఎవరు ఉండాలనే అంశంపై ప్రజలను అభిప్రాయం కోరితే 33.35% ఉంది సునీతకు జై కొట్టారు. నవీన్ యాదవ్ కు ఓటు వేస్తామని 49.55 శాతమంది చెప్పారు.. 12.5 శాతం మంది తెలియదు, చెప్పలేము అనే సమాధానం వెల్లడించారు..పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి అనే అంశాలను ప్రస్తావిస్తే.. రేవంత్ రెడ్డికి అనుకూలంగా 19.79 శాతం మంది, కెసిఆర్ కు అనుకూలంగా 67.70 శాతం మంది సమాధానం చెప్పారు. తెలియదు, చెప్పలేమని 12.5 శాత మంది సమాధానం చెప్పారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసే సత్తా ఎవరికి ఉందనే ప్రశ్నకు.. కాంగ్రెస్ పార్టీకి 18.75 శాతం మంది అనుకూలంగా సమాధానం చెప్పారు.. గులాబీ పార్టీకి అనుకూలంగా 32.44 శాతం మంది, బిజెపికి 3.12 శాతం మంది అనుకూలంగా సమాధానం చెప్పారు. తెలియదు, చెప్పలేమనే సమాధానాన్ని 12.5 మంది చెప్పారు..తెలంగాణ రాష్ట్రంలో తదుపరి ముఖ్యమంత్రిగా ఎవరు ఉండాలనే ప్రశ్నకు రేవంత్ రెడ్డికి అనుకూలంగా 20.3 శాతం మంది, కెసిఆర్ కు 66.66 శాతం మంది, బండి సంజయ్ కి 7.29 శాతం మంది, కిషన్ రెడ్డికి అనుకూలంగా 1.29 శాఖ మంత్రి అనుకూలంగా సమాధానం చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీల వారీగా చూసుకుంటే కాంగ్రెస్ పార్టీకి 50.65 శాతం, గులాబీ పార్టీకి 32.46%, బీజేపీ కి 11.99 శాతం, హెచ్ వై సీ కి 1.03 శాతం, ఇతరులు 1.8%, నోటాకు 2.8 శాతం మంది అనుకూలంగా సమాధానం చెప్పారు..మొత్తంగా ఈ సర్వేలో కేసీఆర్ పరిపాలన కాలంలో సంక్షేమం, అభివృద్ధి పై ప్రజల్లో సానుకూల స్పందన వ్యక్తమవుతోంది. ఇదే క్రమంలో మాగంటి సునీత పై సానుభూతి ఉన్నప్పటికీ.. ఎందుకనో ప్రజలు ఓటు వేయడానికి నిరాకరిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన కాలంలో ప్రజలలో తీవ్రమైన వ్యతిరేకత ఉన్నప్పటికీ.. నవీన్ యాదవ్ గతంలో పోటీ చేసి రెండుసార్లు ఓడిపోయిన నేపథ్యంలో సానుభూతి, సామాజిక సేవా కార్యక్రమాల వల్ల ఆయనను ప్రజలు ఆమోదిస్తున్నారు. ఆయన ఈ నియోజకవర్గంలో కులాలతో సంబంధం లేకుండా ప్రజలతో మమేకమయ్యారు. అనేక కార్యక్రమాలు చేపట్టారు.. వాస్తవానికి నవీన్ యాదవ్ కాకుండా మరొకరు గనుక పోటీలో ఉండి ఉంటే కచ్చితంగా కాంగ్రెస్ ఓడిపోయేదని.. కేవలం ఆయన వ్యక్తిగత చరిష్మా వల్ల మాత్రమే ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని విశ్లేషకులు అంటున్నారు. స్థూలంగా నవీన్ యాదవ్ ఈ నియోజకవర్గంలో 30 నుంచి 36,000 వరకు ఓట్ల మెజారిటీతో విజయం సాధించే అవకాశాలున్నట్టు ఆర్ఆర్ పొలిటికల్ సర్వేస్ సంస్థ సర్వేలో తేలింది.

## గ్రానైట్ లారీ బోల్తా తృటిలో తప్పిన పెను ప్రమాదం

మహబూబాబాద్ అక్టోబరు 21, భారత శక్తి ప్రతినిధి,

తొర్రూరు పట్టణ కేంద్రంలో బస్టాండ్ వద్ద మంగళవారం తెల్లవారుజామున గ్రానైట్ లారీ బోల్తా పడింది. రోడ్డుకు అడ్డంగా గ్రానైట్ రాళ్లు పడిపోవడంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగింది. ఘటనలో డ్రైవర్, క్లీనర్ లకు తీవ్ర గాయాలు అయ్యాయి.

స్థానికులు 108 వాహనానికి ఫోన్ చేసి చికిత్స కోసం క్షతగాత్రులను ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. ఘటన సమయంలో అక్కడ ఎవ్వరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

## ఏలూరు లో పోలీసు అమరవీరుల స్మృతి దినం-2025

ఏలూరు అక్టోబరు 21, భారత శక్తి ప్రతినిధి,

ఏలూరు పోలీసు ప్రధాన కార్యలయం దగ్గర లోని పోలీసు పరేడ్ గ్రౌండ్ లో మంగళవారం జరిగిన పోలీసు అమరవీరుల స్మృతి దినం- 2025 కార్యక్రమానికి ఏలూరు రేంజ్ ఏలూరు ఐజి జి.వి.జి. అశోక్ కుమార్, జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి హజరయ్యారు. అతిథులకు పోలీసు సిబ్బంది గౌరవ వందనము సమర్పించారు.

పోలీసు సిబ్బంది కవాతు కు కామెండర్ గా ఏ ఆర్ ఆర్ ఐ, సతీష్ నిర్వహించి అమర వీరులు కు స్మృతి పేరేడు ను నిర్వహించినారు. ముఖ్య అతిథి, అతిథి, పోలీసు అధికారులు అమర వీరులు స్తూపం వద్ద స్వేచ్ఛా స్వర్గాన్ని సమాజానికి అందించేది పోలీసులే.

# శివకేశవులకు ప్రీతికరమైన మాసం కార్తీక మాసం

## -హిందువులందరికీ కార్తికమాస ప్రారంభ శుభాకాంక్షలు

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )
అక్టోబరు 21, భారత శక్తి ప్రతినిధి,

కార్తీక మాసము తెలుగు సంవత్సరంలో ఎనిమిదవ నెల, పౌర్ణమి రోజున కృత్తిక నక్షత్రము (అనగా చంద్రుడు కృత్తికా నక్షత్రంతో కలిసిన రోజు) కావున ఈ నెల కార్తీకము. హిందువులకు ఈ నెల శివుడు మరియు విష్ణువు లిద్దరి పూజ కొరకు చాలా పవిత్రమైనది. ఈ కార్తీకమాసము స్నానములకు మరియు వివిధ వ్రతములకు శుభప్రథమైనది. స్కంద పురాణంలో ఈ విధంగా పేర్కొనబడినది:న కార్తికసమో మాసో న కృతేన సమం యుగమ్,న వేదసదృశం శాస్త్రం న తీర్థం గంగయా సమమ్. అర్థం: కార్తీకమాసానికి సమానమైన మాసమేదీ లేదు; సత్యయుగంతో సమానమైన యుగమేదీ లేదు; వేదములతో సమానమైన శాస్త్రమేదీ లేదు; గంగానది వంటి ఇతర నదేదీ లేదు. ధార్మిక యోచనలు కలిగిన ప్రజలు ఏకభుక్తము, లేక నిరాహారాది వ్రతాలు చేస్తారు. రాత్రులలో దేవాలయాలందు లేదా తులసి దగ్గర దీపాలు వెలిగిస్తారు. స్వయంగా దీపదానాలు చేయునివారు ఆరిన దీపాలను వెలిగించుట వలన, గాలి మొదలైన వాటి వలన దీపాలు ఆరిపోకుండా చేసి, దీపదాన ఫలితాన్ని పొందవచ్చును. కార్తీక మాసంలో ఉభయ పక్షములందు అనేక వ్రతములు ఉన్నాయి. అయ్యప్ప దీక్ష ఈ నెలలో ప్రారంభమై మకర సంక్రాంతి వరకు కొనసాగుతుంది. చంద్రుడు పూర్ణుడై ఏ నక్షత్రంలో ఉంటాడో, ఆ నక్షత్రం పేరు ఆ మాసానికి వస్తుంది. కృత్తికా నక్షత్రంలో చంద్రుడు పూర్ణుడై సంచరించుట వలన ఈ మాసానికి కార్తీక మాసమని పేరు. కార్తీక మాసమునకు సమానమైన మాసము, విష్ణుదేవునికంటే సమానమైన దేవుడు, వేదములకు సమానమైన శాస్త్రములు, గంగకంటే పుణ్య ప్రథములైన తీర్థములు లేవన్నది పురాణ వచనం. కార్తీక మాసము అత్యంత పవిత్రమైంది. మహిమాన్వితమైంది. శివ కేశవులకి ప్రీతికరమైన మాసం. ఈ మాసంలో దేశం నలుమూలలా ఉన్న ఆలయాలలో రుద్రాభిషేకాలు, లక్ష బిల్వార్చనలు, రుద్ర పూజలు విశేషంగా జరువుతారు. విశేషార్చనలు జరిపే భక్తులకు సదాశివుడు ప్రసన్నుడై వారి అభీష్టాలను తీరుస్తాడు అందుకే ఆ స్వామికి 'అశుతోషుడు' అన్న పేరు వచ్చింది. 'అభిషేక ప్రియః శివః' శివునికి అలంకారాలతో రాజోపచారంములతో, నైవేద్యములతో పనిలేదు. మనస్సులో భక్తినుంచుకుని శివుడ్ని ధ్యానిస్తూ చేసే అభిషేకంతో శివుడు ప్రీతి చెందుతాడు. శివాభిషేకం అన్ని దోషాలను పోగొట్టి సకల శుభాలను కలగ చేస్తుంది. ఈ మాసంలో శివార్చన చేసినవారికి గ్రహదోషాలు, ఈతిబాధలు ఉండవు. శివునిని శ్రీవృక్ష పత్రములతో (బిల్వదళములు) పూజించిన స్వర్గమున లక్ష సంవత్సరములు జీవించును. ప్రదోషకాలంలో పరమేశ్వరుడు, ఏకకాలంలో రెండురూపాలని ప్రదర్శిస్తూ ఎడమభాగాన పార్వతి, కుడి భాగాన పరమేశ్వర రూపంగా అర్ధ నారీశ్వరునిగా దర్శనమిచ్చే సమయం ఈ ప్రదోషకాలంగా చెప్పబడింది. ప్రదోషకాలంలో శివారాధన, శివదర్శనంచేసుకుంటే శివుని అనుగ్రహానికి పాత్రుల గుదురు. శివాలయములో ప్రార్థన, లింగార్చన, బిల్వార్చన వంటి పుణ్య కార్యములు ఆచరించుట ఈ మాసంలో విశేష ఫలాన్ని ప్రసాదిస్తాయి. అష్టోత్తర లింగార్చన, మహా లింగార్చన, సహస్ర లింగార్చన ఉత్తమోత్తమమైన అర్చన. ఈ మాసంలో ఈ అర్చనలు చేస్తే సంవత్సర మొత్తం చేసిన ఫలాన్నిస్తాయి. తులసి దళాలతో శ్రీ మహావిష్ణుని కార్తీకమాసంలో పూజిస్తే ముక్తిదాయకం అని శాస్త్ర వచనం. ఈ మాసంలో విష్ణువు దామోదర నామంతో పిలవబడతాడు. 'కార్తీక దామోదర ప్రీత్యర్థం' అని ఈ మాసాన వ్రత దీక్ష ఆచరించాలి. తులసి చెంత హరిపూజ పుణ్యప్రదం. సత్యనారాయణ వ్రతం, విష్ణు సహస్రనామ పారాయణ, రుద్రాభిషేకాలు చేయడం శ్రేష్టం. శివానుగ్రహానికి, విష్ణువు అనుగ్రహానికి ఈ మాసం ఉత్కృష్టమైంది. కార్తిక మాసంలో ఏమంత్ర దీక్ష తీసుకున్నా మంచి ఫలితాలను ఇస్తుందని శాస్త్ర వచనం. 'కార్తిక పురాణం' రోజుకో అధ్యాయం పారాయణ చేయడం శుభకరం. ఈ మాసం మొదటినుండి సూర్యోదయానికి పూర్వమే నదీస్నానం అత్యంత ఫలప్రదం. కార్తీక నదీ స్నాన విషయంలో ఆరోగ్య సూత్రం కూడా ఇమిడి ఉంది. నదీ జలాలు కొండలలోను, కోనలలోను, చెట్లు పుట్టలను తాకుతూ ప్రవహిస్తాయి. అలా ప్రవహించడం ద్వారా ఎన్నో వనమూలికల రసం నదీ జలాల్లో కలుస్తుంది. ఈ మాసంలో గృహిణులు, యువతులు వేకువనే స్నానం చేసి తులసి కోట ముందు దీపారాధన చేసి గౌరీదేవిని పూజిస్తే ఈశ్వరాను గ్రహంతో సౌభాగ్యాన్ని, సకల శుభాలను పొందుతారు. మాసమంతా స్నాన విధిని పాటించలేని వారు పుణ్య తిథులలోనైనా స్నానం ఆచరించాలి. కార్తీక మాసం మొదలునుండే 'ఆకాశదీపం' ప్రారంభమవుతుంది. ఉభయ సంధ్యలలో గృహమందు, పూజామందిరంలోను, తులసి సన్నిధిలోను, ఆలయములలో దీపారాధన, ఇహ, పర సౌఖ్యాలను కలగచేస్తుంది. ఈ మాసం దీపారాధనకి ప్రశస్త్యం. దీపదానమందు ఆవునెయ్యి ఉత్తమం. మంచి నూనె మధ్యమము. ఏకాదశి అత్యంత విశేషమైనది. 'ఉత్థానైకాదశి' కార్తీక శుద్ధ ద్వాదశి కార్తీక పౌర్ణమి లాంటి దినాలు ప్రశస్తమైనవి.




# నిజాం సర్కార్ కు ఎదురొడ్డి పోరాడిన యోధుడు కొమరం భీమ్

## -నేడు ఆదివాసీ వీరుడు కొమరం భీమ్ జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

జల్, జంగల్, జమీన్ అంటూ నిజాం పాలకులకు ఎదురొడ్డి పోరాటం సాగించిన యోధుడు.. గిరిజన హక్కుల కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు కొమురం భీమ్. ఆదివాసీ ఉద్యమాల్లో చాలా కాలంగా లేవనెత్తిన ప్రసిద్ధ నినాదం జల్ జంగల్ జమీన్ మొట్టమొదట ఈ నినాదం చేసింది కొమరం భీమ్. నిజాంల పాలనలో ఉన్న హైదరాబాద్ రాజ్యానికి చెందిన గోండు తెగకు చెందిన యోధుడు ఆయన. భీమ్ తన తెగ హక్కుల కోసం బ్రిటిష్, నిజాం రాజులు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి చివరకు ప్రాణాలర్పించిన అమరవీరుడు. కొమురం భీమ్ హైదరాబాదు విముక్తి కోసం అసఫ్ జహి రాజ వంశానికి వ్యతిరేకంగా పోరాడిన ఆదిలాబాద్ జిల్లాకు చెందిన గిరిజనోద్యమ నాయకుడు. ఈయన ఆదిలాబాద్ అడవులలో, గోండు ఆదివాసుల కుటుంబంలో జన్మించారు. గిరిజన గోండు తెగకు చెందిన కొమరం చిన్నూ-సోంబారు దంపతులకు ఆదిలాబాద్ జిల్లా, ఆసిఫాబాద్ తాలూకాలోని సంకేపల్లి గ్రామంలో కొమరం భీమ్ 22 అక్టోబర్ 1901 సంవత్సరంలో జన్మించాడు. పదిహేనేళ్ల వయసులో అటవీశాఖ సిబ్బంది జరిపిన దాడిలో తండ్రి మరణించగా, కొమరం కుటుంబం కరిమెర ప్రాంతంలోని సర్దాపూర్‌కు వలస వెళ్లింది. కొమరం బీమ్ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా శైలిలో పోరాడాడు. అతను అడవిని జీవనోపాధిగా చేసుకొని, అన్ని రకాల నిజాం అధికారాలను (అనగా న్యాయస్థానాలు, చట్టాలు) తోసిపుచ్చాడు. అతను నిజాం నవాబ్ యొక్క సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలు తీసుకున్నాడు. పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా ఉద్యమించి వీరమరణం పొందాడు. భారతదేశంలో ఆదివాసీల హక్కుల కోసం జరిగిన పోరాటాలు చరిత్రాత్మక మైనవి. ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీ, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన కొమురం భీము 'జల్-జంగిల్-జమీన్' నినాదానికి ప్రతీకగా నిలిచిపోయుడు. కొండ కోనల్లో, ప్రకృతితో సహ జీవనం సాగించే ఆదివాసీ ప్రజలకు అడవిపై హక్కు సామాజిక న్యాయంలో భాగవుని నిన దిస్తూ, 1928 నుంచి 1940 వరకూ రణభేరి మోగించిన కొమరం భీమ్ నైజాం సర్కార్ గుండెల్లో సింహ స్వప్నంగా మారిన పోరాటయోధుడు. భీం కుటుంబం పదిహేడేళ్ళ వయసులో అటవీశాఖ సిబ్బంది జరిపిన దాడిలో తండ్రి మరణించగా కరిమెర ప్రాంతంలోని సర్దాపూర్ కు వలస వెళ్లింది. అక్కడ వాళ్ళు సాగుచేసుకుంటున్న భూమిని సిద్దిఖీ అన్న జమీందారు ఆక్రమించుకోవడంతో ఆవేశం పట్టలేని భీమ్ అతన్ని హతమార్చి అస్సాం వెళ్ళిపోయాడు. అక్కడ ఐదేళ్ళపాటు కాఫీ, తేయాకు తోటల్లో పనిచేస్తూ గడిపిన భీమ్ తిరిగి కరిమెర చేరుకున్నాడు. నిజాం నవాబు పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా గిరిజనులను ఒక్కతాటిపై నడిపించి ఉద్యమించాడు. ఆసిఫాబాద్ పరిసర ప్రాంతాలు మరియు జోడేఘాట్ గుట్టలు కేంద్రంగా నిజాం నవాబు పై గెరిల్లా పోరాటాన్ని కొనసాగించాడు. కుర్దు పటేల్ అనే నమ్మకద్రోహి ఇచ్చిన సమాచారంతో నిజాం సైన్యం 1940 అక్టోబర్ 19 న జోడేఘాట్ అడవుల్లోని కొమురం భీమ్ స్థావరాన్ని ముట్టడించి భీమ్ ని హతమార్చాయి. నిజాం సైన్యంమీద, అటవీ సిబ్బంది పైనా కొమరం కొదవు సింహం లా గర్జించాడు. కుర్దు పటేల్ అనే నమ్మక ద్రోహి సమాచారంతో, అర్ధ రాత్రిపూట కొమరం స్థావరాలను సైన్యం చుట్టుముట్టగా జోడేఘాట్ అడవుల్లో 1940, అక్టోబర్ 19 న, అంటే ఆదివాసీలు పవిత్రంగా భావించే ఆశ్వీయుజ శుద్ధ పౌర్ణమి రోజున కొమరం భీమ్ వీరమరణం పొందాడు. అప్పటి నుంచీ ఆ తిథి రోజునే కొమురం వర్ధంతి జరుపుకోవడం ఆదివాసీల ఆనవాయితీగా వస్తుంది. గిరిజన హక్కులు, మనుగడ కోసం పోరాటం సాగించిన కొమరం భీమ్ ఇప్పటికీ తమ ప్రాంతంలోని గోండులచే గౌరవించబడే ఒక ఉద్యమ వీరుడు. యావత్ భారతావని ప్రత్యేకంగా కొలుచుకునే స్వాతంత్ర్య సమరయోధుడు. ఆయన గుర్తుగా ఆసిఫాబాద్ జిల్లాకు కొమరం భీమ్ జిల్లా అని పేరు పెట్టి గౌరవించారు.




## పతంగుల గోదామ్ లో భారీ అగ్ని ప్రమాదం

హైదరాబాద్ అక్టోబరు 21, భారత శక్తి ప్రతినిధి,

మంగళహాట్ పోలీస్టేషన్ పరిధిలోని ఎక్సైజ్ పోలీస్టేషన్ సమీపంలో పతంగుల తయారీ గోదాంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గోదాంలో పెద్ద మొత్తంలో పతంగులు ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయి. పొగలు కమ్మేయడంతో పరిసర ప్రాంత ప్రజలు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న మంగళహాట్ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. అదృష్టవశాత్తూ ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని సమాచారం.

## స్క్రాప్ గోదాం లో అగ్ని ప్రమాదం

హైదరాబాద్ అక్టోబరు 21, భారత శక్తి ప్రతినిధి,

పాతబస్తీ బహదూర్ పురా చౌరస్తా వద్ద ఓ స్క్రాప్ గోదాం లో అగ్ని ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న బహదూర్పుర పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని అగ్నిమాపక సిబ్బంది మూడు ఫైర్ ఇంజెన్లతో మంటలను అదుపులోకి తెచ్చారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చే లోపే గోదాం లోని స్క్రాప్ సామగ్రి పూర్తిగా దగ్ధమయింది. ఓ జీపు, ఓ కారు పూర్తిగా బూడిద అయ్యాయి. ఈ ఘటనలో కామాటిపుర పోలీసులు, బహదూర్పుర పోలీసులు, డిఆర్ఎఫ్ బృందాలు మరియు అగ్నిమాపక దళ సిబ్బంది పాల్గోన్నారు. కామాటిపుర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## శేరిలింగంపల్లి బస్తీ దవాఖాన పరిశీలించిన మాజీ మంత్రి హరీష్ రావు

హైదరాబాద్ అక్టోబరు 21, భారత శక్తి ప్రతినిధి,

మాజీ మంత్రి హరీష్ రావు సోమవారం నాడు శేరిలింగంపల్లి బస్తీ దవాఖానను పరిశీలించారు. దవాఖానలో మందులు, పేషంట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు.

తరువాత అయన మాట్లాడుతూ కేసిఆర్ ప్రభుత్వం ప్రారంభించిన బస్తీ దవాఖానలు పేదల సుస్తీ నయం చేయడానికి ప్రారంభించారు. పేద ప్రజలకు బస్తీ దవాఖానలు చాలా ఉపయోగపడ్డాయి. నగరంలో 4500 బస్తీ దవాఖానలు కెసిఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడ్డాక బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టింది. గత ఆరు నెలలుగా బస్తీ దవాఖాన ఉద్యోగులకు జీతాలు ఇవ్వట్లేదు. రేవంత్ రెడ్డి ఏమో ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు ఇస్తున్నాం అంటున్నారని అన్నారు.బి12 , హార్ట్ సంబంధిత లాంటి టెస్టులు,50 రకాల మందులు అందుబాటులో లేవు. కొడంగల్ లో 108 సరైన సమయంలో రాక గుండె పోటుతో వ్యక్తి చనిపోయాడు.

# మరో ఉప ఎన్నికల వేడి

హైదరాబాద్, అక్టోబరు 21, భారత శక్తి ప్రతినిధి,

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వేడి రాజుకుంది. కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో దానం నాగేందర్ పేరు చేరడం రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన దానం నాగేందర్ అనర్హత వేటుపై విచారణ జరుగుతుండగా,, ఈ నిర్ణయం కొత్త వివాదాలకు తెరలేపింది. ఇది ఖైరతాబాద్‌లో మరో ఉప ఎన్నికకు సంకేతమా? అనే చర్చ మె?దలైంది. హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి నవంబర్ 11న ఉప ఎన్నిక జరగనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే అన్ని పార్టీలు అభ్యర్థులను ప్రకటించగా.. నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తున్నారు. అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతలు గడగడపకు వెళుతూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తమ స్టార్ క్యాంపెయినర్ల జాబితాను విడుదల చేసింది. పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ 40 మంది అగ్ర నాయకులతో కూడిన ఈ జాబితాను విడుదల చేశారు. ఈ జాబితాలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా మంత్రులు ఉ న్నారు. సీనియర్ నేతలైన జానారెడ్డి, రేణుకా చౌదరి, సంపత్ కుమార్, రాములు నాయక్, అంజన్ కుమార్ యాదవ్, సీఎన్ రెడ్డి, వీ. హన్మంతరావు, అజారుద్దీన్, విజయశాంతి, బాబా ఫసీయద్దీన్ వంటి ప్రముఖులకు కూడా ప్రచార బాధ్యతలు అప్పగించారు. ఈ బృందం జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేయనుంది. అయితే ఈ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో ఒక పేరు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. దానం నాగేందర్ పేరును కూడా కాంగ్రెస్ పార్టీ తమ స్టార్ క్యాంపెయినర్‌గా నియమించడం చర్చనీయాశంగా మారింది. దానం నాగేందర్ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచి.. పార్టీ ఫిరాయించి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ తర్వాత పార్లమెంట్ ఎన్నికల్లోనూ సికింద్రాబాద్ నుంచి హస్తం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అయితే పార్టీ ఫిరాయింపులపై సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు స్పీకర్ ఇప్పటికే దానం నాగేందర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హతపై విచారణ చేపట్టారు. బీఆర్ఎస్ ఈ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేస్తోంది. తాజాగా దానం నాగేందర్ పేరును స్టార్ క్యాంపెయినర్‌గా చేర్చడం ద్వారా 'ఫిరాయింపుల వివాదం' మరోసారి తెరపైకి వచ్చింది. ఈ నిర్ణయం ద్వారా దానం నాగేందర్ అనర్హత వేటుకు గురైతే.. ఖైరతాబాద్ నియోజకవర్గానికి మరో ఉప ఎన్నికకు కూడా కాంగ్రెస్ సిద్ధమేనని పరోక్షంగా హింట్ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఈ ఉప ఎన్నిక ప్రచారంలో దానం నాగేందర్ పాత్ర.. ఫిరాయింపుల అంశాన్ని మరింత వేడెక్కించే అవకాశం ఉంది

# కవిత గేమ్ ప్లాన్ ...

హైదరాబాద్, అక్టోబరు 21, భారత శక్తి ప్రతినిధి,



బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్ని పార్టీలు రోడ్ల మీదికి వచ్చాయి. తెలంగాణ మొత్తాన్ని శనివారం బందుపెట్టాయి. పెట్రోల్ బంకులు ఓపెన్ చేసిన సరే రాజకీయ పార్టీలు ఊరుకోలేదు. రాళ్లతో, కర్రలతో దాడులు చేశాయి. కాంగ్రెస్ నుంచి మొదలు పెడితే కమ్యూనిస్టుల వరకు అందరు నాయకులు రోడ్లమీదకి వచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. గులాబీ పార్టీ, కాంగ్రెస్, కమలం పార్టీ నాయకులు కొన్ని ప్రాంతాలలో పోటాపోటీగా నినాదాలు చేసుకున్నారు. పరస్పరం కొట్టుకున్నారు. బీసీ బంద్ కార్యక్రమాన్ని తమ రాజకీయ ఉనికి కోసం ఉపయోగించుకున్నారు. ఊరందరిది ఒక దారి అయితే.. తనది మరొక దారి అన్నట్టుగా.. బీసీ బంద్ కార్యక్రమంలో జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవిత సరి కొత్త స్కెచ్ అమలు చేశారు. బీసీ బందులో జాగృతి కార్యకర్తలు విస్తృతంగా పాల్గొన్నారు. కేంద్రానికి, రాష్ట్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. కొన్ని ప్రాంతాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మలను దహనం కూడా చేశారు. జాగృతి ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమంలో కవిత వేసిన మాస్టర్ ప్లాన్ వర్కౌట్ అయింది. ఎందుకంటే ఆ ఆందోళనలలో కల్వకుంట్ల కవిత పెద్ద కుమారుడు ఆదిత్య రావు పాల్గొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. వాస్తవానికి కల్వకుంట్ల కవిత తన రాజకీయ ప్రయాణాన్ని స్పష్టం చేయకముందే కొడుకును రంగంలోకి దించడం విశేషం. ఆదిత్య రావు విదేశాలలో చదువుకున్నాడు. ఇటీవల ఇండియాకు వచ్చాడు. ఆమధ్య కల్వకుంట్ల కవిత జైలుకు వెళ్ళినప్పుడు కుటుంబానికి అండగా ఉన్నాడు. పలుమార్లు ఢిల్లీకి వెళ్లి తల్లిని పరామర్శించి వచ్చాడు. ఇప్పుడు ఏకంగా తల్లికి తోడుగా రోడ్డుమీదికి వచ్చాడు. తల్లి రాజకీయ పార్టీని ఏర్పాటు చేయకపోయినప్పటికీ.. తన వంతు బాధ్యతగా జాగృతి సంస్థ తరపున ఆందోళనలో పాల్గొన్నాడు. వాస్తవానికి జాగృతి కొంతకాలంగా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది. పూలే విగ్రహాన్ని అసెంబ్లీ లేదా సచివాలయంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తోంది.

# క్లౌడ్ స్టోరేజ్ సేఫ్టీ ఎంత

హైదరాబాద్, అక్టోబరు 21, భారత శక్తి ప్రతినిధి,

నేటి డిజిటల్ యుగంలో, ప్రతి ఒక్కరికీ ఫోటోలు, వీడియోలు, డాక్యుమెంట్లు, యాప్ డేటా పుష్కలంగా ఉంటాయి. అయితే, ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లలో పరిమిత స్టోరేజ్ కారణంగా.. ప్రతిదీ ఒకే చోట నిల్వ చేయడం అసాధ్యం. క్లౌడ్ స్టోరేజ్ ఆధునిక, సురక్షితమైన పరిష్కారంగా ఉద్భవించింది. క్లౌడ్ స్టోరేజ్ అంటే మీ డిజిటల్ ఫైల్‌లను ఇంటర్నెట్ ద్వారా రిమోట్ సర్వర్‌లో నిల్వ చేయడం. దీని అర్థం మీ ఫోటోలు, వీడియోలు మీ ఫోన్ లేదా కంప్యూటర్‌లో కాకుండా కంపెనీ డేటా సెంటర్‌లో నిల్వ చేయడం. ఈ డేటా సెంటర్ వేలకొద్దీ శక్తివంతమైన కంప్యూటర్లు, సర్వర్‌లతో రూపొందించడం జరిగింది. ఇవి మీ డేటాను సురక్షితంగా ఉంచుతూ 24 గంటలూ పనిచేస్తాయి. మీరు గూగల్ డ్రైవ్, ఐక్లౌడ్, డ్రాప్ బాక్స్ వంటి క్లౌడ్ సేవను ఉపయోగించినప్పుడు, మీ ఫైల్ ఇంటర్నెట్ ద్వారా ఆ కంపెనీ సర్వర్‌లకు వెళుతుంది. అక్కడ, ఫైల్ చిన్న డేటా బ్లాక్‌లుగా విభజించబడి బహుళ సర్వర్‌లలో నిల్వ చేయడం జరుగుతుంది. ఒక సర్వర్ సాంకేతిక వైఫల్యాన్ని ఎదుర్కొంటే, మీ డేటాను మరొక సర్వర్ నుండి సులభంగా తిరిగి పొందగలిగేలా ఇది పని చేస్తుంది. దీనిని డేటా రిడెండెన్సీ అంటారు. తరువాత, మీరు అదే ఫైల్‌ను మళ్ళీ తెరిచినప్పుడు, సిస్టమ్ ఈ డేటా బ్లాక్‌లన్నింటినీ కలిపి మీకు పూర్తి ఫైల్‌ను చూపుతుంది. ఈ మొత్తం ప్రక్రియకు కొన్ని సెకన్లు పడుతుంది. మీ ఫైల్ అక్కడే ఉన్నట్లు, క్లౌడ్‌లో సురక్షితంగా ఉన్నట్లు మీకు అనిపిస్తుంది. క్లౌడ్ కంపెనీలు తమ సర్వర్లలో నిల్వ చేసిన డేటాను ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీని ఉపయోగించి రక్షిస్తాయి. దీని అర్థం మీ ఫైల్‌లు కోడెడ్ రూపంలో నిల్వ చేయడం జరుగుతుంది. వీటిని తెలియని వారు చదవలేరు. యాక్సెస్ చేయలేరు. లాగిన్ ఆధారాలు, యాక్సెస్ అనుమతులు ఉన్న వినియోగదారులు మాత్రమే ఫైల్‌లను తెరవగలరు. అదనంగా, కంపెనీలు బహుళ-పొర భద్రత, ఫైర్‌వాల్‌లు, సాధారణ బ్యాకప్ వ్యవస్థలను ఉపయోగించి డేటా హ్యాకింగ్ లేదా నష్టం నుండి రక్షించినట్లు నిర్ధారించుకుంటాయి. వేగవంతమైన, నమ్మదగిన సేవలను అందించడానికి క్లౌడ్ సర్వీస్ ప్రొవైడర్లు ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలో తమ డేటా సెంటర్లను నిర్మించారు. ఉదాహరణకు, గూగుల్ అమెరికా, సింగపూర్, ఐర్లాండ్, భారతదేశం వంటి దేశాలలో డేటా సెంటర్లను కలిగి ఉంది. అదేవిధంగా, అమెజాన్, మైక్రోసాఫ్ట్ కూడా వారి స్వంత విస్తారమైన సర్వర్ నెట్‌వర్క్‌లను



కలిగి ఉన్నాయి. ఇవి 24 గంటలూ డేటాను నిల్వ చేసి నిర్వహిస్తాయి. క్లౌడ్ స్టోరేజ్ అతిపెద్ద ప్రయోజనం ఏమిటంటే మీరు మీ పరికరంలో డేటా స్టోరేజ్ ఖాళీ చేయవలసిన అవసరం లేదు. మీరు మీ ఫైల్‌లను ఎక్కడి నుండైనా యాక్సెస్ చేయవచ్చు. మీరు మీ ఫోన్‌ను పోగొట్టుకున్నా లేదా మీ ల్యాప్‌టాప్ క్రాష్ అయినా, మీ డేటా ఇంటర్నెట్‌లో

# ఏపీ సీఫుడ్ పరిశ్రమ నెట్ వర్కింగ్ కు సహకారం అందించండి

## ఆక్వా ఉత్పత్తుల నాణ్యత పెంపుదలకు కలిసి పనిచేయండి

## సీఫుడ్ ఇండస్ట్రీ ఆస్ట్రేలియా ప్రతినిధులతో మంత్రి లోకేష్ భేటీ

ఆస్ట్రేలియా (సిడ్నీ): సీఫుడ్ ఇండస్ట్రీ ఆస్ట్రేలియా (ఎస్ఐఏ) ప్రతినిధులు, ఆ సంస్థ సీఈవో వెరోనికా పాపకోస్టా, ఎస్ఐఏ ఎంగేజ్ మెంట్ మేనేజర్ జాస్మిన్ కెల్లేలతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సిడ్నీ సమీపాన పారమట్టాలో భేటీ అయ్యారు. సీ ఫుడ్ ఇండస్ట్రీ ఆస్ట్రేలియా (ఎస్ఐఏ) సీఈవో వెరోనికా పాపకోస్టా మాట్లాడుతూ... 2017 నుండి ప్రారంభమైన ఎస్ఐఏ లో ఆస్ట్రేలియాలోని వైల్డ్ క్యాచ్, ఆక్వాకల్చర్, సీఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు చెందిన 30వేలకు పైగా వ్యాపారులు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. తమ సంస్థ ప్రతి ఏటా ఆస్ట్రేలియా ఆర్థిక వ్యవస్థకు ఎయుడి 3.5 బిలియన్ విలువైన వాటాను అందిస్తోందని చెప్పారు. బయో సెక్యూరిటీ, ఎగుమతి పనితీరును మెరుగుపరచేందుకు ప్రభుత్వ, పరిశోధనా సంస్థలతో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... సముద్ర ఉత్పత్తుల ఎగుమతిలో ఆంధ్రప్రదేశ్ భారత్ లో అగ్రగామిగా ఉంది. దేశం మొత్తమ్మీద ఆక్వా ఉత్పత్తుల ఎగుమతిలో ఏపీ 60శాతానికి పైగా వాటా కలిగి ఉంది, 2024-25లో వీ7.4 బిలియన్ డాలర్ల (రూ.66 వేలకోట్లు) విలువైన 16.98 మిలియన్ టన్నుల ఆక్వా ఉత్పత్తులు ఏపీ నుంచి విదేశాలకు ఎగుమతి అయ్యాయి. ఆస్ట్రేలియా, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కొనుగోలుదారులతో ఆంధ్రప్రదేశ్ సముద్ర ఉత్పత్తుల ఎగుమతిదారులను అనుసంధానించేందుకు ట్రేడ్ మిషన్లు, నెట్‌వర్కింగ్ కార్యక్రమాలను చేపట్టండి. భారత సముద్ర ఉత్పత్తుల మార్కెట్ విస్తరణ కోసం ఆంధ్రప్రదేశ్ ఆక్వా పరిశ్రమదారులు, ఆస్ట్రేలియా దిగుమతి దారుల మధ్య భాగస్వామ్యాలను సులభతరం చేయండి. ఆక్వా ఉత్పత్తుల నాణ్యత, నిల్వ కాలాన్ని పెంచేందుకు



ప్రాసెసింగ్, కోల్డ్ చైన్ మేనేజ్ మెంట్, ప్యాకేజింగ్ రంగాల్లో ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాలను పరిచయం చేయండి. పర్యావరణ ప్రభావాన్ని తగ్గిస్తూ ఉత్పాదకతను పెంచేందుకు ఆంధ్రప్రదేశ్‌లో స్థిరమైన ఆక్వా కల్చర్, మత్స్య సంపద నిర్వహణకు ఏపీ ఆక్వా పరిశ్రమదారులతో కలిసి నైపుణ్యాన్ని పంచుకోండి. ఆంధ్రప్రదేశ్ సీఫుడ్ వంటకాలను ప్రోత్సహించి, కలినరీ టూరిజంను ఆకర్షించేందుకు సంయుక్త కార్యక్రమాలు చేపట్టండి. సముద్ర మట్టాల పెరుగుదల, తీవ్రమైన వాతావరణ మార్పుల ప్రభావాలను ఎదుర్కొనేలా ఆంధ్రప్రదేశ్ సీఫుడ్ పరిశ్రమలో నిరోధకశక్తిని పెంచే ప్రాజెక్టులపై కలిసి పనిచేయాలని మంత్రి లోకేష్ కోరారు.

# హైదరాబాద్‌లో మారుతున్న ఐటీ స్వరూపం

హైదరాబాద్, అక్టోబరు 21, భారత శక్తి ప్రతినిధి,

హైదరాబాద్‌లోని ఐటీ రంగంలో స్వర్ణయుగం ముగిసి, ఒత్తిడి పెరిగింది. ప్రపంచ ఆర్థిక పరిస్థితులు, కృత్రిమ మేధస్సు రాకతో ఉద్యోగాల తొలగింపులు, కొత్త నియామకాల లేమి ఏర్పడ్డాయి. టీసీఎస్, గూగుల్ వంటి దిగ్గజ సంస్థలు కూడా ఖర్చులను తగ్గించుకోవడానికి.. ఏఐ లో పెట్టుబడులు పెంచడానికి ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఈ పరిస్థితిలో నిరంతరం నైపుణ్యాలను మెరుగుపరుచుకోనిదే ఉద్యోగ భద్రత కష్టమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొన్ని సంవత్సరాల క్రితం వరకు.. హైదరాబాద్ నగరంలోని ఐటీ ఉద్యోగుల జీవితం ఒక సుస్థిర స్వర్ణయుగంలా ఉండేది. వారానికి ఐదు రోజులు మాత్రమే పని.. భారీ వేతనాలు.. తరచూ బోనస్‌లు, వేతన పెరుగుదల వంటి అద్భుత అవకాశాలు ఉండేవి. కంపెనీలు మారితే చాలు, జీతాలు ఆకాశాన్ని తాకేవి. వివాహ సంబంధాల కోసం ఐటీ ఉద్యోగుల వెనుక క్యూ కట్టేవారు. కానీ.. ప్రస్తుతం ఆ పరిస్థితి పూర్తిగా తలకిందులైంది. మారుతున్న ఆర్థిక పరిస్థితులు , సాంకేతిక సేవలకు తగ్గిన గిరాకీ కారణంగా, హైదరాబాద్ ఐటీ పరిశ్రమ కూడా తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. గత మూడు సంవత్సరాలుగా



ఉద్యోగాల తొలగింపులు, కొత్త నియామకాల లేమి వంటి సవాళ్లు ఉద్యోగులలో భయాన్ని పెంచుతున్నాయి. కోర్ ఇంజనీరింగ్ విభాగాలలో డిమాండ్ తగ్గడంతో.. బీటెక్ పూర్తిచేసిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో సాఫ్ట్‌వేర్ రంగం వైపు మళ్లుతున్నారు. నైపుణ్యాలు లేకపోయినా, కోర్సులు చదివే వారి సంఖ్య పెరుగుతున్నా.. అందుకు తగ్గ ఉద్యోగాలు మార్కెట్‌లో లేకపోవడంతో హైదరాబాద్‌లో నిరుద్యోగం పెరిగి, యువతలో నిరాశ ఆవహిస్తోంది. సాంప్రదాయకంగా హైదరాబాద్ స్థిరమైన ఉద్యోగాలకు కేంద్రంగా ఉండేది. కానీ.. ప్రస్తుత అనిశ్చిత వాతావరణం ఉద్యోగుల భద్రతను ప్రశ్నిస్తుందనే చెప్పాలి. ఎంతో మంది బిక్కుబిక్కుబంటూ ఉద్యోగాలు చేస్తున్నారు. ఐటీ ఉద్యోగుల భవిష్యత్తుకు పెద్ద సవాలుగా కృత్రిమ మేధస్సు మారుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. ఏఐ రాకతో, మానవ శ్రమతో చేసే పనులు ఆటోమేషన్‌కు గురవుతున్నాయి. దీనివల్ల నైపుణ్యం లేనివారు.. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా తమను తాము అప్ డేట్ చేసుకోని ఎంతటి అనుభవం ఉన్న ఉద్యోగి అయినా ఉద్యోగం కోల్పోయే ప్రమాదం ఏర్పడుతోంది. దేశంలోని అతిపెద్ద సాంకేతిక సంస్థల్లో ఒకటైన టీసీఎస్ సైతం, ఆటోమేషన్ యుగానికి మారలేని ఉద్యోగులను వెనక్కి పంపిస్తోంది. ప్రపంచ దిగ్గజ సంస్థలు అయిన గూగుల్ వంటివి కూడా ఖర్చులు తగ్గించుకోవడానికి ఉద్యోగులను తొలగించడం అనేది, తమ పెట్టుబడులను కృత్రిమ మేధస్సు వంటి అత్యంత కీలకంగా భావించే రంగాలకు తరలించడానికి చేపట్టిన వ్యూహాత్మక పునర్నిర్మాణంగా చెప్పుకోవచ్చు. డేటా విశ్లేషణ, పాత ప్లాట్‌ఫామ్ డిజైన్ వంటి సాంప్రదాయ ఉద్యోగాలు వేగంగా ఆటోమేషన్ అవుతున్నాయి. కాబట్టి.. ప్రస్తుతం ఉద్యోగులు నిరంతరం నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాల్సిన ఆవశ్యకత చాలా ఎక్కువగా ఉందని నిపుణులు చెబుతున్నారు.

# ట్రంప్ కు వ్యతిరేకంగా ఆగ్రహజ్వాలలు

## సంస్కరణల పేరుతో సంక్షోభంలోకి..

వాషింగ్టన్ అక్టోబరు 21, భారత శక్తి ప్రతినిధి,

అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపటి పది నెలలు కావస్తోంది. ట్రంప్ 2.0 పాలనలో తీసుకుంటున్న నిర్ణయాలన్నీ వివాదాస్పదమవుతున్నాయి. అమెరికా ఫస్ట్.. గ్రేట్ అమెరికా మేక్ ఎగైన్ నినాదాలతో అధికారంలోకి వచ్చిన ట్రంప్.. వాటిని సాకారం చేసేందుకు తన పరిధి మించి నిర్ణయాలు




తీసుకుంటున్నారు. దీంతో ఇటు అమెరికన్లు.. అటు ప్రపంచ దేశాలు ఇబ్బంది పడుతున్నాయి. దేశ రాజకీయ దిశను ఒక్కసారిగా మార్చుతున్నాయి. ప్రధానంగా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ల వరద, పరిపాలనా సంస్కరణల పేరిట జరుగుతున్న భారీ ఉద్యోగాల తొలగింపులు, వలస విధానాల్లో కఠిన మార్పులు ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని రగిలించాయి. ఈ నేపథ్యంలో ట్రంప్‌పై అమెరికాలోనే తిరుగుబాటు మొదలైంది. అక్టోబర్ 18న దేశవ్యాప్తంగా 'నో కింగ్స్' పేరుతో జరిగిన భారీ నిరసనలు, అమెరికా ప్రజాస్వామ్యంలో ప్రజల అసహనానికి ప్రతిబింబంగా నిలిచాయి. 50 రాష్ట్రాల్లో సుమారు 2,500 ప్రదేశాల్లో జరిగిన ఈ ఆందోళనల్లో విస్తార ప్రజాభాగస్వామ్యం కనిపించింది. ట్రంప్ నిర్వహిస్తున్న పరిపాలన పునర్వ్యవస్థీకరణలో సామాజిక, లైంగిక, వలస అంశాలు ప్రధానాస్థానంలో నిలిచాయి. ట్రాన్స్ జెండర్ రక్షణల సడలింపులు, పౌరసత్వ నియమాల కొత్త ముసాయిదాలు, వలసదారుల సోదాలు దేశవ్యాప్తంగా చర్చకు దారి తీశాయి. ఎలాన్ మస్క్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'డోజ్' కమిటీ చర్యల ఫలితంగానే వేలాది ప్రభుత్వ ఉద్యోగులు తొలగించబడ్డారని మీడియా వర్గాలు చెబుతున్నాయి. ఇలాంటి పరిణామాలు సామాజిక ఆందోళనలకు కారణమవగా, నిరసనకారులను అడ్డుకునేందుకు జాతీయ బలగాలను రాష్ట్రాల్లో మోహరించడం విమర్శలకు దారితీసింది. ఇది ట్రంప్ నియంత్రణశైలిని 'నిరంకుశ పాలన'గా పేర్కొనడానికి నిరసనకారులకు మరింత బలం ఇచ్చింది. జూన్ నెలలో వాషింగ్టన్‌లో జరిగిన సైనిక పరేడ్ నేపథ్యంతో ట్రంప్ విధానాలకు వ్యతిరేక నిరసనలు మరింత పెరిగాయి. లక్షలాది మంది రోడ్లపైకి వచ్చి 'ప్రజాస్వామ్యంలో రాజులు లేరు' అనే నినాదంతో గళమెత్తారు. సెనెట్ నేత చక్ షూమర్, కాంగ్రెస్ సభ్యుడు బెర్నీ సాండెర్స్‌లతోపాటు పలువురు రాజకీయనాయకులు, కార్యకర్తలు ఆందోళనల్లో పాల్గొన్నారు. ఈ ఉద్యమం కేవలం పార్టీ పరిమితికి మించి, ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాటంగా మారింది. ఇదిలా ఉంటే మూడు వారాలుగా ప్రభుత్వ షట్‌డౌన్ కొనసాగుతోంది. అనేక శాఖలు మూతపడడం, లక్షలమంది ఉద్యోగులు జీతాలు లేక ఇబ్బందులు పడటం దేశవ్యాప్తంగా అసహనాన్ని పెంచింది. పరిపాలన స్థబ్దతను ప్రజలు ట్రంప్ విధానాల నేరుగా ఫలితమని భావిస్తున్నారు. ఇదే అసంతృప్తి 'నో కింగ్స్' నిరసనలను మరింత వ్యాప్తి చేయడానికి దోహదమైంది. వైట్ హౌస్ ఎన్నడూ లేని విధంగా రక్షణాత్మక వైఖరిని అవలంబిస్తోంది. రిపబ్లికన్ మద్దతుదారులు నిరసనకారులను 'అమెరికా వ్యతిరేక వర్గాలు'గా అభివర్ణిస్తుండగా, అధ్యక్షుడు ట్రంప్ మాత్రం నేను రాజును కాదు, ఎన్నికైన నాయకుణ్ని మాత్రమే' అని వ్యాఖ్యానించారు. అయితే ఈ వ్యాఖ్య నిరసనలను ఆపలేకపోయింది. పలురాష్ట్ర గవర్నర్లు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ జాతీయ బలగాలను సిద్ధంగా ఉంచారు. నిరసనకారుల పంచిన ఆన్‌లైన్ పత్రికలలో, అమెరికా రాజ్యాంగ విలువలను కాపాడటం తమ ఉద్దేశమని వారు స్పష్టం చేశారు. ప్రస్తుతం అమెరికా 'ప్రజాస్వామ్యం వర్సెస్ వ్యక్తి ఆధిపత్యం' అనే చర్చలో చిక్కుకుపోయినదని విశ్లేషకులు చెబుతున్నారు. ట్రంప్ సంస్కరణలు ఎక్కువగా వ్యక్తిస్వేచ్ఛల ఖాతాలో భారం పెడుతున్నాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

'నో కింగ్స్' ఉద్యమం తాత్కాలిక నిరసనకాక, ప్రజా స్వరాన్ని మళ్లీ ముందుకు తీసుకొచ్చే ప్రయత్నంగా కనిపిస్తోంది.

# బీసీ ఉద్యమానికి అండగా...

## వ్యూహం రచిస్తున్న బీఆర్ఎస్

హైదరాబాద్, అక్టోబరు 21, భారత శక్తి ప్రతినిధి,

తెలంగాణ రాజకీయాల్లో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)కు ప్రత్యేక స్థానం ఉంది. ఎందుకంటే.. ఆ పార్టీ ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఆవిర్భవించిన పార్టీ. అయితే.. అప్పటి పేరు తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్). ఇప్పుడది బీఆర్ఎస్. స్వరాష్ట్ర సాధన కోసం పార్టీ ప్రజలను ముందుండి నడిపించింది. చివరకు ప్రజల కలలు నెరవేరి స్వరాష్ట్ర కల సాకారమైంది. ఆ పార్టీ అధికార పగ్గాలు చేపట్టి అప్రతిహతంగా పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించింది.అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయి.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కొన్నా ళ్ల ఆటుపోట్లు ఎదుర్కొన్న గులాబీ శ్రేణు లు తాజాగా బీసీ కోటా ఉద్యమం తెరమీదకు వచ్చిన తర్వాత మళ్లీ పుంజుకునే ప్రయత్నాలు చేస్తున్నది. బీసీలు 42 శాతం రిజర్వేషన్ కోసం చేస్తున్న ఉద్యమంలో ముఖ్యభూమిక పోషించి వచ్చే ఎన్నికల్లో విజ యానికి బాటలు వేసుకునేందుకు ప్రణాళికలు రచిస్తున్నది.రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రైతులు, విద్యార్థుల సమస్యలు, కోల్పోతున్న నదీ జలాల హక్కుల వైఫల్యాలను తిరిగి ప్రజలకు వివరించాలని, తద్వారా మళ్లీ ప్రజల మద్దతు కూడగట్టే దిశగా అడుగులు వేస్తున్నది. కేవలం ఎన్నికల రాజకీయాలకే పరిమితం కాకుండా ఉద్యమాల రూపంలో తిరిగి ప్రజల్లోకి వెళ్లేలా కార్యాచరణను రూపొందిస్తుంది. తద్వారా పార్టీ కేడర్‌లో కొత్త ఉ త్సాహాన్ని నింపాలని చూస్తున్నది.నాడు ప్రత్యేక తెలంగాణ ఉద్యమం నాటి టీఆర్ఎస్ (ప్రసుతం బీఆర్ఎస్) ఆవిర్భావానికి కారణమైంది. ప్రజల ఆశ లు, ఆత్మగౌరవం, స్వపరిపాలన అనే నినాదాలతో ప్రారంభమైన ఆ ఉద్యమం ఒక పార్టీని మాత్రమే కాకుండా, ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది. ఇప్పుడు అదే బీఆర్ఎస్ అధికారానికి దూరమైనా, ప్రజాఉద్యమాల ద్వారా మళ్లీ ప్రజల నాడిని తాకే ప్రయత్నం చేస్తోంది. దానికి బీసీ ఉద్య మం వేదిక కానున్నది. బీసీ ఉద్యమం తెలంగాణ రాజకీయాల్లో కొత్త చైతన్యాన్ని తీసుకొస్తున్నది.రిజర్వేషన్, ప్రాతినిధ్యం, కుల గణన వంటి అంశాలపై బీసీ వర్గాల్లో పెరుగుతున్న అసంతృప్తి ఒక కొత్త సామాజిక శక్తిగా రూపుదిద్దుకుంటోంది. ఈ పరిణామాలను సానుకూల దిశగా మల్చుచకునే అవకాశం ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ వచ్చింది. గతంలో ఉద్యమాలను ముందుండి నడిపించిన అనుభవం బీఆర్ఎస్ పార్టీకి



ఒక మార్గదర్శకంలా ఉపయోగపడుతుంది. నాడు తెలంగాణ కోసం చేసిన పోరాటం ద్వారా రాష్ట్ర ప్రజలను బీఆర్ఎస్ ఏకం చేసింది. ఇప్పుడు బీసీల హక్కుల కోసం ఉద్యమం కూడా అదే వైఖరిని అవలంబించనున్నది.సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం కోటా అమలు చేస్తామని 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అధికారం చేపట్టాక బీసీ కోటా అమలుకు బిల్లు చేసింది. ఆ చట్ట సవరణ చేయడంలో బీజేపీ నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నది. కోటా అంశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని బీసీలు భావిస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం ఇటీవల చేపట్టిన కులగణనలో గందరగోళం, నిబంధనల అమలులో తడబాటు, రాజకీయ ప్రాతినిధ్యంలో నిర్లక్ష్యం.. బీసీ వర్గాల్లో తీవ్రమైన అసంతృప్తి వచ్చింది.ఆ రెండు పార్టీలకు ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను బీఆర్ఎస్ వ్యూహాత్మకంగా తనకు అనుకూలంగా మార్చుకుంటున్నది. మళ్లీ రాజకీయంగా పుంజుకునేందుకు ప్రయత్నిస్తున్నది. ప్రతిపక్షాల వైఫల్యాన్ని పరిగణనలోకి తీసుకుని బీసీ వర్గాల అసంతృప్తిని మద్దతుగా మార్చడం, ప్రజా సమస్యలను తన ప్రత్యేక గుర్తింపుగా ప్రజల ముందుకు తీసుకురావడమే ప్రధాన వ్యూహంగా అడుగులు వేస్తుందిస్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సఫలం కాలేదనే అభిప్రాయం ప్రజానీకంలో ఉంది. ఈ అభిప్రాయం బీఆర్ఎస్‌కు అనుకూలంగా మారుతున్నది. రాష్ట్రాన్ని పదేళ్ల పాలించిన బీఆర్ఎస్ బీసీ రిజర్వేషన్ల అమలుకు పలు ప్రయత్నాలు చేసింది. ఆ దిశగా కేంద్ర ప్రభుత్వంతో కూడా సంప్రదింపులు జరిపింది. తర్వాత పరిణామాల్లో కోటా అమలు పెండింగ్‌లో పడింది. ఆ పార్టీ మొదటి నుంచీ బీసీలకు ప్రాధాన్యమిస్తూ వస్తున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక ప్రాతినిధ్యం కల్పించడం, బీసీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం వంటి నిర్ణయాలు బీసీల్లో ఆ పార్టీకి విశ్వసనీయతను పెంచాయి.బీసీ రిజర్వేషన్ల అంశం తెరపైకి వచ్చాక రాష్ట్రంలో మరోసారి రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. కులగణన, రిజర్వేషన్ పరిమితులు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై అసంతృప్తి నేపథ్యంలో బీసీ సమాజం తిరిగి బీఆర్ఎస్ వైపు చూడే అవకాశాలు పెరుగుతున్నాయి. రాష్ట్రప్రభుత్వ వైఫల్యాలను బీఆర్ఎస్ కొత్త ఆయుధాలుగా మార్చుకునే సూచనలు కనిపిస్తున్నాయి.గతంలో బీసీలకు ప్రత్యేక గుర్తింపు, పథకాలు, రాజకీయ అవకాశాలు ఇచ్చిన పార్టీగా బీఆర్ఎస్ తన బలాన్ని మళ్లీ గుర్తు చేయాలనే యత్నంలో ఉంది. బీసీ ఉద్యమం ఇప్పుడు కేవలం సామాజిక డిమాండ్ మాత్రమే కాకుండా బీఆర్ఎస్ రాజకీయ పునరుద్ధరణకు దారితీయగల అవకాశంగా మారింది. ఈ అవకాశాన్ని సరిగ్గా వినియోగించుకుంటే బీఆర్ఎస్‌కు పూర్వ వైభవం వస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారుతెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ ప్రస్తుతం ఒక స్పష్టమైన వ్యూహాన్ని ప్రదర్శిస్తున్నది. రాష్ట్ర మళ్లీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నది. కేవలం ఎన్నికల సమయం మాత్రమే కాకుండా ప్రజా సమస్యలను పట్టించుకుని, పరిష్కారానికి గళమెత్తడం, సామాజిక ఉద్యమాలను పార్టీ బలంగా మార్చుకునే దిశగా అడుగులు వేస్తున్నది. ప్రజల ఆవేదనను సానుకూలంగా మార్చుకుంటూ మళ్లీ ప్రజల మద్దతు పొందే అవకాశాన్ని పెంచే ప్రయత్నం చేస్తుంది.దీంతోపాటు పాలక పక్షాల వైఖరి, ప్రభుత్వ నిర్లక్ష్యం, అన్ని వర్గాల అసంతృప్తి బీఆర్ఎస్‌కు వ్యూహాత్మకంగా ఉ పయోగపడుతున్నాయి. ప్రజాఉద్యమాల నుంచి వచ్చిన సామాజిక చైతన్యాన్ని తమకు అనుకూలంగా మార్చుకుని, కేడర్‌ను ఉ త్సాహపరిచి మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు గులాబీ శ్రేణులు ఉవ్విళ్లూరుతున్నాయి.

# దీపావళి వెలుగుల వెనుక చీకట్లు

హైదరాబాద్, అక్టోబరు 21, భారత శక్తి ప్రతినిధి,

దీపావళి పండుగ సందర్భంగా టపాసుల వల్ల జరిగిన ప్రమాదాలు హైదరాబాద్ నగరంలో విషాదాన్ని నింపాయి. పండుగ రోజున చిన్నా పెద్దా తేడా లేకుండా ఆనందంగా క్రాకర్స్ కాల్చినా.. వాటి నుంచి వెలువడిన నిప్పు రవ్వలు, పేలుడు శకలాలు తగిలి చాలా మంది కంటి చూపు ప్రమాదంలో పడింది. దీని కారణంగా నగరంలోని ప్రముఖ సరోజినీ దేవి కంటి ఆసుపత్రికి బాధితులు భారీగా క్యూ కట్టారు.దీపావళి రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు ఒక్క సరోజినీ కంటి ఆసుపత్రిలోనే దాదాపు 47 మంది బాధితులు చికిత్స కోసం చేరారు. ఈ దురదృష్టకర ఘటనల్లో గాయపడిన వారిలో 18 మంది చిన్నారులు ఉండటం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ఆసుపత్రిలో చేరిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని.. వారికి చూపు పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉందని వైద్యులు తెలిపారు. నగరంలో పలుచోట్ల టపాసులు చేతిలోనే పేలడం, కళ్లలో ముక్కలు పడడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి.ప్రస్తుత బాధితులకు తగిన చికిత్స అందిస్తున్నామని, ప్రతి సంవత్సరం ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్న నేపథ్యంలో అదనంగా ఎన్ని కేసులు వచ్చినా చికిత్స అందించడానికి పూర్తి సన్నాహాలు చేశామని డాక్టర్లు వెల్లడించారు. సరోజినీ ఆసుపత్రి కాకుండా.. గాయపడిన మరికొందరు బాధితులు చికిత్స కోసం నగరంలోని పలు ప్రైవేటు కంటి ఆసుపత్రులను కూడా ఆశ్రయిస్తున్నారు.

టపాసుల కారణంగా జరిగే గాయాల్లో కంటి చూపు కోల్పోవడం అత్యంత ప్రమాదకరమైన అంశం కాబట్టి ప్రజలు బాణసంచా కాల్చేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని అధికారులు, వైద్యులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా, రక్షణ కళ్లద్దాలు ధరించడం, టపాసులు కాల్చేటప్పుడు పిల్లలను పెద్దల పర్యవేక్షణలో మాత్రమే ఉంచడం వంటి నివారణ చర్యలు పాటించాలని వారు విజ్ఞప్తి చేశారు. క్రాకర్స్ పేల్చే సమయంలో నీటికి కూడా అందుబాటులో ఉంచుకోవాలని సూచిస్తున్నారు. ఏ మాత్రం ఏమరపాటుగా ఉన్నా ప్రమాదం జరిగే అవకాసం ఉంటుందని చెబుతున్నారు. అజాగ్రత్త కారణంగా ఆనందాన్ని పంచుకోవాల్సిన పండుగ రోజున ఇటువంటి ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని సూచించారు.

# ట్రెండ్ సెట్ చేస్తున్న ప్రభుత్వ బడి

హైదరాబాద్, అక్టోబరు 21, భారత శక్తి ప్రతినిధి,

తెలంగాణ రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను పెంచే లక్ష్యంతో రంగారెడ్డి జిల్లా ఆరుట్ల ప్రభుత్వ పాఠశాల రాష్ట్రంలోనే తొలి 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' (టీపీఎస్) గా రూపుదిద్దుకుంటోంది. నర్సరీ నుంచి ఇంటర్ వరకు ఆంగ్ల మాధ్యమంలో బోధన, సెమీ రెసిడెన్షియల్ సౌకర్యాలతో ఈ పాఠశాల అంతర్జాతీయ స్థాయిని తలపిస్తోంది. ప్రైవేట్ పాఠశాలల నుంచి విద్యార్థులు అధిక సంఖ్యలో ఇక్కడ చేరడం విశేషం.తెలంగాణ రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను పెంచాలనే ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనంగా రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలోని ఆరుట్ల ప్రభుత్వ పాఠశాల నిలుస్తోంది. రాష్ట్రంలోనే మొట్టమొదటి ' తెలంగాణ పబ్లిక్ స్కూల్ ' (టీపీఎస్) గా రూపుదిద్దుకుంటున్న ఈ పాఠశాల నర్సరీ నుంచి ఇంటర్ వరకు ఒకే ప్రాంగణంలో పూర్తిస్థాయి ఆంగ్ల మాధ్యమంలో బోధన అందిస్తూ ఇంటర్నేషనల్ స్కూల్‌ను తలపిస్తోంది.ప్రతి మండలంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను టీపీఎస్‌లుగా మార్చాలన్న ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా.. పైలట్ ప్రాజెక్టు కింద రంగారెడ్డి జిల్లాలో ఆరుట్ల, మంచాల పాఠశాలలను. నాగర్‌కర్నూల్ జిల్లాలో వంగూరు, పోల్కమ్‌పల్లి హైస్కూళ్లను ఎంపిక చేశారు. ఆరుట్ల పాఠశాల అభివృద్ధికి సోషల్ డెమోక్రటిక్ ఫోరమ్ (ఎస్‌డీఎఫ్) నుంచి దాదాపు రూ.3 కోట్లు విరాళంగా అందగా.. ఆ నిధులతో దాదాపు ఐదు ఎకరాల స్థలంలో నిర్మాణ పనులు చకచకా సాగుతున్నాయి.తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు సెమీ రెసిడెన్షియల్ తరహాలో పనిచేస్తాయి. విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్ అందిస్తారు. నర్సరీలో చేరిన విద్యార్థులు పదో తరగతి లేదా ఇంటర్ వరకు ఇక్కడే చదువుకోవచ్చు. ఆంగ్ల మాధ్యమంలో బోధన, ఇతర గ్రామాల విద్యార్థుల కోసం బస్సులు, నాణ్యమైన విద్యతో పాటు క్రీడలకు సమప్రాధాన్యం ఇస్తారు. సైన్స్, గణితం, ఆంగ్ల ల్యాబ్‌లు, అంతర్జాతీయ స్థాయి పాఠశాలల్లో ఉండే అన్ని సౌకర్యాలు ఇక్కడ కల్పిస్తున్నారు. ప్రీ ప్రైమరీ చిన్నారులకు ప్రత్యేక క్రీడా స్థలం ఏర్పాటు చేశారు.గత ఏడాది వరకు కేవలం 760 మంది విద్యార్థులు ఉన్న ఈ ప్రాంగణంలో.. టీపీఎస్ ప్రకటన ప్రభావంతో ఈ విద్యా సంవత్సరానికి విద్యార్థుల సంఖ్య దాదాపు 1,600కి పెరిగింది. కొత్తగా చేరిన వారిలో 80 శాతానికి పైగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల నుంచి వచ్చిన వారే కావడం విశేషం. సుమారు 80 మంది ప్రభుత్వ ఉ ద్యోగుల పిల్లలు కూడా ఇక్కడే చేరారు. ప్రస్తుతం మూడు బస్సులు కొనుగోలు చేయగా.. మరికొన్ని సమకూర్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు.టీపీఎస్‌లను తీర్చిదిద్దే బాధ్యతను ప్రభుత్వం తెలంగాణ విద్యా కమిషన్‌కు అప్పగించగా.. కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి పనులను పర్యవేక్షిస్తున్నారు. ఆరుట్ల పాఠశాలకు రూ.9.86 కోట్లు కేటాయించినప్పటికీ ఇప్పటివరకు నిధులు విడుదల కాలేదు. ఉపాధి హామీ పథకం కింద కేవలం రూ.కోటి మాత్రమే విడుదలైంది. ప్రభుత్వం త్వరగా నిధులు విడుదల చేస్తే డైనింగ్ హాలు, అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తిచేయవచ్చని పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు కోరుతున్నారు. మిగిలిన మూడు పైలట్ పాఠశాలల నిర్మాణానికి కూడా ఆర్కిటెక్ట్‌లు డిజైన్లు రూపొందిస్తున్నారు.

================

# రేవంత్, కొండా మధ్య కాంప్రమైజ్...

హైదరాబాద్, అక్టోబరు 21, భారత శక్తి ప్రతినిధి,

ఇటీవల దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మధ్య వివాదం నెలకొంది. ఇది చినికి చినికి గాలి వాన లాగా మారింది. ఆ తర్వాత కొండ సురేఖ ప్రైవేట్ ఓఎస్డీ సుమంత్ పై ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అతడిని తొలగించింది. అంతేకాదు ఓ సిమెంట్ ఫ్యాక్టరీ ఫిర్యాదు మేరకు కేసు కూడా నమోదయింది.సిమెంట్ కంపెనీ యాజమాన్యం ఫిర్యాదు మేరకు అతడిని అదుపులో తీసుకోవడానికి వెళ్లిన పోలీసులను సురేఖ కుమార్తె సుస్మిత ప్రతిఘటించింది. దీంతో పోలీసులు వెనక్కి వెళ్ళక తప్పలేదు. ఇదంతా కూడా మీడియాలో ప్రముఖంగా రావడంతో అధికార పార్టీపై విమర్శలు వ్యక్తం అయ్యాయి. దీనికి తోడు ఓ సిమెంట్ ఫ్యాక్టరీ విషయంలో ఓ వ్యక్తి తుపాకీ పట్టి బెదిరించాడని.. డబ్బుల వ్యవహారంలో పంచాయతీ వచ్చిందని సాక్షాత్తు మంత్రి కుమార్తె ఆరోపించడంతో ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితికి ఇది ఒక ఆయుధం లాగా మారింది.మేడారం అభివృద్ధి పనుల విషయంలో ఓ మంత్రి అందులో వేలు పెట్టారని.. దేవదాయ శాఖ మంత్రి కి కనీసం సమాచారం కూడా ఇవ్వడం లేదని ఆరోపణలు వినిపించాయి. దీంతో అభివృద్ధి పనులపై జరుగుతున్న సమీక్షకు సురేఖ హాజరు కాలేదు. మంత్రివర్గ సమావేశానికి కూడా ఆమె దూరంగా ఉన్నారు. దీంతో ఆమెను మంత్రి పదవి నుంచి తొలగిస్తారని ప్రచారం జరిగింది. దీనికి తోడు సురేఖ ఇంటి వద్ద పోలీసు భద్రతను తగ్గించడంతో పై ఆరోపణలకు మరింత బలం చేకూరింది. ఈ నేపథ్యంలోనే సుస్మిత, సురేఖతో భట్టి విక్రమార్క, మీనాక్షి నటరాజన్ చాలాసేపు మాట్లాడారు. ఆ తర్వాత ఒకరోజు గ్యాప్ తోనే కొండ మురళి, కొండ సురేఖ దంపతులు జూబ్లీహిల్స్ లో ముఖ్యమంత్రి ఇంటికి వచ్చారు. ఆ సమయంలో భట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షుడు అక్కడే



ఉన్నారు.. సుస్మిత చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపిన నేపథ్యంలో.. కొండ దంపతులు ముఖ్యమంత్రిని కలవడం చర్చనీయాశంగా మారింది. మరోవైపు కొండ మురళి కూడా ఆ మధ్య విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి పై ఒక్క విమర్శ కూడా చేయలేదు. పైగా తనకు ఎమ్మెల్సీ ఇస్తారని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని.. ముఖ్యమంత్రి మీద తనకు ప్రగాఢమైన నమ్మకం ఉందని మురళి పేర్కొన్నారు. ఈ పరిణామాలు మొత్తం ఇటీవల కాలంలో తెలంగాణ రాజకీయాలలో సంచలనంగా మారాయి.జూబ్లీహిల్స్ ఎన్నికల ముందు ఇదంతా చేరడంతో ఒక రకంగా అధికార పార్టీ తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్నది. నష్ట నివారణ చర్యలలో భాగంగా పార్టీ నాయకత్వం రంగంలోకి దిగడంతో కొండా దంపతులు మెత్తబడినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రితో సంధికి ఓకే చెప్పినట్టు సమాచారం. ఫలితంగా దీపావళి రోజు ముఖ్యమంత్రి ఇంటికి వచ్చి మాట్లాడారని.. ఇక వివాదం ముగిసినట్టేనని తెలుస్తోంది.

## ఒక్కో షాపుకు 400 దరఖాస్తులు

### 100 దుకాణాలకు 8110 దరఖాస్తులు

హైదరాబాద్, అక్టోబరు 21, భారత శక్తి ప్రతినిధి,


తెలంగాణ రాష్ట్రంలోని మద్యం దుకాణాల లైసెన్స్ కోసం దరఖాస్తుదారులు పోటెత్తడంతో ఎక్సైజ్ శాఖకు ఊహించని ఆదాయం సమకూరింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మొత్తం రెండు వేల ఆరు వందల ఇరవై మద్యం దుకాణాల కోసం 89,344 దరఖాస్తులు అందినట్లు అధికారులు ఆదివారం నాడు అధికారికంగా ప్రకటించారు. నిజానికి.. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ శనివారం నాటికే ముగియాల్సి ఉంది.ఆఖరు రోజున బీసీ రిజర్వేషన్ల కోసం ఓబిసి జేఏసీ బంద్‌కు పిలుపునివ్వడంతో.. దరఖాస్తుదారులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు గడువును పొడిగించాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. గత సంవత్సరంలో కూడా చివరి రోజున దాదాపు యాభై వేల దరఖాస్తులు వచ్చిన విషయాన్ని పరిగణలోకి తీసుకున్న ఎక్సైజ్ కమిషనర్ సి. హరికిరణ్.. దరఖాస్తు గడువును ఈ నెల అక్టోబర్ 23వ తేదీ వరకు పెంచుతున్నట్లు తెలియజేశారు. మద్యం దుకాణాల నిర్వాహకుల ఎంపిక ఈ నెల అక్టోబర్ 27వ తేదీన లాటరీ పద్ధతిలో జరుగుతుందని అధికారులు వెల్లడించారు.ముఖ్యంగా హైదరాబాద్ నగర పరిధిలోని మద్యం దుకాణాలకు విపరీతమైన గిరాకీ కనిపించింది. నగరంలోని ఆరు వందల పదిహేను దుకాణాల కోసం ఏకంగా ముప్పై ఒక్క వేల ఐదు వందల ముప్పై నాలుగు దరఖాస్తులు వచ్చాయి. శంషాబాద్ డివిజన్‌లో 100 దుకాణాలకు 8110 దరఖాస్తులు, సరూర్ నగర్ డివిజన్‌లో 134 దుకాణాలకు ఏడు వేల ఐదు వందల తొంభై ఐదు దరఖాస్తులు అందాయి. ఇక ఖమ్మం, నల్గొండ, సంగారెడ్డి వంటి జిల్లా డివిజన్లలో కూడా ప్రతి దుకాణానికి సగటున ఇరవై ఐదు నుండి నలభై వరకు దరఖాస్తులు రావడం, ఈ వ్యాపారంలో ఉన్న అపారమైన లాభదాయకతను స్పష్టం చేస్తోంది.

# రూ.100 కోట్ల భూమి కబ్జా..

## సర్కార్ భూమిపై కన్నేసిన 'కన్నింగ్ బ్రదర్స్'

హైదరాబాద్, అక్టోబరు 21, భారత శక్తి ప్రతినిధి,

హైదరాబాద్‌లో ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి ముగ్గురు అన్నదమ్ములు నకిలీ రికార్డులు సృష్టించారు. రూ.100 కోట్ల విలువైన స్థలాన్ని ఆక్రమించడమే కాకుండా.. టీడీఆర్ రూపంలో రూ.20 కోట్ల నష్టపరిహారం కూడా పొందారు. రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్యంతో ఈ భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది.హైదరాబాద్ నగరంలోని ఖాజాగూడ ప్రాంతంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవడానికి ముగ్గురు అన్నదమ్ములు నకిలీ రికార్డులను సృష్టించి.. ఏకంగా రూ.100 కోట్ల విలువైన స్థలాన్ని కబ్జా చేయడమే కాకుండా నష్టపరిహారం కింద టీడీఆర్ (బదిలీ చేయదగిన అభివృద్ధి హక్కులు) కూడా పొందిన భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఈ భూ ఆక్రమణ కుట్ర ఖాజాగూడలోని సర్వే నంబర్ 25, 27 లను కేంద్రంగా జరిగింది. సర్వే నం. 25లో సిరిగాని మల్లయ్యకు చెందిన 2.23 ఎకరాల (103 గుంటలు) పట్టా భూమిని 1990లో కర్ణకోట చంద్రమ్మ కొనుగోలు చేశారు. 2000 సంవత్సరంలో చంద్రమ్మ, ఆమె కుమారులు గోపాల్, శంకర్, అనంతరాజు ఆ స్థలాన్ని ఒక స్థిరాస్తి సంస్థకు విక్రయించారు.అయితే.. ఆ స్థలానికి పక్కనే ఉన్న సర్వే నం. 27లో ఉన్న ప్రభుత్వ భూమిపై కన్నేసిన కర్ణకోట సోదరులు, తాము విక్రయించిన భూమి పరిమాణానికి సరిసమానంగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని తమ పేరుతో ఉన్నట్టుగా నకిలీ రికార్డులు సృష్టించారు. ఆ నకిలీ రికార్డులను ఉపయోగించి



2006లో ఆ స్థలాన్ని పీపీఆర్ యాదవ్, పీవీ రమణ యాదవ్, పీఎన్‌వీ వంశీధర్, ఎస్‌వీ సంజీవ రెడ్డిలకు విక్రయించారు. ఆ తర్వాత అందులోని కొంత భాగాన్ని (51 గుంటలు) వంశీధర్, సంజీవరెడ్డిల నుంచి తిరిగి ఆ ముగ్గురు సోదరులు కొనుగోలు చేశారు.ఆక్రమణదారుల దుశ్చర్య ఇక్కడితో ఆగలేదు. ఖాజాగూడ చెరువు నుంచి ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వరకు అభివృద్ధి చేసిన 100 అడుగుల లింకు రోడ్డు ఈ ప్రభుత్వ భూమి మీదుగా వెళ్లింది. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యాన్ని ఆసరాగా తీసుకుని కర్ణకోట సోదరులు తమ ఆధీనంలో ఉన్నట్లు సృష్టించిన ఈ ప్రభుత్వ భూమికి నష్టపరిహారం డిమాండ్ చేశారు. బల్దియా (జీహెచ్ఎంసీ) అధికారులు లింకు డాక్యుమెంట్లను పూర్తిస్థాయిలో పరిశీలించకుండానే వారికి అనుకూలంగా వ్యవహరించి 2,611 గజాల స్థలానికి దాదాపు రూ. 20 కోట్ల విలువైన టీడీఆర్‌ను మంజూరు చేశారు. రోడ్డు కోసం ఇచ్చిన భూమి మినహా, సర్వే నం. 27లో ఇంకా సుమారు 30 గుంటల ప్రభుత్వ భూమి మిగిలి ఉంది. దీని ప్రస్తుత మార్కెట్ విలువ రూ. 100 కోట్లకు పైగానే ఉంటుందని అంచనా. ఈ ఆక్రమణదారులు 2021లో ఈ భూమిని బ్లూ ఐరిష్ అనే సంస్థకు అప్పగించి అభివృద్ధి ఒప్పందం చేసుకున్నారు. తాజాగా ఈ నెల 1వ తేదీన కర్ణకోట సోదరులు, బ్లూ ఐరిష్ సంస్థ తిరిగి ఈ స్థలాన్ని బీఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్‌కు అప్పగించాయి. ఆ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ వెంటనే రేకులతో కంచె ఏర్పాటు చేసి లోపల గదులు కూడా నిర్మించి పూర్తిస్థాయి కబ్జాకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ అక్రమాలపై ప్రభుత్వం, సంబంధిత రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి:జిల్లా ఖో ఖో సంఘ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి



భారతశక్తి ప్రతినిధి, కరీంనగర్, అక్టోబర్ 21:

ఉమ్మడి జిల్లా స్థాయి సీనియర్ ఖో ఖో పోటీలకు విశేష స్పందన. క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని కరీంనగర్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి సీనియర్ మహిళలు పురుషుల ఖో ఖో జట్ల ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, ఉన్నత స్థాయికి ఎదిగేందుకు అవకాశం ఏర్పడుతుందని అన్నారు. గతంలో జిల్లా క్రీడాకారులు విశేష ప్రతిభ చాటి జిల్లా క్రీడ పతాకాన్ని అంతర్జాతీయ స్థాయిలో రెపరెపలాడించారని, రాబోయే రోజుల్లో అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని అన్నారు. నిత్య శిక్షణతోనే క్రీడల్లో రాణించేందుకు అవకాశాలు ఉంటాయని అన్నారు. జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులు రాష్ట్ర స్థాయి క్రీడల్లో విజేతలుగా నిలిచేందుకు కృషి చేయాలన్నారు. ఖో ఖో క్రీడలో కరీంనగర్ కు మంచి పేరు ఉందని గుర్తు చేశారు. ఈ పోటీల్లో కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల నుంచి 225 మంది క్రీడాకారులు హాజరయ్యారు. వీరికి ఖో ఖో క్రీడను నిర్వహించి రాష్ట్రస్థాయిలో పాల్గొనే శిక్షణ శిబిరానికి 20 మంది మహిళలను, 20 మంది పురుషులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ప్రధాన కార్యదర్శి భాషా బోయిన వేణుగోపాల్, జిల్లా ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై మహేందర్ రావు, సంఘ ఉపాధ్యక్షులు కరీంనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, కోశాధికారి చిట్టి తిరుపతిరెడ్డి, జగిత్యాల జిల్లా సంఘ ప్రతినిధి డాక్టర్ ఏ రవీందర్, సిరిసిల్ల జిల్లా సంఘ ప్రతినిధి ఎస్కే మోహినిద్దీన్, కరీంనగర్ జిల్లా సంఘ సభ్యులు వి సూర్యప్రకాష్, కట్ట సంతోష్, వి శ్రీలత, రేణుక, యోగేష్, కరుణాకర్, అశోక్, రాజబాబు, అంతర్జాతీయ ఖో ఖో క్రీడాకారులు పందుగ ఆనంద్, వెంకటేష్, రాజు, జలంధర్, కోచ్ ఈ నరేష్, వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. పోటీల ముగింపు సమావేశానికి పెద్దపల్లి జిల్లా యువజన క్రీడ శాఖ అధికారి ఏ సురేష్ ,సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు ఏ లక్ష్మణ్, మానకొండూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ టి రమేష్ లు హాజరై ఎంపికైన క్రీడాకారులను అభినందించారు.

# స్టేషన్లలో సౌకర్యాన్ని పునర్నిర్వచించడం, తంజావూర్ జంక్షన్ వద్ద హృదయపూర్వక అనుభవం

భారత శక్తి ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్ 21:

భారతీయ రైల్వేలు ప్రయాణీకుల సౌకర్యం మరియు ప్రాప్యతపై నిరంతరం దృష్టి సారిస్తున్నాయని తెలియజేయడానికి ఒక వాస్తవ ఉదాహరణగా, ఇటీవల తంజావూరు జంక్షన్‌లో జరిగిన ఒక సంఘటన, ముఖ్యంగా వృద్ధ ప్రయాణికులకు, పునరాభివృద్ధిచేయబడిన ప్రయాణీకుల సౌకర్యాల విలువను నొక్కి చెప్పిందని దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి ఏ. శ్రీధర్ తెలిపారు.

ఇటీవల, 71 మరియు 87 సంవత్సరాల వయస్సు గల ఇద్దరు సీనియర్ సిటిజన్లు ఉదయం 1:10 గంటలకు రైలు నంబర్ 16751 (ఆర్. ఆర్. ఎం ఎక్స్‌ప్రెస్) ఎక్కాల్సి ఉంది – విశ్రాంతి మరియు సౌకర్యం అవసరమైన వారికి ఇది అసౌకర్యమైన సమయం అని అన్నారు.

సమయ అంతరాన్ని తగ్గించడానికి, వారు స్టేషన్‌లో విశ్రాంతి గదిని బుక్ చేసుకున్నారు %–% ఇది ఐ.ఆర్.టి.సి మరియు ప్రైవేట్ హాస్పిటాలిటీ ప్రొవైడర్ "ఫ్రెష్ అప్" భాగస్వామ్యంతో అందించబడిన సౌకర్యం అని తెలిపారు.

వారి ఆనందకరమైన ఆశ్చర్యానికి, ఆ గది ప్రాథమిక ఆశ్రయం కంటే చాలా ఎక్కువ అందించింది:

విశాలమైన, ఎయిర్ కండిషన్డ్ గది, శుభ్రమైన తెల్లటి తువ్వాళ్లు %a% సబ్బు కిట్లు, సురక్షితమైన, నిశ్శబ్ద వాతావరణం – తక్కువ సమయంలో విశ్రాంతి తీసుకోవడానికి అనువైనది.

ముఖ్యంగా రాత్రిపూట ప్రయాణం సవాలుగా భావించే వృద్ధ ప్రయాణికులకు, పరిశుభ్రత మరియు వృత్తి నైపుణ్యం మాత్రమే కాకుండా, ప్రయాణీకుల సౌకర్యంపై శ్రద్ధ చూపడం కూడా ప్రత్యేకంగా నిలిచిందని అన్నారు.

తంజావూరులో జరిగిన ఈ చిన్న కానీ ప్రభావవంతమైన అనుభవం భారతీయ రైల్వేల స్థిరమైన పరివర్తనను ప్రదర్శిస్తుంది – రవాణా విధానం నుండి సేవా-కేంద్రీకృత పర్యావరణ వ్యవస్థగా, ఇక్కడ సౌకర్యం, పరిశుభ్రత మరియు గౌరవం ప్రయాణీకుల అనుభవంలో ముందంజలో ఉంటాయి. ప్రయాణీకుల సౌకర్యం అనేది ఒక ప్రయాణం అని, అది గమ్యస్థానం కాదని – మరియు భారత రైల్వేలు స్పష్టంగా సరైన మార్గంలోనే ఉన్నాయని ఇటువంటి అనుభవాలు గుర్తు చేస్తాయని దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి ఏ. శ్రీధర్ తెలిపారు.

# దుర్గంధం...వెదజల్లుతున్న సూర్యాపేట బస్టాండ్లు

## -బస్టాండ్ లో ఐదు నిమిషాలు ఉండలేకపోతున్న ప్రయాణికులు
## -కడుపులో పేగులు కదిలి ముక్కు పుటాలు అదిరిపోతున్నాయి...!
## -నానా రోగాలు వచ్చి ఆసుపత్రుల పాలయ్యే పరిస్థితి
## -సంబంధిత అధికారులు వెంటనే స్పందించి...తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్న...ప్రయాణికులు



సూర్యాపేట, భారత శక్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 21:నిత్యం వేలాదిమంది ప్రయాణికులతో కిటకిటలాడుతున్న సూర్యాపేట ఆర్టీసీ బస్టాండ్లు (కొత్త బస్టాండ్, హైటెక్ బస్టాండ్) దుర్గంధం వెదజల్లుతూ కంపు కొడుతున్నాయి. ప్రయాణికులు ఆటో డ్రైవర్లు ఇతర వాహనదారులు బస్టాండ్ల చుట్టుపక్కల ఖాళీ ప్రదేశాలలో ఆరుబయట మలమూత్రాలు వదులుతున్నారు.దుర్గంధం వెదజల్లడానికి ఇదొక కారణం అయితే, బస్టాండ్ లో ఉన్న మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండడం అదేవిధంగా అందులో నుండి మలమూత్రాలు బయటికి వెళ్లే అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు సరిగా లేకపోవడం ఉన్న పైపులు కాస్త లీకేజీ కావడం వాటిపైన మూతలు అక్కడక్కడ తీసి ఉండడం తీసి ఉన్న వాటిని తిరిగి సరిగా అమర్చకపోవడం ద్వారా ఈ దుర్గంధం వెదజల్లుతోంది.ఇంతే కాకుండా ప్రధానంగా బస్టాండ్ల లోపల టిఫిన్ సెంటర్లు హోటల్లు బయట టిఫిన్ "టీ" స్టాల్సు సెంటర్లు ద్వారా వచ్చిన వేస్టేజీ అంతా కలిపి అండర్ గ్రౌండ్ మోరీల నుండి బయట ప్రదేశాలకు అవి వదలడంతో ప్రజలు ప్రయాణికులు వాటి ద్వారా వచ్చిన కంపును తట్టుకోలేక ముక్కులు మూసుకునే పరిస్థితి దాపురించింది. దుర్గంధం తట్టుకోలేక ప్రయాణికులు ముక్కులు మూసుకుంటున్నారు. ఎంతసేపని ముక్కులు మూసుకోవాలి.మహా అంటే రెండు నిమిషాలు మూడు నిమిషాలు ముక్కు మూసుకుంటాం.ఎక్కువసేపు మూసుకొని ఉంటే ప్రాణాలు పోయే పరిస్థితి మూసుకోవడం ఆపేస్తే బస్టాండ్లలో వస్తున్న భరించలేని కంపు ద్వారా రకరకాల రోగాలు వచ్చి ఆ విధంగా కూడా ఆరోగ్యాలు పాడయే పరిస్థితి కనిపిస్తోంది.ప్రజల నుండి రకరకాల టాక్సీలు ప్రభుత్వాలు వసూలు చేస్తున్నాయి.అదేవిధంగా ఆర్టీసీ బస్సులకు పెంచిన టాక్సీలు ఏం చేస్తున్నారు.? అని ప్రజలు ప్రయాణికులు ఆర్టీసీ సంస్థను మీడియా ద్వారా ప్రశ్నిస్తున్నారు. ప్రయాణికులు కూర్చునే ప్రదేశం వరకు కాస్త ఉడతా భక్తిగా పై పైన ఊడ్చి ఒకసారి కడిగినట్టు చేస్తున్నారనని నిత్యం ప్రయాణించే కొందరు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.బస్టాండ్ ఆవరణ పూర్తిగా శుభ్రం చేయడం మర్చిపోతున్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ టాయిలెట్లు మూత్రశాలల నుండి అదేవిధంగా హోటల్ నుండి వస్తున్న మురుగును బయటకు వదలడంతో ఈ గబ్బు వాసన తట్టుకోలేని విధంగా వస్తోంది.

ఏ రోజుకు ఆ రోజు ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ బ్యాక్టీరియా క్రిములు వ్యాపించకుండా దుర్వాసన రాకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ప్రజలు కోరుతున్నారు.రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రధాన నగరాలైన హైదరాబాద్ విజయవాడ నడి మధ్యలో ఉన్న సూర్యాపేట బస్టాండ్ లో దుస్థితి ఇంత దరిద్రంగా దయనీయంగా ఉండడం విచారకరం.ఉచిత బస్సు ఉన్న లేకపోయినా ప్రయాణ ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉండాలని ప్రజలు కోరుతున్నారు.రాత్రి వేళల్లో బస్సులు ఆగిన సమయంలో ప్రయాణికులు సైతం మరుగుదొడ్లను వాడుకోకుండా బస్టాండ్ బయటి ప్రాంగణాన్ని మరమూత్రాలకు వాడడంతో ఈ దుర్గంధం రావడానికి మరో కారణం అని చెప్పొచ్చు.ఆరు బయట మలమూత్రాలు విడవకుండా చూసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.ఎంతో దూరం నుండి ప్రయాణం చేసి సూర్యాపేట బస్టాండ్ లోకి రాగానే పావుగంట అరగంట బస్సులు ఆగిన సమయంలో కాసేపు రిలాక్స్ తీసుకుందామనుకునే ప్రయాణికులు బస్టాండ్లలో వస్తున్న కంపు వాసనకు తట్టుకోలేక నిలబడాలంటేనే ఓపిక పట్టలేక పోతున్నారు. వెంటనే ఏదో ఒక ప్రైవేటు వాహనం చూసుకొని తాము వెళ్లాల్సిన చోటికి వెళ్ళిపోదాం అనుకునే దుస్థితి దాపురించింది.తాము వెళ్లాల్సిన చోటికి రావలసిన బస్సు కాస్త లేటుగా వచ్చినప్పటికీ బస్సు వచ్చేంతవరకు ఓపికతో కూర్చోవాలంటే బస్టాండ్లు చుట్టుపక్కల వాతావరణం అనుకూలంగా ఉండాలని ఎవరైనా కోరుకుంటారు.ఆ వాతావరణం ఈ బస్టాండ్లలో లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసీ అధికారులు వెంటనే స్పందించి ప్రయాణికులకు మంచివాదరం కల్పించాలని కోరుకుందాం.

మున్సిపల్ వాళ్లకి ఫిర్యాదు చేశాం 15 రోజులు అయింది: సూర్యాపేట ఆర్టీసీ డిపో మేనేజర్

ఈ విషయంలో డిపో మేనేజర్ ను వివరణ కోరగా అప్పుడప్పుడు బ్లీచింగ్ వేయిస్తాం.డ్రైనేజీలు బాగా జామ్ అయిపోయినాయి. మున్సిపల్ వాళ్లకు దృష్టికి తీసుకు వెళ్ళాము 15 రోజులు అయింది.పందులను చంపడానికి మందులు వేస్తున్నారట ఏది ఏమైనా తగిన చర్యలు తీసుకుంటాం.

# పదేండ్ల పాలనలో అవినీతిపై ఎక్కడికైనా వస్తాం

## వచ్చే శనివారం నేను గుడికి వస్తా? లేదా మీరే డేట్ టైమ్ చెప్పండి

## మాజీ మంత్రి హరీష్ రావుకు సవాలు మంత్రి అడ్లూరి

భారతశక్తి ప్రతినిధి, కరీంనగర్, అక్టోబర్ 21:

తెలంగాణ మొదటి ప్రభుత్వం పదేండ్లు పరిపాలనలో జరిగిని అవినీతిపై చర్చకు ఎక్కడికైనా వస్తామని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. క్యాబినెట్లో జరిగిన అంశాన్ని మీ సిద్ధిపేట వెంకటేశ్వర దేవస్థానంలో ఏడుకొండల వారి సాక్షిగా చెబుతా మీరు వస్తారా రండి అని హరీష్ కు సవాల్ విసిరారు. ఆదివారం రాత్రి కరీంనగర్ లో మీడియా సమావేశంలో పై విధంగా మంత్రి హరీష్ రావు పై ఆగ్రహం వ్యక్తం చేసారు.వెంకటేశ్వర స్వామి ఆలయానికి రానున్న శనివారం వస్తా. నా తల్లిదండ్రులపై ప్రమాణం చేసి, క్యాబినెట్‌లో జరిగిన ప్రతి అంశాన్ని స్వామి సాక్షిగా చెబుతా," అని మంత్రి అడ్లూరి ...మాజీ మంత్రి హరీష్ రావ్ కు సవాలు విసిరారు.డేట్, టైమ్ నేనే చెబుతున్నా సిద్ధమా హరీష్ రావు? లేక నువ్వే చెబితే నేనే వస్తా," అంటూ సూటిగా ప్రశ్నించారు.క్యాబినెట్‌పై అవహేళన చేయడం తగదనీ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హేతువు పలికారు.రాష్ట్ర క్యాబినెట్‌లో ప్రజా సంక్షేమం, విద్య, బీసీ రిజర్వేషన్లు, దళిత సంక్షేమం వంటి అంశాలపై లోతుగా చర్చ జరిగిందని మంత్రి తెలిపారు."దళిత, బీసీ, బలహీన వర్గాలకు ప్రాధాన్యం ఇచ్చే క్యాబినెట్ ఇది. అలాంటి క్యాబినెట్‌పై 'దండుపాళ్యం' అని అవహేళన చేయడం తగదన్నారు."నీతి, ధర్మం, న్యాయం ఉంటే నా సవాల్ స్వీకరించు. తెలంగాణ ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చి తప్పుదారి పట్టించడం సైరంధికాదన్నారం. ముందు కవిత వ్యాఖ్యలపై సమాధానం చెప్పాలని, నీ కుటుంబ సభ్యురాలు కవిత అక్క చేసిన వ్యాఖ్యలపై ముందు సమాధానం చెప్పు. గత 10 ఏళ్ల పాలనలో జరిగిన పాపాలు, మోసాల గురించి చెప్పింది.నేరెళ్ల ఘటనపై కవిత చేసిన ఆరోపణలకు కూడా జవాబు చెప్పు," అని అడ్లూరి నిలదీశారు.''కాళేశ్వరం అవినీతి లెక్క తేల్చండి""కాళేశ్వరం ప్రాజెక్ట్ ఎలా కూలింది? కోట్ల రూపాయల అవినీతికి బాధ్యులు ఎవరు? ముందు దానికి సమాధానం చెప్పండి.మీ హయాంలో రాష్ట్ర ఖజానా దోచుకోవడం, దాచుకోవడమే జరిగింది," అని మంత్రి మండిపడ్డారు. 2004 ముందు నీ ఆస్తులు ఎంత ఉండేవి? 2023 నాటికి ఎలాగో తెలియని రీతిలో ఆస్తులు కోట్లకు మించి అమాంతంగా పెరిగాయి. రబ్బరు చెప్పులు వేసుకున్న హరీష్ రావు కోట్ల ఆస్తులు సంపాదించారని పత్రికలే రాశాయి," అని వ్యాఖ్యానించారు. "దళిత%–%బీసీ వర్గాల ఎదుగుదల మీకు ఇష్టం లేదనీదళితులు, బీసీలు క్యాబినెట్‌లో ఉండటం హరీష్ రావుకు తట్టుకోవడం లేదు.గతంలో ఉప ముఖ్యమంత్రి రాజయ్య, మంత్రి కొప్పుల ఈశ్వర్‌లను కూడా మీరు అవమానించారు," అని అడ్లూరి వ్యాఖ్యానించారు.కానీ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం దళితులకు, బలహీన వర్గాలకు ప్రాధాన్యం ఇస్తోంది. ముఖ్యమంత్రి స్వయంగా నన్ను పక్కన కూర్చోబెట్టుకుని నా శాఖ సమస్యలను పరిష్కరిస్తున్నారు," అని మంత్రి వివరించారు."ఎస్సీ వర్గీకరణ, బీసీల రిజర్వేషన్లపై మా చిత్తశుద్ధి ఉందన్నారు."ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం పై మా చిత్తశుద్ధిని ప్రశ్నించడం తగదు.ఆ తీర్మానాల సమయంలో కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రాలేదు?'' అని అడ్లూరి ప్రశ్నించారు.తెలంగాణ ఉద్యమంలో డప్పు కొట్టింది, గజ్జె కట్టింది మేమే. దళిత, బీసీ వర్గాలు అంటే కేసీఆర్‌కు గిట్టవు.గత పార్లమెంట్ ఎన్నికల్లో టీఆర్ఎస్ కార్యకర్తలే బీజేపీకి ఓటు వేయమన్నారు ు ఇది నిజం కాదా?" అని హరీష్ రావు ను ప్రశ్నించారుబీజేపీతో కుమ్మక్కాయింది

మీరు ు మేము కాదు"మేము కాంగ్రెస్ పార్టీ సభ్యులర్ ఇది సెక్యులర్ పార్టీ. మత రాజకీయాలతో మాకు సంబంధం లేదు.కానీ బీజేపీతో కుమ్మక్కైనవారు మీరే," అని మంత్రి స్పష్టం చేశారు.కరీంనగర్ నీళ్లను సిద్దిపేటకు మళ్లించడం తగదు"మా కరీంనగర్ జిల్లాకు చెందిన నీటిని సిద్ధిపేటకు మళ్లించడం ఏ న్యాయం? ఇది సరికాదు.హరీష్ రావు, మీ నోరు అదుపులో పెట్టుకోండి. ప్రజా ప్రతినిధిగా మాట్లాడే బాధ్యత గుర్తుంచుకోండి," అని అడ్లూరి హెచ్చరించారు.ప్రజా హామీలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నాం""ప్రభుత్వానికి ఇంకా మూడేళ్లు సమయం ఉంది. ఆ సమయానికల్లా ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా నెరవేర్చుతాం.ఇప్పటికే నిరుద్యోగులకు గ్రూప్–1, గ్రూప్–2 నియామకాలు పూర్తి చేసి నియామక పత్రాలు ఇచ్చాం.పేద ప్రజల ఇల్లు సహకారం చేసే దిశగా ఇందిరామ్మ ఇళ్ళను కట్టిస్తున్నాం. అలాగే 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటును, అలాగే మహాలక్ష్మి లో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం వంటి హామీలను నెరవేరుస్తున్నాం.మీ హయంలో పది ఏళ్ల పాటు ఈ పరీక్షలు ఎందుకు జరగలేదు?" అని అడ్లూరి ప్రశ్నించారు.

రైతుల ధాన్యాన్ని కూడా కొనలేని పాలన"మీ హయంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయించలేకపోయారు. కనీస మద్దతు ధర ఇవ్వలేదు.మేము మాత్రం ఆర్థిక ఇబ్బందులు మధ్యా ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నాం అన్నారు.ఈ సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, సెల్ ప్రెసిడెంట్ కొరివి అరుణ్ కుమార్,మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ తాజుద్దీన్,దండి రవీందర్,చెర్ల పద్మ, సమద్ నవాబ్, కొట్టే ప్రభాకర్,లైక్,నాగరాజు,శిల్ప తదితరులు పాల్గొన్నారు.

# కులగణన తోనే సామాజిక న్యాయం

జనగణన ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలుకు దిక్సూచిగా పనిచేస్తుంది. ప్రజాస్వామ్య దేశాల్లో సామాన్యుని సాధికారిత యువజన సాధికారిత 'మహిళా సాధికారిత సాధనకు జనగణన సమాచారాన్ని సమకూరుస్తుంది.

**జనగణన వాయిదా**

భారత దేశంలో ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి బృహత్తర జనగణన నిర్వహిస్తారు. 2021 లో జరుగవలసిన జనగణన పదే పదే వాయిదా పడుతుంది.కోవిడ్ కారణంగా భారత్ లో జనగణన వాయిదా పడినప్పటికి. అమెరికా' చైనా' బ్రిటన్ 'బంగ్లాదేశ్ నేపాల్ దేశాలు మహమ్మారికి వెరువకుండ జనగణన కార్యక్రమాన్ని పూర్తి చేసి అభివృద్ధి ప్రణాళికలను అమలు చేస్తూ ముందుకు వెళుతున్నాయి. భారత దేశములో జనగణన చేపట్టాలన్న స్వచ్ఛంద సంస్థల పౌర సమాజం చేస్తున్న ఆందోళన ఒత్తిడిని ప్రభుత్వం పెడచెవిన పెట్టడం శోచనీయం.

**మేము ఎంతో మా వాటా అంత**

మేము ఎంతో మా వాటా అంత అన్న నినాదంతో బి' సి వర్గాలు చేస్తున్న పోరాటాలు దేశ వ్యాప్తంగా రాజ్యాదికారంలో బలహీన వర్గాల వాటా కోసం ఉద్యమాలు ఉధృతంగా సాగుతున్నాయి. సార్వత్రిక ఎన్నికలు ముగిసే దాకా వెనక బడిన వర్గాల కుల గణన వాయిదా వేయాలని ప్రభుత్వం భావించడమే జనగణనలో అసాధారణ జాప్యానికి కారణమనే వాదనలు సామాజిక రాజకీయ వేత్తలు వ్యక్తం చేస్తున్నారు.

**జనగణన వాయిదా అభివృద్ధి**

78 సంవత్సరాల స్వాతంత్ర భారత్ లో జరిగిన అభివృద్ధి ఫలాలు ప్రజా సంక్షేమ ఫలాలు అన్ని వర్గాలకు సరైన విధంగా ఆశించిన స్థాయిలో సకూరలేదనే అంశాలు బయటపడతాయనే ఆందోళన జనగణన వాయిదాకు కారణం కావచ్చును అనే వాదనలు వినిపిస్తున్నాయి.ప్రభుత్వం జనగణన కార్యక్రమాన్ని వాయిదా వేయడం వల్ల దేశంలో పేదరికం' నిరుద్యోగం ఆర్థిక అసమానతలు 'వలసలు ' ఆకలి చావులు' లింగవివక్ష 'బాలకార్మికులు' గ్రామీణ పట్టణ వ్యత్యాసాలు ' విధ్య వైద్య సౌకర్యాలు 'అవస్థాపన సౌకర్యాలు' ప్రాంతీయ అసమానతల వ్యాప్తిని తీవ్రతను అంచనా వేయలేక పోవడం వల్ల అభివృధి మందగిస్తుంది. జనగణన సమాచారం ఆధారంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ నిధులు ఇతర వనరుల కేటాయింపు నియోజక వర్గాల హొద్దుల నిర్ణయం ఎస్సీ 'ఎస్టీ' బీసీ మహిళలకు' రాజకీయ ప్రాతినిధ్యం అభివృధి ప్రణాళికల రూపకల్పన ఆర్థిక.వికేంద్రీకరణ స్థానిక సంస్థల సాధికారిత సహజవనరుల 'వినియోగం వనరుల కేటాయింపు' పంపిణీ ఏవిధంగా జరుగుతుంది అనే సమాచారం తెలుస్తుంది. గ్రామ' పట్టణ' మున్సిపల్ వార్డ్ స్థాయిలో విధ్య' వైద్య తాగు' నీరు రవాణా 'రోడ్ల మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమాచారం జనగణన ద్వారా తెలుసుకోగలరు. 1990 సంవత్సరంలో భారత్ లో లింగ నిష్పత్తి దెబ్బతింటుందని జనగణన ద్వారానే తెలిసింది. గర్భములో పెరిగేది ఆడ పిల్ల అని తెలియగానే బ్రూణ హత్యాలకు పాల్పడటం వల్ల స్త్రీ' పురుష నిష్పత్తి లో అసమానతలు చోటుచేసుకున్నాయి . ప్రభుత్వం ఆడ శిశువుల హననాన్ని నిషేధించింది. భేటీ బచావో భేటీ పడావో వంటి కార్యక్రమాలకు దేశంలో ఆర్థికంగా ' పారిశ్రామికంగా వెనుకబడిన జిల్లాల గుర్తింపు స్వచ్ఛ బారత్ కార్యక్రమాలకు జనగణన ప్రేరణగా నిలిచింది. జాతీయ స్థాయిలో ప్రభుత్వ పంపిణీ వ్యవస్థకు పేదలకు ఉచిత ఆహార పంపిణీ' గ్యాస్ కనెక్షన్ 'ఆహార భద్రత చట్టానికి జనగణన వల్ల వచ్చిన సమాచారం చాలా ఉపయోగపడ్డది.

**జనగణనలో కులగణనలిలిరాజ్యాంగ అనివార్యత**

కుల గణన ఒక ప్రజాస్వామిక అవసరం .కులగణతో సామాజిక న్యాయం పంపిణీ న్యాయం సిద్ధిస్తుంది. భారత్ దేశ జనగణన బ్రిటిష్ వారు పన్నుల వసూలు కొరకు 1866 లో చేశారు. బ్రిటిష్ వారు 1931 వరకు కులాల వారి జనగణన పద్ధతిని కొనసాగించారు జనాభాలో కుల గణన చివరిసారి బ్రిటిష్ వాళ్ళ హయంలోనే జరిగింది. నేటి వరకు భారత ప్రభుత్వం దగ్గర బ్రిటిష్ వారు చేసిన కుల గణన సమాచారమే అందుబాటులో వుండం వెనక బడిన కులాల అభివృధి పట్ల ప్రభుత్వానికి వున్న నిర్లక్ష్యానికి నిదర్శనం. దేశం లోని వివిధ రకాల సామాజిక కులాల సంక్షేమ%శ% కోసం అమలవుతున్న పథకాలు రాజ్యాంగ నిర్మాణ అనంతరం అమలు అవుతున్న రిజర్వేషన్స్ గత 90 యేళ్ల నాటి కులాల డాటా ( సమాచారం) నే ప్రాతిపదిక కావడం శోచనీయం.హరిజన గిరిజనులకు వారి జనాభా ఆధారంగా రిజర్వేషన్స్ అమలు చేయాలన్న రాజ్యాంగ నియమావళి మాత్రమే అమల్లో ఉంది. ,1931 నాటి జనగణన ప్రకారం బిసి కులాల జనాభా62 శాతం ఉన్నట్లు మండల్ కమిషన్ తేల్చింది.జనగణన ద్వార దేశ మానవ వనరుల అభివృధి సామాజిక 'ఆర్థిక 'రాజకీయ 'సాంస్కృతిక పరిస్థితులు మానవాభివృద్ధి కి వనరులకు మధ్య సమతుల్యత . ఏర్పడే అవకాశం ఉంది.

**కులగణన దేశ వ్యాప్త ఉద్యమం**

దేశ వ్యాప్తంగా జనగణన లో కుల గణన చేయాలన్న డిమాండ్ ఊఎందుకుంది. కుల గణన చేపట్టటానికి జనగణన అంశాలలో కులగణన అంశాన్ని అధనంగా చేర్చితే సరిపోతుంది.అనేక పార్టీలు సామాజిక కుల సంఘాలు కుల ఆధారిత జనగణన కొరకు ఒత్తిడి చేశాయి.2011 జనాభా లెక్కల సందర్భములో బలంగా చేసిన డిమాండ్ ను 2018 లో కులగణనకొరకు ప్రభుత్వం ఒప్పుకుంది. కేంద్ర ప్రభుత్వం సుప్రీమ్ కోర్ట్ కు కులగణన సమాచారాన్ని ఇవ్వలేమని పాలన పరమైన చిక్కులు సంక్లిష్టత ఉందని కుల గణన సమాచారాన్ని బయటకు చెప్పడం సున్నిత అంశమని అనాసక్తి వ్యక్తం చేసింది. కులగణన ద్వారా దేశములో కులతత్వం పెరుగుతుందనికుల వ్యవస్థ సుస్థిరతకు దోహద పడుతుందనే బావన కలుగుతుందని సాకులు చెబుతుంది.కేంద్ర ప్రభుత్వ వైఖరి బి ,'సి వర్గాలకు ఆశనిపాతంగా పరిణమించింది.

**రాజకీయ పార్టీలు ధంద్వ వైఖరి**

సార్వత్రిక ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ఆయా నియోజక వర్గాల్లో కులం ఆధారంగా జనాభా కుల ఓటర్ల ఆధారంగా అభ్యర్థులకు టిక్కెట్లు కేటాయిస్తున్నారు. అప్పుడు కులతత్వం అడ్డు రాధా? కులగణనచేస్తేనే కుల వ్యవస్థ బలపడుతుందా? రాజకీయ పార్టీలు అవలంభిచే దంద్వ వైఖరి సరైంది కాదు.కులాల ఆధారంగా జనాభా లెక్కలు జరిగితే రిజర్వేషన్ పరిధి 50 శాతం పైగా పెంచాలన్న డిమాండ్ ఉద్రుత మౌతుంది .విధ్య వైద్య రాజకీయ రంగాల్లో మరింత ప్రాతినిథ్యం పెంచాలన్న డిమాండ్ పెరుగుతుందన్న అక్కసు ప్రభుత్వానికి వుంది.అక్స్ ఫామ్ నివేదికలి 2020 ప్రకారం దేశ జనాభాలో 10 శాతం దగ్గర74.3శాతం సంపద40 శాతం జనాభా దగ్గర22.9 శాతం మరో 50 శాతం జనాభాకు కేవలం2.8 శాతం సంపద వుందని పేర్కొంది.2018 సావిత్రి భాయి పూలే జె 'ఎన్ యు' దళిత స్టడీస్ సంస్థ జరిపిన అధ్యయనంలో సంపద యాజమాన్యం అసమానతలు సామాజిక పరమైన అంశాలు అధ్యయనంలో ఇలాంటి వాస్తవాలు బయటపడ్డాయి.

**సుప్రీమ్ కోర్టు సూచనలు అమలు**

సుప్రీమ్ కోర్ట్ పలు సందర్భాల్లో కొత్తగా రిజర్వేషన్స్ ఇవ్వాలంటే విశ్వసనీయమైన గణాంకాలు వుండాలని ఇది రాజ్యాంగ అనివార్యం అని ప్రభుత్వానికి సూచించింది.కేంద్ర హొం మంత్రిత్వ శాఖ' సెన్సెస్ కమిషనర్ కేంద్ర గణాంక కార్యాలయం జాతీయ గణాంక కమీషన్ల సమన్వయంతో జనగణనలో బాగంగా కులగణన చేపట్టడానికి కార్యాచరణ ప్రణాళికను అమలు చెయ్యాలి.ప్రభుత్వం ఆధునిక డిజిటల్ టెక్నాలజీ కృత్రిమ మేదాను ఉపయోగించి కులాల వారి డాటా సమాచారాన్ని సేకరించాలి.జాతీయ గణాంక కమీషన్కు చట్టబద్ధత స్వతంత్ర ప్రతపత్తి కలిపించాలి.జనగణన కులగణను నిర్దిష్ట కాల వ్యవధిలో నిర్వహించే విధంగా చట్టం చెయ్యాలి. జనగణనలో కుల గణన రాజ్యాంగ అనివార్యత ఏ ఏకులాలు ఎంత మేరకు లబ్ధి పొందాయి. వాటి సామాజిక ఆర్థిక స్థితి గతులు ఏమిటి? ఆయా వ్యవస్థల్లో వారి ప్రాతినిధ్య ఎలా వుంది? రాజ్యాంగంలో వారికి ఇచ్చిన హక్కులు ఏ మేరకు నెరవేరాయి! ఉల్లంఘించబడ్డాయా? సమీక్షించాలి.

# పోలీస్ అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి : జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల.



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 21 (భారత శక్తి):మంగళవారం పోలీస్ అమరవీరుల దినం సందర్భంగా నిర్మల్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ అమరవీరుల వారోత్సవాల కార్యక్రమానికి లిజిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ముఖ్య అతిథిగా హాజరై పోలీస్ అమరవీరుల స్మారక స్థూపం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి, అమరవీరులకు ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...దేశ సరిహద్దు భద్రతలో సైనికుడు ఎంత కీలకమో, రాష్ట్ర భద్రతలో పోలీసు కూడా అంతే కీలకమని అన్నారు.పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజా అవసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ, లిపోలీస్ వ్యవస్థలి అన్నారు.శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. శాంతి భద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. అక్టోబర్ 21 యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, 1959 చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పిగొట్టిన రోజు ఇది. ఈ సమరంలో కొంత మంది పోలీసులు అమరులయ్యారు.విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ యోధుల త్యాగాలను స్మరించుకుందాం. దేశ సరిహద్దుల్లో సైనికులు అమరులైన రోజు ఇది. 1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పదిమంది సిఆర్‌పిఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించారు. వారి స్మృతి చిహ్నంగా జరుపుకుంటున్నదే అమరవీరుల దినం.వీరమరణం పొందిన త్యాగమూర్తుల కుటుంబాల సంక్షేమాన్ని మరియు వారికి ఆర్థిక పరమైన ప్రయోజనాలను సర్వస్వం లభింపచేయడం, ఆయా కుటుంబాలకు మానసిక బలాన్ని అందించటమే పోలీసు అమర వీరులకు మనం అందించే నిజమైన నివాళి.పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది, ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయింది కాదు, ఇరవై నాలుగు గంటల ఉద్యోగం ఒక్క పోలీసు ఉద్యోగమే, పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేము, ప్రతి ఒక్కరు ఏ ఆపదకైనా ఆశ్రయించేది పోలీసులనే, ప్రభుత్వం అంటే ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసే, అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో పోలీసులే ముందుంటారు, దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు అని అన్నారు. శాంతిభద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్ళను నియంత్రించడం పోలీసు కర్తవ్యం, అంతర్గత భద్రతను కాపాడే పనిలో పోలీసులు ప్రాణాలు సైతం అర్పిస్తున్నారు.ఈ సందర్భంగా త్యాగమూర్తుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైన%శీ%త త్వరగా పరిష్కరిస్తాము అని తెలిపారు.అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించారు. అనంతరం పోలీసు వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ పోలీస్ అమరవీరులకు రెండు నిమిషాలు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఒక్కొక్కరిగా వచ్చి అందరూ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు.ఈ సంవత్సరం అమరులైన వారి పేర్లను/ రోల్ ఆఫ్ హానర్ ను అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి చదివారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా జి.జానకి షర్మిల తో పాటు, అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ , నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐ లు, ఆర్.ఎస్ఐ లు, డీపీఓ సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డికి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 21:

హైదరాబాద్ లో లైసెన్స్ డ్ సర్వేయర్ల కు సర్టిఫికెట్ ప్రధాన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పుష్ప గుచ్ఛం ఇచ్చి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.



## దీపం చైతన్యానికి ప్రతిరూపం

నీ చుట్టూ ఆవరించి ఉన్న
కారు చీకట్లను తొలగించే
చిరుదివ్వెవు కావాలని
దీపం నీకు ప్రబోధిస్తుంది–
తమస్సు నుండి ఉషస్సు వరకు
మృత్యువు నుండి అమరత్వం వరకు
నీ జాతిని, నీ దేశాన్ని నడిపించమని
దీపం నీకు ప్రబోధిస్తుంది–
అన్యాయం అక్రమం చీకట్లు
అలుముకున్న ఈ సమాజానికి
నీవు ఒక క్రాంతి రేఖవు కావాలని
దీపం నీకు ప్రబోధిస్తుంది–
నిరాశ నిస్తేజాలతో దశ దిశ తప్పి
పయనిస్తున్న ఈ భారత దేశానికి
భారత శక్తి పుత్రుడవు కావాలని
దీపం నీకు ప్రబోధిస్తోంది–
అందుకే ఓ నేస్తం..!
నీ హృదయ ప్రమిదలో
సాధన చమురు నింపి
జ్ఞాన దీపాలన్నో వెలిగించాలని
దీపం నీకు ప్రబోధిస్తుంది–
కోటి కోటి దీప కాంతులతో
ఈ యావత్తు జగత్తును
తేజోమయం చేయాలని
దీపం నీకు ప్రబోధిస్తుంది–
నీలో వినూత్న చైతన్యపు
కాంతులను ప్రసరింపజేస్తుంది
నిన్ను కర్తవ్యోన్ముఖుని చేస్తుంది
నిన్ను లక్ష్యానికి చేరువ చేస్తుంది

"కవితా కళా ప్రపూర్ణ"
చౌదూరి నరసింహారావు
ప్రజాకవి కాళోజీ పురస్కార గ్రహీత
కవి,పత్రికారచయిత,విమర్శకుడు

# అత్యధిక గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించిన శివాలి

## – మరో రెండు సరికొత్త రికార్డులు
## – ఇప్పటివరకు 21 గిన్నిస్ రికార్డులతో మరో రికార్డ్



నంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి,అక్టోబర్ 21 :హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థిని శివాలి జోహ్రి శ్రీవాస్తవ (స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, 2016–2020 బ్యాచ్ సీఎస్ఈ), ఆమె తల్లిదండ్రులు కవితా జోహ్రి శ్రీవాస్తవతో కలిసి ప్రపంచంలోనే అతిపెద్ద ఓరిగామి ప్రదర్శన చేసి రెండు సరికొత్త గిన్నిస్ వరల్డ్ రికార్డులను సాధించారు. ఈ తాజా విజయంతో, శివాలి మొత్తం 21 గిన్నిస్ వరల్డ్ రికార్డులకు చేరుకుని, మనదేశంలో అత్యధిక సంఖ్యలో గిన్నిస్ రికార్డులు కలిగి ఉన్న వ్యక్తిగా ఆమె నిలిచింది.గతంలో శివాలి 19 గిన్నిస్ రికార్డులు సాధించిన విషయం విదితమే. వాటిలో 1,251 చేతితో తయారు చేసిన కాగితపు బొమ్మలు, 7,011 క్విల్డ్ పువ్వులు, 2,111 పేపర్ క్విల్డ్ బొమ్మలు, 3,501 ఓరిగామి తిమింగలాలు, 2,100 పెంగ్విన్లు, 6,132 సిట్రస్ పండ్లు, 6,001 తిమింగలాలు, 2,500 పెంగ్విన్లు, 1,993 మాపుల్ ఆకులు, 6,500 గబ్బిలాలు, 5,500 కార్లు, 3,400 డైనోసార్లు, 1,900 కుక్కలు, 3,400 నెమళ్ళు, 3,200 పందులు, 4,400 చొక్కాలు, 2,200 క్విల్డ్ బొమ్మలు, 3,200 సీల్స్, 3,400 రిబ్బన్ టైలు ఉన్నాయి.ఇవేగాక, 15 అసిస్ట్ వరల్డ్ రికార్డులు, నాలుగు యూనిక్ వరల్డ్ రికార్డులను కూడా శివాలి సాధించి, తన అసమానమైన సృజనాత్మకత, పట్టుదల, కళ పట్ల మక్కువను ప్రదర్శిస్తోంది.గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం–క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, గణిత శాస్త్ర ఆచార్యుడు డాక్టర్ డి. మల్లికార్జునరెడ్డి, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు శివాలి అసాధారణ విజయాలను ప్రశంసించి, అభినందనలు తెలియజేశారు.హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థిని శివాలి జోహ్రి శ్రీవాస్తవ (స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, 2016–2020 బ్యాచ్ సీఎస్ఈ), ఆమె



తల్లిదండ్రులు కవితా జోహ్రి శ్రీవాస్తవతో కలిసి ప్రపంచంలోనే అతిపెద్ద ఓరిగామి ప్రదర్శన చేసి రెండు సరికొత్త గిన్నిస్ వరల్డ్ రికార్డులను సాధించారు. ఈ తాజా విజయంతో, శివాలి మొత్తం 21 గిన్నిస్ వరల్డ్ రికార్డులకు చేరుకుని, మనదేశంలో అత్యధిక సంఖ్యలో గిన్నిస్ రికార్డులు కలిగి ఉన్న వ్యక్తిగా ఆమె నిలిచింది.గతంలో శివాలి 19 గిన్నిస్ రికార్డులు సాధించిన విషయం విదితమే. వాటిలో 1,251 చేతితో తయారు చేసిన కాగితపు బొమ్మలు, 7,011 క్విల్డ్ పువ్వులు, 2,111 పేపర్ క్విల్డ్ బొమ్మలు, 3,501 ఓరిగామి తిమింగలాలు, 2,100 పెంగ్విన్లు, 6,132 సిట్రస్ పండ్లు, 6,001 తిమింగలాలు, 2,500 పెంగ్విన్లు, 1,993 మాపుల్ ఆకులు, 6,500 గబ్బిలాలు, 5,500 కార్లు, 3,400 డైనోసార్లు, 1,900 కుక్కలు, 3,400 నెమళ్ళు, 3,200 పందులు, 4,400 చొక్కాలు, 2,200 క్విల్డ్ బొమ్మలు, 3,200 సీల్స్, 3,400 రిబ్బన్ టైలు ఉన్నాయి.ఇవేగాక, 15 అసిస్ట్ వరల్డ్ రికార్డులు, నాలుగు యూనిక్ వరల్డ్ రికార్డులను కూడా శివాలి సాధించి, తన అసమానమైన సృజనాత్మకత, పట్టుదల, కళ పట్ల మక్కువను ప్రదర్శిస్తోంది.గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం–క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, గణిత శాస్త్ర ఆచార్యుడు డాక్టర్ డి. మల్లికార్జునరెడ్డి, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు శివాలి అసాధారణ విజయాలను ప్రశంసించి, అభినందనలు తెలియజేశారు.

# సమాజంలో రోజురోజుకీ పోలీసు బాధ్యత పెరుగుతున్నది - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

## –నేటి ప్రశాంత సమాజం పోలీసు త్యాగఫలం – జిల్లా ఎస్పీ నరసింహ

సూర్యాపేట, భారతశక్తి ప్రతినిధి, అక్టోబర్ 21:సూర్యాపేట జిల్లా పోలీస్ అమరవీరుల కుటుంబాలకు 200 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లు పట్టాలు అందజేశారు.పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు పోలీసు అమరవీరులకు ఘనమైన నివాళి ఘటిస్తూ వారి స్మృతిలో పరేడ్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఐఏఎస్ హాజరై జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ తో కలిసి పోలీసు అమరవీరులకు పుష్ప గుచ్చాలతో శ్రద్ధాంజలి ఘటించారు. పోలీసు సిబ్బంది, అధికారులు తమ స్మృతి పరేడ్‌తో నివాళులు అర్పించారు, పోలీస్ అమరవీరుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని వారి సంక్షేమానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ ఎస్పీ తెలిపారు, 2015 సం. ఏప్రిల్ ఒకటవ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రం కొత్త బస్టాండ్ వద్ద ఉగ్రవాదుల దాడిలో అమరులైన కానిస్టేబుల్ లింగయ్య హెూంగార్డు మహేశ్వర్ కుటుంబాలకు 200 గజాల చొప్పున ఇంటి స్థలాన్ని కేటాయించి వారికి పట్టా అందించారు. జిల్లాలో అమరులైన హెడ్ కానిస్టేబుల్ బడే సాహెబ్, కానిస్టేబుల్ లింగయ్య హెూంగార్డు మహేశ్వర్ ల పిల్లల్లకు చదువుల ఖర్చులకు గాను జిల్లా కలెక్టర్ నిధుల నుండి ఆర్థిక సహాయం అందించారు. పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు హాజరై తమ కన్నీళ్లతో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గత సంవత్సర కాలంలో దేశవ్యాప్తంగా శాంతిభద్రతల రక్షణ ప్రజల రక్షణలో విధులు నిర్వర్తిస్తూ అసాంఘిక శక్తుల చేతుల్లో అమరులైన 191 మంది పోలీసు జవాన్లను స్మరించడం జరిగినది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోజూ రోజుకు సమాజంలో పోలీసు బాధ్యత పెరుగుతుంది, బాధ్యతలకు అనుగుణంగా పోలీసు సిబ్బంది కూడా అన్ని పరిస్థితులకు ఎదురు నిలుస్తూ జిల్లాలో పోలీసు సిబ్బంది బాధ్యతగా విధులను నిర్వర్తిస్తున్నారన్నారు. దేశంలో రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా జీవించాలి అంటే పోలీసు సిబ్బంది త్యాగాలు చేయక తప్పదు, పోలీసు విధులకు సహకరిస్తూ వారి కుటుంబాలు కూడా త్యాగాలు చేస్తున్నాయి అన్నారు.అమరులైన పోలీసుల కు అందరికీ ఘనంగా శ్రద్ధాంజలి తెలుపుతున్నాను. పోలీసుల అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం అన్నారు. పోలీస్ సిబ్బంది ప్యాషన్ తో పనిచేస్తున్నారని ప్రజలకు ఎల్లప్పుడూ రక్షణ కల్పించడంలో అహర్నిశలు కృషి చేస్తున్నారు అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నదని అన్నారు. శత్రువులతో పోరాడుతూ రక్షణ కల్పిస్తున్నారని సూచించారు.1959 అక్టోబర్ 21వ తేదీన లడక్ సరిహద్దు ప్రాంతంలో హాట్‌స్ప్రింగ్ ప్రాంతం వద్ద జరిగిన జవానుల విరోచక పోరాటాన్ని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. విధుల నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల ప్రతి ఒక్కరికి నివాళులు పెట్టిస్తున్నానని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని తెలిపారు. జిల్లాలో ఉన్న పోలీసు అమరవీరుల కుటుంబాలకు



ఎల్లప్పుడూ సహకారాలు అందించడానికి జిల్లా ఎస్పీ తో కలిసి కృషి చేస్తానని తెలిపారు.

ఈ సందర్భంగా లిజిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూలి రెండు రోజుల క్రితం నిజామాబాద్ జిల్లాలో నేరస్తుని దాడిలో అమరుడైన కానిస్టేబుల్ ప్రమోద్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రజల తరఫున జిల్లా పోలీస్ శాఖ తరఫున ఘనమైన నివాళి ఘటిస్తున్నానని తెలిపారు. నేటి ప్రశాంత సమాజం పోలీసు అమరవీరుల ప్రాణాల త్యాగ ఫలితమేనని, శాంతిభద్రతలు కాపాడుటలో పోలీసు 24 గంటలు నిర్విరామంగా పనిచేస్తూ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ప్రజలకు రక్షణ కల్పిస్తున్నారు, తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు నక్సలైట్ల ప్రభావం తగ్గడంలో, తగ్గించడంలో పోలీసుల విరోచిత కృషి, పోలీసుల ప్రాణ త్యాగ ఫలితమే అన్నారు.ప్రభుత్వ సహాయంతో శాంతిభద్రతలను కాపాడటంలో పోలీసులు అన్ని విధాలుగా కృషి చేస్తున్నారు, మునుముందు కూడా శాంతి భద్రతలను కాపాడటంలో ప్రాణాలను సైతం లెక్క చేయక పని చేస్తాము. గుండెలు పిండేసే సంఘటనను సైతం లెక్క చేయక అసాంఘిక శక్తులు తో పోరాడి కుటుంబాలను సైతం వదిలి విరోచిత పోరాటం చేశారన్నారు. శాంతి భద్రతలను కాపాడటం కోసం పోలీసు సిబ్బంది నిర్విరామంగా పనిచేస్తూ వారి జీవితాలను సైతం లెక్కచేయడం లేదు, ప్రజలకు భద్రత భావం కల్పిస్తున్నాం, రాత్రి, పగలు, ఎండ, వాన లాంటి వాతావరణ పరిస్థితులను లెక్క చేయక ముందుకు సాగుతున్నారు, పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సంక్షేమాలకు కృషి చేస్తాము, పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ జిల్లా వ్యాప్తంగా అక్టోబర్ 31వ తేదీ వరకు పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. ఫ్లాగ్ డే కార్యక్రమాల్లో ప్రజలు పౌరులు అధికారులు ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు అందరూ భాగస్వామ్యమై అమరవీరులకు నివాళులు ఘటించాలి అని కోరారు.స్మృతి పరేడ్ కమాండర్ గా ఆర్ఎస్ఐ అశోక్ వ్యవహరించగా, జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి 191 మంది పోలీస్ అమరుల పేర్లను స్మరించారు.ఈ కార్యక్రమం నందు జిల్లా అధనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, డి.ఎస్.పి ప్రసన్నకుమార్, డిఎస్పి నర్సింహ చారి, డిఎస్పి రవి, ఏవో మంజు భార్గవి, పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు, సిఐలు శివశంకర్, రాజశేఖర్, నాగేశ్వరరావు, నరసింహారావు, వెంకటయ్య, రామకృష్ణా రెడ్డి, ప్రతాప్, అర్ఎస్సైలు ఎం.అశోక్, కె అశోక్, సురేష్, సాయిరాం, రాజశేఖర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# మైసూరు స్టేషన్‌లో తల్లులు మరియు పిల్లల కోసం నర్సింగ్ రూమ్‌ను ప్రారంభించిన భారతీయ రైల్వేలు

భారతశక్తి ప్రతినిధి,హైదరాబాద్, అక్టోబర్ 21:

ప్రాజెక్ట్ ఆయుష్మాన్ లో భాగంగా , నైరుతి రైల్వే(సౌత్ వెస్ట్రన్) రైల్వే ప్లాట్‌ఫామ్ 2 వద్ద మొట్టమొదటిసారిగా ప్రయాణించే తల్లులకు గౌరవం, సౌకర్యం మరియు గోప్యతను అందించడానికి నర్సింగ్ రూమ్ సౌకర్యాన్ని ప్రారంభించిందని దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి ఎ. శ్రీధర్ తెలిపారు.

భారతీయ రైల్వేలు కరుణతో సౌకర్యాన్ని మిళితం చేసే హృదయపూర్వక చర్యలో భాగంగా, చారిత్రాత్మక మైసూరు రైల్వే స్టేషన్‌లోని ప్లాట్‌ఫారమ్ 2 వద్ద ఒక ప్రత్యేక నర్సింగ్ గదిని ఆవిష్కరించాయి – ఇది పాలిచ్చే తల్లులు మరియు శిశువులకు నిశ్శబ్ద, పరిశుభ్రమైన మరియు సురక్షితమైన స్థలాన్ని కేటాయించిందని అన్నారు.

ప్రయాణాన్ని మరింత కలుపుకొని, ఆలోచనాత్మకంగా మరియు మానవీయంగా మార్చాలనే భారతీ య రైల్వేల నిరంతర లక్ష్యంలో భాగంగా, లేడీస్ సర్కిల్ ఇండియా సహకారంతో "ప్రాజెక్ట్ ఆయుష్మాన్" కింద ఈ ప్రయాణీకులకు అనుకూలమైన సౌకర్యం ప్రారంభించబడిందని తెలిపారు.

ముఖ్యంగా ఎక్కువసేపు విశ్రాంతి తీసుకునేటప్పుడు, రాత్రిపూట అనుసంధానంలను తీసుకునేటప్పుడు లేదా పండుగ రద్దీ సమయంలో శిశువులతో ప్రయాణించడం వలన తల్లులు బాగా అలసిపోతారు . ఇప్పటివరకు, చాలా మందికి నర్సింగ్ లేదా బేబీ కేర్ కోసం ప్రైవేట్ స్థలాలు లేకుండా పోయాయి.

కొత్తగా ప్రారంభించబడిన ఈ నర్సింగ్ గది:

తల్లులకు గోప్యత మరియు గౌరవాన్ని అందిస్తుంది

ఎయిర్ కండిషన్ చేయబడి, బాగా వెలుతురుతో ఉంది.

అధిక పరిశుభ్రత ప్రమాణాలను నిర్వహిస్తుంది

రద్దీగా ఉండే ప్లాట్‌ఫామ్‌లకు దూరంగా సురక్షితమైన స్థలాన్ని అందిస్తుందని అన్నారు.

భారతీయ రైల్వేలు సౌకర్యాన్ని జాగ్రత్తతో కలపడం ద్వారా ఆధునిక రైలు ప్రయాణం నుండి ప్రయాణికులు ఆశించే దాని కంటే అధికంగా ప్రమాణాల స్థాయిని పెంచుతోందని దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి ఎ. శ్రీధర్ తెలిపారు.

## బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారు: టీఆర్పీ రాష్ట్ర కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్

సూర్యాపేట, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 21:

తెలంగాణ రాష్ట్రంలో బీసీలను ఓటు బ్యాంకు గానే



కొందరు రాజకీయ నాయకులు చూస్తున్నారని టిఆర్పి రాష్ట్ర కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.రాజకీయ పార్టీలు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూసి, వారి నిజమైన అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు.ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిన బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 9 మోసపూరిత కుట్రగా పేర్కొంటూ, బీసీల హక్కులను హరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీసీలు విద్య, ఉపాధి, రాజకీయ రంగాలలో వెనుకబడిపోవడానికి కారణం అన్ని పార్టీల నిర్లక్ష్యమేనని, బీసీలకు నిజమైన న్యాయం జరగాలంటే వారు ఐక్యంగా నిలబడాలి అని జానయ్య యాదవ్, పిలుపునిచ్చారు.టీఆర్పీ పార్టీ ఎల్లప్పుడూ బీసీల హక్కుల కోసం నిత్యం పోరాడుతుందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన బిసి బంద్ పాక్షికంగా విజయవంతమైందని, అయితే మెజార్టీ బిసి ఓట్లతో గెలిచిన నాయకులు కూడా బంద్ కార్యక్రమంలో పాల్గొనకపోవడం దురదృష్టకరమని అన్నారు.బీసీలను మోసం చేసే కుట్రలు ఎంత జరిగినా,మా పోరాటం ఆగదు.బీసీలకు వారి గౌరవం,హక్కులు సాధించే వరకు టీఆర్పీ నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుంది" అని వట్టె జానయ్య యాదవ్, స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టీ అర్ పి నాయకులు చాంద్ పాషా,మీర్ అక్బర్ , కుంభం నాగరాజు,అన్నపర్తి రాజేష్, ఆవుల అంజయ్య, శివ , బొమ్మగాని సైదులు గౌడ్, వల్లాల సైదులు, సైదులు, మల్లేష్, , సుమన్, కోటి, వల్లాల బుచ్చయ్య, గుంటూరు విజయ్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఈత అనేది సకల ఆరోగ్య ప్రదాయిని–చాగంటి

ఖమ్మం బ్యూరో, భారత శక్తి, అక్టోబర్ 21: ఖమ్మం నాగార్జున సాగర్ ఎడమ కాలువ ఈత సంఘం ఆధ్వర్యంలో ఆదివారం తెల్దారుపల్లి నుండి దానవాయిగూడెం వరకు భారీ ఈత ర్యాలీ నిర్వహించడం జరిగింది.12కిలోమీటర్లు దూరం జరిగిన ఈత ర్యాలీ లో 3సంవత్సరాల చిన్నారుల నుండి 70సంవత్సరాల వయసు గల వృద్ధులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ప్రతి రోజు ఈత కొట్టడం వల్ల మంచి శరీర సౌష్టవం తో పాటు అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండొచ్చు అని ఈత మిత్రులు తెలిపారు. ముఖ్యంగా యువత ను ఈత వైపు మళ్లించేందుకు ప్రతి సంవత్సరం ఈత ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఆదివారం తెల్దారుపల్లి నుండి ప్రారంభమై గొల్లగూడెం, ముత్తగూడెం, పల్లెగూడెం మీదుగా దానవాయిగూడెం వరకు 12కిలోమీటర్లు ఈత కొడుతూ ర్యాలీ నిర్వహించడం జరిగింది అన్నారు. ఈత సంఘం అధ్యక్షులు చాగంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈత నేర్చుకోవాలని అన్నారు . 200మంది ఈ ర్యాలీ లో పాల్గొన్నారు.ఈ ఈత కార్యక్రమం లో లెఫ్ట్ కానల్ స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు చాగంటి వెంకటేశ్వరావు, సంఘం సభ్యులు గోపాలపురం వెంకటాచారి, బండి వెంకటేశ్వరావు, మండేపూడి వెంకటేశ్వరావు, అనుమోలు రామిరెడ్డి, కొమ్ము విజయ్ చందర్, బోజెడ్ల ప్రభాకర్ రావు,టేకుమట్ల హుస్సేన్, ప్రింట్ ప్రసాద్, సత్యనారాయణ, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దీపావళి పర్వదిన వేడుకలు



జిన్నారం, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 21:

జిన్నారం మున్సిపాలిటీలో సోమవారం దీపావళి పర్వదిన వేడుకలను ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా వ్యాపార సముదాయాలతో పాటు గృహాలలో కాంతులు వెదజల్లేలా దీపాలను ఏర్పాటు చేశారు. అనంతరం సాంప్రదాయబద్ధంగా దొంతుల కొలువు ఏర్పాటు చేసి...లక్ష్మీదేవిని కొలుస్తూ కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటి ముంగిళ్ళలో పూలతో రంగవల్లుల మధ్యన ప్రమిదలు వెలిగించారు. సకల శుభాలను కలిగించాలంటూ లక్ష్మీదేవిని వేడుకున్నారు. అనంతరం తీపి పాయసాలను ఆరగించి, పిల్లలు పెద్దలు టపాకాయలు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. టపాకాయల శబ్దాలతో జిన్నారం మున్సిపాలిటీలోని అన్ని గ్రామాలు దద్దరిల్లిపోయాయి. ప్రతి ఇంటా దీపావళి వెలుగులతో శోభాయ మానంగా మారాయి.

## చిన్నారులతో దీపావళి సంబరాలలో ప్రిథ్వీరాజ్



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 21:

ఎండిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి దీపావళి పండుగ రోజు చిన్నారులకు ఆనందం పృధ్వీరాజ్ పంచారు. ఈ సంవత్సరం కూడా అదే ఆనందాన్ని పునరావృతం చేశారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని బొల్లారంలోని డిజైర్ సొసైటీలో ఉంటున్న అనాధ చిన్నారులకు టపాకాయలు పంపిణీ చేస్తూ, వారు ఉత్సాహంగా పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఫౌండేషన్ ద్వారా ప్రతి సంవత్సరం నిర్వహించబడే ఈ కార్యక్రమాలు సమాజంలో ఆనందం, సానుకూలతను పెంపొందించడంలో సహాయపడుతున్నాయి. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ చిన్నారుల చిరునవ్వుకన్నా విలువైనది ఏమీ లేదు. వారి ఆనందం నాకు దీపావళి వెలుగుల్లా అనిపిస్తుంది అని చెప్పారు. చిన్నారులు హర్షంతో ప్రిథ్వీరాజ్ కి థాంక్యూ అన్నా హ్యాపీ దీపావళి అని కృతజ్ఞతలు తెలిపారు.

## చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీమంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,అక్టోబర్ 21 (భారత శక్తి):దీపావళి సందర్భంగా చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని మాజీమంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్ చార్మినార్ లోని భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని. రాష్ట్ర ప్రజలందరికీ మరొక్కసారి దీపావళి పండుగ శు భాకాంక్షలు తెలిపారు.అమ్మవారి ఆశీర్వాదంతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించడం జరిగింది. తెలంగాణా అంటేనే మతసామరస్యానికి ప్రతీక, తెలంగాణా రాష్ట్రం ఇంకా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని రాష్ట్ర ప్రజల శాంతి, సుఖసంపద, అభ్యున్నతి కోసం అమ్మవారిని ప్రార్థించడం జరిగిందన్నారు.

## మత్తు" లో తూగుతున్న యువత"

### "మత్తుకు చిత్తవుతున్నవిద్యార్థులు మరియు యువత"

### "డ్రగ్స్ కు బానిస కావొద్దు...భవిష్యత్ నాశనం చేసుకోవద్దు"

ఉడుకు రక్తం, ఉక్కు నరాలతో ఉరకలెత్తే యువతరమే ఏ దేశానికైనా సహజ వనరులను మించిన బలమైన సంపద. యువత ఆరోగ్యంగా,పటిష్టంగా సక్రమమైన మార్గంలో ఉన్నప్పుడు ఆ దేశం అభివృద్ధి సాధించడం చాలా సులభం.మన దేశముతో పాటు ప్రపంచంలో అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాలను తీసుకుంటే ఎక్కడైనా యువతరానిదే కీలకపాత్ర. అధిక శాతం మంది యువ జనాభాతో ప్రపంచంలోనే నవ యువదేశంగా కీర్తించబడుతున్న మనదేశం అభివృద్ధి దిశగా సాగుతోంది. అయితే అద్భుతాలను సృష్టించాల్సిన ఈ యువశక్తి ఇప్పుడు "మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాల" బారిన పడి నిర్వీర్యంగా మారడం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా విద్యార్థి దశలో చెడు వ్యసనాల బారిన పడి,యువకులు తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసు కుంటున్నారు. కాలేజీలు,విశ్వవిద్యాలయాల్లో విచ్చలవిడిగా దొరుకుతున్న డ్రగ్స్, పెరిగి పోతున్న "మద్యం" అలవాటు, వారి జీవిత గమ్యాన్ని పతనం వైపు నడిపిస్తున్నాయి.ఈ మధ్య హై స్కూల్ స్థాయి విద్యార్థులు కూడా "గంజాయికి" అలవాటుపడ్డారని వార్తను చూస్తే భావిభారత పౌరులుగా ఎదగాల్సిన యువతరం ఎటువైపు వెళుతుందో తెలియని పరిస్థితి ఉంది.మన తెలుగు రాష్ట్రాలతో పాటు దేశములో ఇప్పుడు అందరినీ ఆందోళనకు గురిచేస్తున్న విషయం "డ్రగ్స్". మరింత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే వీటికి అధిక శాతం మంది "విద్యార్థులు" బానిసలుగా మారడటం.సరదాగా స్నేహితులతో మొదలు పెట్టిన ఈ అలవాటు చివరకు వారిని బానిసలుగా మార్చి,పరువు ప్రతిష్టలను తీసి అర్ధాంతరంగా జీవితాన్ని కోల్పోయే పరిస్థితికి తీసుకువస్తుంది.విద్యార్థులకు యువకులకు డ్రగ్స్ ను మొదట తక్కువధరలో ఇచ్చి, అలవాటు అయిన తర్వాత ఎక్కువ ధరలకు అమ్మడంతో వాటిని కొనే స్తోమత లేక దొంగతనాలకు అలవాటు పడి అక్రమ మార్గములో డబ్బులు సంపాదించడానికి ప్రయత్నించి కటకటాల పాలైపోతున్నారు కొందరు యువకులు. కొన్నేళ్ల క్రితం వరకూ హైదరాబాద్ లాంటి పట్టణాలలో మరియు కొన్ని విశ్వ విద్యాలయాలకు మాత్రమే పరిమితమైన డ్రగ్స్ భూతం ఇప్పుడు శరవేగంగా విస్తరించి పట్నం నుండి పల్లెలకు విస్తరించింది. ధనవంతులు, గ్లామర్ ఫీల్డ్ లో ఉన్నవారికి మరియు విశ్వవిద్యాలయాల్లో కొంత మందికి పరిమితమైన ఈ డ్రగ్ సంస్కృతి, గ్రామాల్లోకి మరియు పాఠశాల విద్యార్థుల వరకు రావడమే అందరికీ ఆందోళన కలిగిస్తోంది.ఈ మధ్య గ్రామాల్లో కొందరు విద్యార్థులు గంజాయి సేవిస్తూ, అమ్ముతూ పోలీసులకు చిక్కడంతో డ్రగ్స్ వినియోగంతో పాటు గంజాయి వాడకమూ అధికంగా పెరిగిందనే అసలువిషయం బయటపడింది.

**"తల్లిదండ్రుల పర్యవేక్షణ చాలా ముఖ్యం"** కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగానే విద్యార్థులకు డ్రగ్స్ అలవాటు చేయిస్తున్నారని,ఇటువంటి వాళ్ల వలలో చిక్కుకోకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలనీ తల్లిదండ్రులు కూడా ఎప్పుడికప్పుడు పిల్లలను గమనిస్తూ ఉండడం వల్ల కొంతవరకైనా అరికట్టవచ్చని నిపుణులు అంటున్నారు.ఒక విద్యార్థి ఇంటి నుంచి బయటకు వెళ్లిన దగ్గర్నుంచి స్కూల్లో అతనేం చేస్తున్నాడు? స్నేహితులు ఎలాంటివారు? బయట ఏం చేస్తున్నాడు? ఇలాంటి విషయాలను తల్లిదండ్రులు అప్పుడప్పుడూ ఒక కంట కనిపెడుతూ ఉండాలి. పిల్లలపై నమ్మకం ఉంచడం ముఖ్యమే కానీ, పూర్తిగా పర్యవేక్షణ లేకుండా ఉండటం మంచిది కాదనీ , ప్రస్తుతం చాలా మంది తల్లిదండ్రులు ఇద్దరూ వాళ్ల వాళ్ల పనుల్లో బిజీ అయిపోయి పిల్లలను పట్టించు కొకపోవడం వల్ల,ఇలాంటి అలవాట్లు చేసుకొని భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, పిల్లలకు కష్టాలు తెలువకుడదని అడిగిన వెంటనే, బైక్ ,పాకెట్ మనీ ఇవ్వడం వల్ల విలాస వంతమైన లైఫ్ స్టైల్ కు అలవాటు పడి, చాలా మంది విద్యార్థులు మరింత ఆనందం కోసం డ్రగ్స్, మద్యపానం,గంజాయి వంటి వాటికి బానిసలుగా మారుచున్నారు.వీటికి బానిసలుగా మారి, విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకుని జీవచ్ఛవాలుగా మారుతున్నారు.

# భారతీయ రైల్వేల అర్ధరాత్రి అద్భుతం

భారత శక్తి ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్ 21:

పోగొట్టుకున్న గడియారం, 40 నిమిషాలలో కనుకోవడం %a% అంకితభావంలో ఒక పాఠం అని దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి ఎ. శ్రీధర్ తెలిపారు.

ప్రజా సేవ తరచుగా సందేహాలతో నిండిన కాలంలో, ఒక సాధారణ రైలు ప్రయాణంలో ప్రతిస్పందన, సామర్థ్యం మరియు మానవ అంకితభావానికి అసాధారణ ఉ దాహరణగా నిలచింది - దక్షిణ రైల్వేలు మరియు రైల్వే రక్షణ దళం (ఆర్.పి.ఎఫ్) సౌజన్యంతో.

సంఘటన 17 అక్టోబర్ 2025న, వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణంచేస్తున్న ఒకప్రయాణికుడు తన ప్రయాణం తర్వాత రాత్రి 11:00 గంటలకు ఎగ్మోర్ స్టేషన్‌కు చేరుకున్నారు. ఇంటికి చేరుకున్న తర్వాతే, రైలు రెస్ట్‌రూమ్‌లో ఒక చేతి గడియారం వదిలివేయబడిందని ఆయన గ్రహించారు. ఇది సాధారణ లోపం, కానీ అది శాశ్వత నష్టానికి దారితీసేది.బదులుగా, ఇది జరిగింది:

సమయం తీసుకున్న చర్య ఉదయం 12:28 పి. ఎన్. ఆర్ , కోచ్ %a% సీటు వివరాలతో రైల్‌మదద్ లో ఫిర్యాదు నమోదు చేయబడిందని తెలిపారు.

ఉదయం 12:31 సమస్యను నిర్ధారించుకోవడానికి రైల్వే హెల్ప్‌లైన్ నుండి కాల్ చేయబడింది.

ఉదయం 12:34 రైల్వేల నుండిఎస్. ఎం. ఎస్ రసీదు

ఉదయం 12:49 రైలు యార్డ్‌కు తరలించబడిందని ఆర్.పి.ఎఫ్ నుండి కాల్ - వారు కోల్పోయిన వస్తువును వెతకడం ప్రారంభించారు.

ఉదయం 01:12 వాట్సాప్ సందేశం అందింది ం పోయిన చేతి గడియారం ఫోటోలు!

ఉదయం 01:13 గడియారం దొరికిందని నిర్ధారించి, ధృవీకరణ కోరుతూ ఆర్.పి.ఎఫ్ నుండి రెండవ కాల్

తెరవెనుక ఏం జరిగింది? %-% కనుకోవడం వెనుకనున్న నిశ్శబ్ద వీరులు ఒక హెల్ప్‌డెస్క్ ఏజెంట్ అర్ధరాత్రి ఫిర్యాదును ప్రాసెస్ చేశాడు.

ఆర్.పి.ఎఫ్ బృందం స్పందించి సమన్వయం చేసింది.

ఇంకొకరు రైలు స్థితిని తనిఖీ చేసి, అది యార్డ్‌కు తరలించబడిందని నిర్ధారించారు.

యార్డ్ బృందానికి సూచనలు పంపబడ్డాయి.

యార్డ్ సిబ్బంది కోచ్ ఎక్కి వస్తువును కనుగొన్నారు.

ఫోటోలు తీయబడ్డాయి మరియు అంతర్గత వ్యవస్థల ద్వారా తిరిగి పంపబడ్డాయి.

కమ్యూనికేషన్ గొలుసు వేగంగా, సురక్షితంగా మరియు దోషరహితంగా ఉంది.

ప్రయాణీకుడు ప్రతి నవీకరించబడ ప్రయాణీకుడికి ప్రతి దశలోనూ సమాచారం అందించబడింది

తీర్మానం."నిజం చెప్పాలంటే, ఇది ఫిర్యాదు కూడా కాదు - నేను తప్పు చేసాను. అయినప్పటికీ, 40 నిమిషాల్లోనే, ఒక డజను మంది రాత్రంతా దాన్ని పరిష్కరించడానికి పనిచేశారు. అది ప్రతిస్పందించే వ్యవస్థ యొక్క శక్తి." అని దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి ఎ. శ్రీధర్ తెలిపారు.

## పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలు చిరస్మరణీయం: వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)అక్టోబర్21:

శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయం నిలిచిపోతారని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 191మంది పోలీస్ అమరవీరుల పేర్లను అదనపు డీసీపీ రవి చదివి వినిపించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న వరంగల్ పోలీస్ కమిషనర్ తో పాటు శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు,వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డా.సత్య శారద , స్నేహ శబరిష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, ఎన్.డి.పి సి.ఎల్ సి యం డి వరుణ్ రెడ్డి,ఎన్ సి సి గ్రూప్ కమాండర్ కర్నల్ సచిన్ అన్నారావు,

కర్నల్ రవి,డిసిపి అంకిత్ కుమార్, అదనపు డిసిపిలు సురేష్ కుమార్, ప్రభాకర్ రావు శ్రీనివాస్, బాలస్వామి,రెడ్ క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు ఈ. వి శ్రీనివాస్ రావుతో పాటు ఏ.సి.పిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్. ఐలు పోలీస్ . అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాగుచ్చాలు వుంచి నివాళులు అర్పించిన పిదప, ఆర్.ఐ స్పర్జన్ సారధ్యంలో సాయుధ పోలీసులు 'శోక్ శ్రస్త్ చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సేవకోసం తమ ప్రాణాలను ఆర్పించిన పోలీసులు మహానుభావులని, పోలీసు అమరవీరుల చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ, ప్రజల శ్రేయస్సు కోరకు పాటుపడాలని, ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నీతి, నీజాయితీతో పనిచేయాల్సి వుంటుందని పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని, వారు మన మధ్య లేనకున్నా మనం వారిని స్మరిస్తునే వుంటామని, అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై వుందని, వారికి ఎలాంటి సమస్య వున్న వారికి పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం:

జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నుండి మిషన్ హస్పటల్ వరకు నిర్వహించిన ర్యాలీలో శాసన సభ్యులు, పోలీసులు, అధికారులు, సిబ్బంది పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులతో పాటు పోలీసు జాగృతి కళాబృందంసభ్యులు పాల్గొని పోలీసు అమరవీరులకు జోహర్లు అర్పించారు.

## భూపాలపల్లిలో ఘనంగా పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవం



భూపాలపల్లి, భారత శక్తి, అక్టోబర్ 21:

స్మృతి పరేడ్, రక్తదానం, నివాళులు అమరుల త్యాగానికి గౌరవ నివాళి పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవాన్ని పురస్కరించుకుని భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా స్మృతి పరేడ్ నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. జిల్లా పోలీస్ అధికారి శ్రీ కిరణ్ ఖరే, ఐపీఎస్ గారి నేతృత్వంలో కార్యక్రమం విజయవంతంగా సాగింది.దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన 191 మంది పోలీసు అమరవీరుల పేర్లను జిల్లా అదనపు ఎస్పీ శ్రీ నరేష్ కుమార్ గారు గౌరవంగా చదివి వినిపించారు. అనంతరం స్మృతి పరేడ్ నిర్వహించబడింది.ఎస్పీ కిరణ్ ఖరే, ఐపీఎస్ మాట్లాడుతూదేశానికి సేవ చేస్తూ ప్రాణత్యాగం చేసిన నిజమైన వీరులను స్మరించుకునే రోజు ఇది. వారి త్యాగం ఎప్పటికీ మరచిపోలేనిది. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ వారి కుటుంబాలతో పాటు నిలుస్తుంది అని అన్నారు.భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూపోలీసు అమరవీరులు దేశానికి చేసిన సేవ అనితర సాధ్యం. వారి త్యాగం వల్లనే సమాజం శాంతియుతంగా కొనసాగుతోంది. ప్రతి రోజు వారి సేవలను స్మరించుకుంటూ మరింత నిబద్ధతతో విధులు నిర్వర్తించాలిఅని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వారికి ఎస్పీ గారు ధైర్యం చెప్పి సత్కరించారు.తదుపరి భాగంగా, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే గారు మరియు ఎస్పీ గారు ప్రారంభించారు. అనంతరం ఎస్పీ గారు స్వయంగా రక్తదానం చేయడం ద్వారా ఇతరులను ప్రేరేపించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు, సీఐలు,ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, డీపిఒ సిబ్బంది, పోలీస్ సంఘం అధికార ప్రతినిధి యాదిరెడ్డి, మరియు అనేక మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవం ద్వారా అమరుల త్యాగాన్ని స్మరించుకోవడంతో పాటు భవిష్యత్ తరాలకు దేశసేవ విలువను తెలియజేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ వేడుక ప్రతి ఒక్కరినీ భావోద్వేగపరిచింది.


## క్రికెట్ విజేతలకు ట్రోఫీ బహుకరించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్




సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 21:

సంగారెడ్డి జిల్లా కంది మండలం ఇంద్రకరణ్ గ్రామ శివారులోని క్రికెట్ మైదానంలో ఘనంగా జరిగిన అంబేద్కర్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొన్న అన్ని జట్ల ఆటతీరును అభినందిస్తూ,విజేత, రన్నరప్ జట్లకు ట్రోఫీలు, మెడల్స్, నగదు బహుమతులు అందజేశారు.మొదటి స్థానంలో ఇంద్రకరణ్ గ్రామానికి చెందిన గేమ్ చేంజర్ టీం విజతలుగా నిలిచారు.వారికి రూ. 33వేల నగదు ట్రోపి అందజేశారు.రన్నరప్ గా ఇంద్రకరణ్ గ్రామానికి చెందిన అంబేద్కర్ టీం నిలిచింది. వారికి రూ. 22 వేల నగదు ట్రోపి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయని తెలిపారు. యువత తమ ప్రతిభను చూపేందుకు ఇలాంటి టోర్నమెంట్‌లు వేదికగా నిలుస్తాయని, క్రీడలను ప్రోత్సహించేందుకు ఎల్లప్పుడూ ముందు ఉంటామని పేర్కొన్నారు.

## పత్తి రైతులు సిసిఐ లో పత్తి అమ్ముకునుటకు గాను స్లాట్ బుకింగ్ తప్పని సరి : జిల్లా కలెక్టర్



కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) అక్టోబర్ 21: పత్తి రైతులు సిసిఐ లో పత్తి అమ్ముకొనుటకు ముందుగా కాపాస్ కిసాన్ ఆప్ తమ సెల్ ఫోన్ లో డౌన్లోడ్ చేసుకోవాలి.

ముందుగా రైతు నమోదు చేసుకోని, తర్వాత స్లాట్ బుకింగ్ చేసుకోవాలి. జిల్లాలోని మద్నూర్ లో గల జిన్నింగ్ మిల్లు కృష్ణా నాచురల్ ఫైబర్ జిన్నింగ్ మిల్లును ముందుగా సిసిఐ వారు ఎల్1 లో ఎన్నుకొన్నారు. కావున ముందుగా ఈ జిన్నింగ్ మిల్లు మాత్రమే కనబడుతుంది.

రైతులు స్లాట్ బుకింగ్ చేసి ఏ రోజు అనేది తేదీ పైన క్లిక్ చేస్తే ఆమోదం వస్తుంది. ఒక వేళ రైతులు చేసుకొని యెడల ఆ గ్రామం ఏఇఓ ల వద్దకు గానీ, మండల వ్యవసాయ అధికారుల వద్దకు లేదా జిల్లాలోని ఏ ఎమ్ సి ఎస్ వద్దకు వెళ్ళిన స్లాట్ బుకింగ్ చేస్తారు. దీనికి స్మార్ట్ ఫోన్ ఉండాలి. స్మార్ట్ ఫోన్ లేని యెడల సంబంధిత అధికారులు వద్దకు వెళ్తే రైతులకు ఒటిపి వస్తుంది. దానిని రైతులు అధికారులకు చెప్పిన యెడల వారు స్లాట్ బుకింగ్ చేస్తారు. రైతులకు మెసేజ్ రూపంలో ఆమోదం వస్తుంది. స్లాట్ బుకింగ్ లేకుండా సిసిఐ లో అమ్ముకోవడానికి వీలు లేదు. కావున పత్తి రైతులు సిసిఐ లో అమ్ముకోవడానికి స్లాట్ బుకింగ్ చేసుకోండి. 8% మాత్రమే తేమ ఉండేవిధంగా మంచిగా అరబెట్టుకుని రూ.8110/- ఎమ్ ఎస్ పి ధర పొందగలరని ఈ సందర్భంగా జిల్లా ప్రత్తి రైతులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు.


## జగ్గారెడ్డి ఇంట్లో దీపావళి పర్వదిన వేడుకలు

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 21:



సంగారెడ్డి మున్సిపాలిటీలో రామ్ నగర్ లో సోమవారం దీపావళి పర్వదిన వేడుకలను స్థానిక నేత నిర్మల జగ్గారెడ్డి అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.. అనంతరం సాంప్రదాయబద్ధంగా దొంతుల కొలువు ఏర్పాటు చేసి...లక్ష్మీదేవిని కొలుస్తూ కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటి ముంగిళ్ళలో పూలతో రంగవల్లుల మధ్యన ప్రమిదలు వెలిగించారు. సకల శుభాలను కలిగించాలంటూ లక్ష్మీదేవిని వేడుకున్నారు. అనంతరం తీపి పాయసాలను ఆరగించి, పిల్లలు పెద్దలు టపాకాయలు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ప్రతి ఇంటా దీపావళి వెలుగులతో శోభాయ మానంగా మారాయి. ఇందులో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి, భారత శక్తి,అక్టోబర్ 21: తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వేకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వేలో వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారని అన్నారు. భారతదేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేను చేపట్టిందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈ నెల 25 వతేదీ తో ముగుస్తుందని, ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in /telanganarising అనే వెబ్సైట్ ను సందర్శించి తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పోలీస్ అమరుల త్యాగాలు వెలకట్టలేనివి





* **సంస్మరణ దినోత్సవంలో రాచకొండ సిపి**

హైదరాబాద్, అక్టోబర్ 21 (భారత శక్తి): పోలీసు అరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్ అంబర్ పేట హెడ్ క్వార్టర్ లో డీసీపీలతో కలిసి పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, సమాజం ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటుందని అన్నారు.విధి నిర్వహణలో భాగంగా సంఘ విద్రోహ శక్తులతో పోరాడుతూ, అమరులైన పోలీసులను స్మరించుకోవడం, వారి కుటుంబాల త్యాగాలను గుర్తించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యతని గుర్తు చేశారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో తీవ్రవాదుల చేతులలో అమరవీరులైన 16 మంది పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులను సత్కరించి, వారి మంచి, చెడులను తెలుసుకొని మేమున్నామని బరోసా ఇచ్చారు.

**రక్తదాన శిబిరం ఏర్పాటు**

అంబర్పేట్ హెడ్ క్వార్టర్ లో అమరవీరుల జ్ఞాపకార్థం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరంలో రాచకొండ పోలీస్ కమిషనరేట్ నుండి వందలాది పోలీస్ అధికారులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ, అమరవీరుల త్యాగాలు మరువలేనివని వారి జ్ఞాపకార్థంగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డిసిపి పద్మజా, ఎల్బీనగర్ డీసీపీ అనురాధ, డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ అడ్మిన్ ఇందిరా, డీసీపీ విమెన్ సేఫ్టీ ఉషారాణి, డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి, డీసీపీ ట్రాఫిక్ 1 శ్రీనివాస్, డీసీపీ ట్రాఫిక్ 2 శ్రీనివాసులు, సైబర్ క్రైమ్స్ డీసీపీ నాగలక్ష్మి, రోడ్ సేఫ్టీ డీసీపీ మనోహర్, డీసీపీ హెడ్ క్వార్టర్ శ్యామ్ సుందర్, అడిషనల్ డీసీపీలు, ఏసిపిలు తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## సదర్ సమ్మేళనంలో
# పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్, అక్టోబర్ 21 (భారత శక్తి): కొత్తపేట యాదవ సంఘం ఆధ్వర్యంలో మారుతీ నగర్ లో నిర్వహించిన సదర్ సమ్మేళన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యాదవ కులస్తులు ఒక ప్రత్యేకమైన ప్రధాన ఉత్సవంగా ఈ సదర్‌ను నిర్వహించుకుంటారు. అలంకరించిన దున్నపోతులు ఈ ఉత్సవ ప్రత్యేక విశేషమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం విఠల్ రెడ్డి, తోట మహేష్ యాదవ్,లింగాల రాహుల్ గౌడ్, జక్కిడి రఘువీర్ రెడ్డి,యాదవ సంఘం పెద్దలు తోట కృష్ణ యాదవ్, కొత్తపేట యాదవ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్,సురేష్ యాదవ్,గోపాల్ యాదవ్,తోట రాజు యాదవ్, కొరివి శ్రీనివాస్ యాదవ్,తోట ఆనంద్ యాదవ్,తోట రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తున్నారా ?

* **వారిపై ఈసీకి 'సి విజిల్' యాప్ ద్వారా ఫిర్యాదు చేయండి!**

* **సాంకేతికత దన్నుగా కోడ్ ఉల్లంఘనలపై నిఘా**

* **ఫిర్యాదుదారుల వివరాలు గోప్యం..**

* **వంద నిమిషాల్లోనే పరిష్కారం 'సి విజిల్' ప్రత్యేకత**

హైదరాబాద్, అక్టోబర్ 21(భారత శక్తి): మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘనలపై సాంకేతిక దన్నుగా సత్వరమే చర్యలు చేపట్టేందుకు ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా తీసుకొచ్చిన అప్లికేషన్ 'సీవిజిల్'. ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలను గుర్తించేందుకు సివిజిల్ మొబైల్ యాప్ సమర్థవంతమైన సాధనంగా ఎన్నికల సంఘం కూడా అభివర్ణించింది.సాంకేతికత దన్నుగా కంప్లైంట్‌లను 100 నిమిషాల్లో పరిష్కరించడం దీని ప్రత్యేకత.జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక వేళ జరిగే అక్రమాలను పౌరులు ఎప్పటికప్పుడు సీ విజిల్ యాప్ ద్వారా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయవచ్చు. ఎవరైనా కోడ్‌ను ఉల్లంఘించినా కూడా ఆ ఘటనలను ఈ యాప్ ద్వారా తెలియజేయవచ్చు. ఆయా పార్టీల అభ్యర్థులు పంచే డబ్బులు, మద్యం,బహుమతుల వంటి వివరాలను నేరుగా 'సీవిజిల్' యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. అలాగే లౌడ్ స్పీకర్లు వాడినా, మతాలు, కులాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా, పర్మిషన్ లేకుండా ఎన్నికల ర్యాలీలు నిర్వహించినా ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు.ఈ యాప్‌ను గూగుల్, ఆపిల్ ప్లే స్టోర్ల నుంచి డౌన్‌లోడ్ చేసుకొని తమ చుట్టుపక్కల జరుగుతున్న అక్రమాలను పొందుపరచవచ్చు. ఈ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై నిమిషాల వ్యవధిలోనే సంబంధిత అధికారులు అక్కడికి వచ్చి తగిన చర్యలు తీసుకుంటారు.




**వంద నిమిషాల్లోనే... పరిష్కారం**

స్మార్ట్‌ఫోన్‌లో గుగూల్ ప్లే స్టోర్ నుంచి సీవిజిల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అందులో వివరానుల నమోదు చేసుకోవాలి. జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎక్కడైతే ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరిగిందో దానికి సంబంధించిన ఫొటో లేదా వీడియో తీసి దాన్ని యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. బహిరంగ ప్రదేశాల్లో నాయకులతో కూడిన ఫ్లెక్సీలు, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రజాప్రతినిధుల ఫొటోలు, ఇలాంటి కోడ్ ఉల్లంఘనలకు పాల్పడితే వాటిని యాప్‌లో ఒక్క క్లిక్‌తో అప్‌లోడ్ చేయొచ్చు. సీవిజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేసిన ఫిర్యాదులను ఎన్నికల సంఘం వెంటనే పరిశీలిస్తుంది. వంద నిమిషాల్లోనే చర్యలకు పూనుకుంటుంది. యాప్ ద్వారా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నంబర్లను ఈసీ గోప్యంగా ఉంచుతుంది.

* **సీ విజిల్ యాప్‌లో ఇలా కంప్లైంట్ చేయాలి**

> అక్రమాలు జరుగుతున్న సీన్‌ను ఫొటో లేదా వీడియో తీయాలి.

> లొకేషన్ ఆన్ చేస్తే జీపీఎస్ యాక్టివేట్ అవుతుంది.

> ఫొటో లేదా వీడియో తీయగానే తేదీ, సమయం రికార్డవుతాయి.

> ఫొటో లేదా వీడియో తీయగానే స్క్రీన్ మీద ప్రివ్యూ కనిపిస్తుంది.

> ఏం తీశామన్న దానిని ఒకసారి చూసి చెక్ చేసుకోవాలి.

> అది ఏ రకమైన అక్రమం అనే దాని కోసం డౌన్‌లిస్ట్ చూడాలి.

> ఏ రకమైన అక్రమం అనేది క్లుప్తంగా రాయాలి.

> అప్‌లోడ్ చేసిన సమాచారం గురించి స్క్రీన్ మీద కన్ఫర్మేషన్ అడుగుతుంది.

> ఒకసారి పరిశీలించుకుని కన్ఫర్మ్ చేస్తే అది ఫార్వర్డ్ అవుతుంది.

> ఫార్వర్డ్ కాగానే సబ్మిట్ చేస్తే సక్సెస్ అని వస్తుంది.

> పంపిన ఫిర్యాదు ఏ దశలో ఉందో తెలుసుకునేందుకు మెనూలోకి వెళ్లి స్టేటస్ ఆప్షన్ ద్వారా తెలుసుకోవచ్చు.

**వేగంగా చర్యలు తీసుకుంటాం**

ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వెంటనే చర్యలు తీసుకుంటున్నాం. ఎన్నికల అక్రమాలపై సీవిజిల్ యాప్‌తో పాటు 1950 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి కూడా ఫిర్యాదు చేయొచ్చు.




## నేరాలను అదుపుచేయడంలో
# సీసీ కెమెరాలు దోహద పడతాయి

: **ఇన్స్పెక్టర్ సైదిరెడ్డి**

ఎల్బీనగర్, అక్టోబర్ 21 (భారత శక్తి): నేరాలను అదుపుచేయడంలో సీసీ కెమెరాలు ఎంతగానో దోహద పడతాయని సరూర్ నగర్ ఇన్స్పెక్టర్ సైదిరెడ్డి పేర్కొన్నారు. సరూర్ నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ రోడ్ నెంబర్ 7 లో ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు మునగాల నరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతీ కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా కాలనీ సావనీర్ లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాజారెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ మహేందర్, వెంకటేశ్వర కాలనీ అధ్యక్షుడు గండు ధనంరెడ్డి, కార్యదర్శి కనకరావు, కోశాధికారి సాయికిరణ్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రావు, శాంతిప్రసాద్, విజయ్ కుమార్, శ్రీనివాస్ గౌడ్, దాసరి సత్యనారాయణ రెడ్డి, తులసీ కృష్ణమూర్తి, బాలరాజ్ గుప్తా, బొక్క సత్యనారాయణ రెడ్డి, కుసుం, హేమంత్ కుమార్, అనిల్, గీత, ప్రభాకర్ గౌడ్, విజయ్, సుధాకర్ చారి, వెంకట్ , కిరణ్ యాదవ్, చెన్న అనిల్, వంశీ, కార్తీక్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నివాసంలో ఉప ఎన్నికలపై సమావేశం

* **హాజరైన ఎమ్మెల్సీలు నవీన్ రెడ్డి,యల్ రమణ**

* **పాల్గొన్న ఎమ్మెల్యేలు లక్ష్మా రెడ్డి,మర్రి రాజశేఖర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి**

హైదరాబాద్, అక్టోబర్ 21(భారత శక్తి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీలు నవీన్ రెడ్డి, యల్ రమణ,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి,మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి



రాజశేఖర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి.ఈ సందర్భంగా సోమాజిగూడ డివిజన్లోని అన్ని పోలింగ్ బూతులలో ప్రచార కార్యక్రమాల ఏర్పాటుపై చర్చించి మాగంటి సునీతకు సోమాజిగూడ డివిజన్లో అధిక మెజారిటీ అందించేలా కృషి చేయాలని చర్చించారు.

# పోలీస్ అమరవీరుల త్యాగ ఫలితమే శాంతి, సౌభ్రాతృత్వం

కామారెడ్డి జిల్లా, అక్టోబర్ 21(భారత శక్తి ప్రతినిధి) : పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, వారి ఆశయాలను కొనసాగిద్దాం : జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపిఎస్. పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ. జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో అమరవీరుల స్థూపం వద్ద అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారులతో కలసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ. కామారెడ్డి జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో 07 మంది పోలీసులు అసువులు బాసారని, వారి త్యాగ ఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని, పోలీసుల త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పోలీసు అమరవీరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది. ప్రజల రక్షణ, భద్రత, శాంతి స్థాపన కోసం అంకితభావంతో సేవలందించే వ్యవస్థ పోలీస్ వ్యవస్థ" అని కొనియాడారు. శాంతి భద్రతల పరిరక్షణ, దేశ అంతర్గత భద్రత, ప్రజల రక్షణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మన జిల్లాలో ఏడుగురు పోలీసు సిబ్బంది అమరులయ్యారని వారికి గౌరవప్రదంగా నివాళులు అర్పిస్తున్నానని తెలిపారు. అమరవీరుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి సంక్షేమానికి అన్ని విధాల సహాయం అందిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, "సమాజంలో శాంతి భద్రతల స్థాపన కోసం అసాంఘిక శక్తులతో పోరాడుతూ, ప్రాణత్యాగం చేసిన పోలీసు



అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమైనవి. వారు చూపిన స్ఫూర్తితో ప్రజల భద్రత, రక్షణ కోసం పోలీసులు ఎల్లప్పుడూ కర్తవ్యనిష్ఠతో ముందుకు సాగుతున్నారని" తెలిపారు. అమరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత. ఆర్మీ జవానులు, పోలీసులు విధి నిర్వాహణలో ఎల్లప్పుడూ దేశ రక్షణకు అహర్నిశలు కృషి చేస్తున్నారు. 1959 అక్టోబర్ 21న లడక్‌లోని అక్సాయ్ చిన్ వద్ద చైనా దళాల దాడిలో 10 మంది సిఆర్పిఎఫ్ జవాన్లు వీరమరణం పొందిన సందర్భాన్ని గుర్తుగా ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించడం సంప్రదాయంగా కొనసాగుతోందని అన్నారు. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా అసాంఘిక శక్తులతో పోరాటంలో 191 మంది పోలీసు సిబ్బంది వీరమరణం పొందగా, తెలంగాణ రాష్ట్రం నుండి 5 మంది - అసిస్టెంట్ కమాండెంట్ బానోత్ జవహర్‌లాల్, కానిస్టేబుళ్లు టి. సందీప్, వడ్ల. శ్రీధర్, యం. పవన్ కళ్యాణ్ , బి. సైదులు - అమరులయ్యారని ఎస్పీ తెలిపారు. విధి నిర్వాహణలో ప్రాణత్యాగం చేసిన వీరులను స్మరించుకుంటూ, వారి ఆశయాలను నెరవేర్చడం, వారి కుటుంబాల సంక్షేమం కోసం కృషి చేయడం, ఆర్థిక పరమైన ప్రయోజనాలు సమయానికి అందేలా చూడడం, మానసిక బలాన్ని అందించడం — ఇవే పోలీస్ అమరవీరులకు మనం అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల స్మరణార్థం జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో ఈ రోజు నుండి అక్టోబర్ 31 వరకు రక్తదాన శిబిరాలు, ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, వ్యాసరచన, ఫోటో, వీడియో పోటీలు నిర్వహించబడతాయని, అలాగే అమరవీరుల కుటుంబాలను స్వయంగా సందర్శించి వారికి గౌరవప్రదంగా నివాళులు అర్పిస్తామని ఎస్పీ తెలిపారు.

# జపాన్ కొత్త ప్రధానికి మోదీ శుభాకాంక్షలు

ఢిల్లీ, అక్టోబర్ 21 (భారత శక్తి) : జపాన్ దేశ చరిత్రలో ఒక నూతన అధ్యాయం మొదలైంది. దేశానికి తొలి మహిళా ప్రధానమంత్రిగా సనే తకాయిచి ఎన్నికై చరిత్ర సృష్టించారు. ఈ చారిత్రక ఘట్టంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. సనే తకాయిచితో కలిసి పనిచేసేందుకు తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ప్రధాని మోదీ మంగళవారం తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక ప్రత్యేక పోస్ట్ చేశారు. భారత్, జపాన్ మధ్య ఉన్న ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఇండోపసిఫిక్ ప్రాంతంలో, అలాగే ప్రపంచవ్యాప్తంగా శాంతి, సుస్థిరత, శ్రేయస్సును నెలకొల్పడంలో ఇరు దేశాల బంధం అత్యంత కీలకమని ఆయన తన పోస్టులో అభిప్రాయపడ్డారు. "జపాన్‌కు నూతన ప్రధానిగా ఎన్నికైన మీకు హృదయపూర్వక అభినందనలు సనే తకాయిచి. భారత్‌జపాన్ ప్రత్యేక వ్యూహాత్మక, ప్రపంచ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం కోసం మీతో కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నా. ఇండో పసిఫిక్ ప్రాంతంలో అదేవిధంగా ఈ ప్రాంతానికి వెలుపల శాంతి, స్థిరత్వం, శ్రేయస్సుల నెలకొనడంలో ఇరుదేశాల బంధం కీలకపాత్ర పోషిస్తుంది" అని ప్రధాని మోదీ తన సందేశంలో పేర్కొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డితో
# కొండా సురేఖ దంపతుల భేటీ

హైదరాబాద్, అక్టోబర్ 21 (భారత శక్తి) : మంత్రి కొండా సురేఖ దంపతులు సోమవారం సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో భేటీ అయ్యారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌లు కొండా దంపతులను సీఎం నివాసానికి తీసుకెళ్లారు. మంత్రి ఓఎస్డీగా ఉన్న సుమంత్‌ను ఇటీవల తొలగించడం, ఆయన కోసం పోలీసులు మంత్రి ఇంటికి వెళ్లడం తదితర పరిణామాలు చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే.

**ఇదీ వివాదం...**

మంత్రి కొండా సురేఖ దంపతులు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిల మధ్య వివాదం మొదలైంది. మేడారం టెండర్ల పంచాయతీ, డక్కన్ సిమెంట్ యాజమాన్యాన్ని బెదిరించినట్లు ఆరోపణలపై కొండా సురేఖ ఓఎస్‌డి సుమంత్‌ను తొలగించడం తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఆయన కోసం పోలీసులు సురేఖ నివాసానికి వెళ్లడం, అక్కడ మంత్రి కుమార్తె సుస్మిత అడ్డుకోవడమూ తీవ్ర చర్చకు దారితీసింది. వీటన్నింటిపై ఏఐసీసీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో.. ఇప్పుడు సీఎం రేవంత్‌తో కొండా దంపతులు భేటీ అయ్యారు.

# జూబ్లీహిల్స్‌లో గెలిపిస్తే పెద్దమ్మ గుడి కట్టిస్తాం: బండి

హైదరాబాద్, అక్టోబర్ 21 (భారత శక్తి) : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం రాజకీయ వేడిని మరింత పెంచుతోంది. బంజారాహిల్స్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేసిన పెద్దమ్మ గుడిని... జూబ్లీహిల్స్‌లో బీజేపీని గెలిపిస్తే పునర్నిర్మిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన ప్రకటన చేశారు. బీజేపీ అభ్యర్థి నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న ఆయన, ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ అంటే కేవలం అద్దాల మేడలు కాదని, ఇక్కడ ఎన్నో బస్తీలు ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఈ బస్తీల అభివృద్ధిని పూర్తిగా గాలికొదిలేశాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. "గత ఎన్నికల్లో బీఆర్ఎస్‌పై కోపంతో ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేశారు. ఇప్పుడు కాంగ్రెస్‌పై కోపంతో మళ్లీ బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే మరోసారి మోసపోతారు. బీజేపీతోనే నిజమైన అభివృద్ధి సాధ్యం" అని బండి సంజయ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కయ్యాయని బండి సంజయ్ ఆరోపించారు. ఈ రెండు పార్టీలు లోపాయికారి ఒప్పందం చేసుకున్నాయని విమర్శించారు. ఇదే సమయంలో ఎంఐఎం పార్టీని కూడా లక్ష్యంగా చేసుకున్నారు. "జూబ్లీహిల్స్‌లో పోటీ చేసే దమ్ము ఎంఐఎంకు లేదా?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర ఆసక్తిని రేపుతోంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఇది కీలకం కావడంతో ప్రధాన పార్టీలన్నీ ఈ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ఇవాళ్టితో నామినేషన్ల స్వీకరణ గడువు ముగియనుండగా, రేపటి నుంచి నామినేషన్ పత్రాల పరిశీలన జరగనుంది. ఉపసంహరణకు ఈ నెల 24 వరకు గడువు ఉంది.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. కేసీఆర్ సహా బీఆర్ఎస్ స్టార్ క్యాంపెయినర్ల జాబితా

హైదరాబాద్, అక్టోబర్ 21 (భారత శక్తి) : జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచారం కోసం బీఆర్ఎస్ పార్టీ 40 మందితో కూడిన స్టార్ క్యాంపెయినర్ల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాకు తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆమోదం తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ నేత హరీశ్ రావు తదితరులు ఈ జాబితాలో ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సోమ భరత్ కుమార్ చేసిన ప్రతిపాదన మేరకు ఈ 40 మందికి వాహన అనుమతి పాస్‌లను మంజూరు చేశారు.

* **స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో...**

కేసీఆర్,
కేటీఆర్,
హరీశ్ రావు,
తలసాని శ్రీనివాస్ యాదవ్,
పద్మారావు గౌడ్,
మహమూద్ అలీ,
ప్రశాంత్ రెడ్డి,
ఎర్రబెల్లి దయాకర్ రావు,
శ్రీనివాస్ గౌడ్,
నిరంజన్ రెడ్డి,
జగదీశ్ రెడ్డి,
గంగుల కమలాకర్,
సబితా ఇంద్రారెడ్డి,
దాసోజు శ్రవణ్,
ఎం. కృష్ణారావు,
వివేకానంద్ గౌడ్,
సుధీర్ రెడ్డి,
విష్ణువర్ధన్ రెడ్డి,
ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్,
పద్మా దేవేందర్ రెడ్డి,
రావుల శ్రీధర్ రెడ్డి,
ముఠా గోపాల్,
పల్లా రాజేశ్వర్ రెడ్డి,
శంభిపూర్ రాజు,
కాలేరు వెంకటేశం,
పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి,
పాడి కౌశిక్ రెడ్డి,
వద్దిరాజు రవిచంద్ర,
చామకూర మల్లారెడ్డి,
మదుసూధన్,
కల్వకుంట్ల సంజయ్,
అనిల్ జాదవ్,
బండారు లక్ష్మారెడ్డి,
ఎల్. రమణ,
మర్రి రాజశేఖర్ రెడ్డి,
కొప్పుల ఈశ్వర్,
చింతా ప్రభాకర్,
షకీర్ అమీర్ మొహమ్మద్,
తక్కెల్లపల్లి రవీందర్ రావు,
షేక్ అబ్దుల్లా సోహైల్.

# రాముడి స్ఫూర్తితోనే 'ఆపరేషన్ సిందూర్'.. దీపావళి లేఖలో ప్రధాని మోదీ

ఢిల్లీ, అక్టోబర్ 21 (భారత శక్తి) : దీపావళి పర్వదినం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఒక లేఖ విడుదల చేశారు. శ్రీరాముడు ధర్మాన్ని నిలబెట్టడం నేర్పినట్టే, అన్యాయంపై పోరాడే స్ఫూర్తిని కూడా ఇస్తారని ఆయన పేర్కొన్నారు. కొద్ది నెలల క్రితం జరిగిన 'ఆపరేషన్ సిందూర్' ఇందుకు ఒక ప్రత్యక్ష ఉదాహరణ అని మోదీ వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ తన గౌరవాన్ని నిలబెట్టుకోవడమే కాకుండా జరిగిన అన్యాయానికి ప్రతీకారం కూడా తీర్చుకుందని ఆయన తన లేఖలో స్పష్టం చేశారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణం ప్రారంభమయ్యాక ఇది రెండో దీపావళి అని ప్రధాని గుర్తుచేశారు. ఈ దీపావళి చాలా ప్రత్యేకమైనదని ప్రధాని అభివర్ణించారు. దేశంలోని మారుమూల జిల్లాలతో సహా అనేక ప్రాంతాల్లో తొలిసారిగా దీపాలు వెలుగుతున్నాయని తెలిపారు. ఒకప్పుడు నక్సలిజం, మావోయిస్టు ఉగ్రవాదంతో అట్టుడికిన ఈ ప్రాంతాలు ఇప్పుడు పూర్తిగా ప్రశాంతంగా మారాయని అన్నారు. హింసా మార్గాన్ని వీడిన ఎందరో మన రాజ్యాంగంపై విశ్వాసంతో అభివృద్ధి స్రవంతిలో కలుస్తున్నారని, ఇది దేశానికి గొప్ప విజయమని మోదీ పేర్కొన్నారు. ఇటీవల ప్రభుత్వం తీసుకున్న ఆర్థిక సంస్కరణలను కూడా మోదీ ప్రస్తావించారు. నవరాత్రుల తొలి రోజు నుంచే తగ్గిన జీఎస్టీ రేట్లు అమల్లోకి వచ్చాయని, 'జీఎస్టీ బచత్ ఉత్సవ్' ద్వారా ప్రజలు వేల కోట్ల రూపాయలు ఆదా చేసుకుంటున్నారని తెలిపారు. పలు సంక్షోభాలతో ప్రపంచం అస్థిరంగా ఉన్నప్పటికీ, భారత్ స్థిరత్వానికి చిహ్నంగా నిలిచిందన్నారు. సమీప భవిష్యత్తులోనే ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతోందని ధీమా వ్యక్తం చేశారు. 'వికసిత్ భారత్', 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్య సాధనలో పౌరులుగా మన బాధ్యతలను నిర్వర్తించాలని మోదీ పిలుపునిచ్చారు. స్వదేశీ ఉత్పత్తులను స్వీకరించి, 'ఇది స్వదేశీ!' అని గర్వంగా చెప్పుకోవాలని సూచించారు. 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' స్ఫూర్తిని పెంపొందించాలని, అన్ని భాషలను గౌరవించాలని, పరిశుభ్రత పాటించాలని కోరారు. ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని, ఆహారంలో నూనె వాడకాన్ని 10 శాతం తగ్గించుకుని, యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని హితవు పలికారు. ఒక దీపం మరో దీపాన్ని వెలిగించినప్పుడు దాని కాంతి తగ్గదని, ఇంకా పెరుగుతుందని దీపావళి మనకు నేర్పుతుందని మోదీ అన్నారు. అదే స్ఫూర్తితో సమాజంలో సామరస్యం, సహకారం, సానుకూలత అనే దీపాలను వెలిగిద్దామని పిలుపునిచ్చారు. ప్రజలందరికీ మరోసారి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## కోనసీమ ఘటనపై
# సీఎం చంద్రబాబు సీరియస్..

అమరావతి, అక్టోబర్ 21 (భారత శక్తి) : కోనసీమ జిల్లాలో జరిగిన ఘోర బాణసంచా పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ. 15 లక్షల చొప్పున పరిహారం అందించాలని అధికారులను ఆదేశించారు. సచివాలయంలో హోంమంత్రి అనిత, ఉన్నతాధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రమాదానికి గల కారణాలు, భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలపై కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు ఘటనపై రూపొందించిన నివేదికను ముఖ్యమంత్రికి సమర్పించారు. ప్రమాదం జరిగిన యూనిట్‌లో నిబంధనలను పూర్తిగా గాలికొదిలేశారని నివేదికలో స్పష్టం చేశారు. ఒకే షెడ్డులో 14 మంది కార్మికులు ముడి పదార్థాలను తయారు చేస్తున్నారని, కఠినమైన మెటీరియల్ వాడటం వల్ల స్పార్క్ వచ్చి పేలుడు సంభవించిందని అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన చంద్రబాబు, బాణసంచా తయారీ కేంద్రాలపై కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండేందుకు పలు మార్గదర్శకాలను జారీ చేశారు. ప్రతి తయారీ కేంద్రంలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, వాటిని కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ముడి పదార్థాల కొనుగోళ్లను ఇకపై ఆన్‌లైన్ ద్వారానే జరపాలని, దీనివల్ల పారదర్శకతతో పాటు నియంత్రణ కూడా ఉంటుందని సూచించారు. నిబంధనలు పాటించని, అనధికారికంగా నడుస్తున్న యూనిట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే నిర్వాహకులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని తేల్చిచెప్పారు. అంతేకాకుండా, లైసెన్సులు జారీ చేసే ముందు అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని సీఎం సూచించారు. పనిచేసే ప్రతీ కార్మికుడికి వ్యక్తిగత బీమా సౌకర్యం తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు.

# జనజీవన స్రవంతిలో కలవండి.. మావోయిస్టులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు

హైదరాబాద్, అక్టోబర్ 21 (భారత శక్తి) : మిగిలిన మావోయిస్టులు కూడా జనజీవన స్రవంతిలో కలిసి, తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇటీవలి కాలంలో పలువురు మావోయిస్టులు లొంగిపోతున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. హైదరాబాద్‌లోని గోషామహల్ స్టేడియంలో నేడు నిర్వహించిన 'పోలీసు అమరవీరుల స్మారక దినోత్సవం'లో ఆయన ఈ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, ముందుగా పోలీసు అమరవీరుల స్మారక స్థూపాన్ని ఆవిష్కరించి, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సిబ్బందికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజానికి పోలీసులు ఒక నమ్మకాన్ని, భరోసాను ఇస్తారని కొనియాడారు. ప్రజల శాంతిభద్రతల కోసం పోలీసులు తమ ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం పోలీసుల సంక్షేమానికి కట్టుబడి ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చాక 16 వేల కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాలను భర్తీ చేశామని గుర్తుచేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు విద్య, ఆర్థిక విషయాల్లో ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దేశంలోనే అత్యధిక పరిహారం అందిస్తున్నామని ఆయన తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సైబర్, డ్రగ్స్ వంటి కొత్త తరహా నేరాలు పుట్టుకొస్తున్నాయని, వాటిని ఎదుర్కోవడంలో తెలంగాణ పోలీసులు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నారని సీఎం ప్రశంసించారు. డ్రగ్స్‌పై పోరాటానికి 'ఈగల్ టీమ్'ను, సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామని వివరించారు. రాజకీయ ఒత్తిళ్లు లేకుండా పోలీసులు స్వేచ్ఛగా పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగం చిరస్మరణీయం

* **శాంతి భద్రతలలో పోలీస్ కీలకం**
* **పోలీసు ధైర్య సాహసాలకు ప్రజలు అండగా ఉండాలి - అమరవీరుల సంస్మరణ దినోత్సవం లో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**



సంగారెడ్డి, అక్టోబర్ 21, (భారత శక్తి ప్రతినిధి): పోలీసు అమరుల త్యాగాన్ని స్మరించుకుంటూ సంగారెడ్డి పట్టణంలోని ఎస్పీ పేరేడు గ్రౌండ్లో పోలీస్ అమరవీరుల దినోత్సవంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్కు జిల్లా ఎస్పీ పంకజ్ పరితోష్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అంతరం కలెక్టర్ పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. పోలీస్ అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు.పోలీస్ అమరవీరుల త్యాగాలు స్మరిస్తూ, వారి కుటుంబ సభ్యులతో వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పోలీస్ అమరవీరుల కుటుంబాల సభ్యులను శాలువా తో సన్మానించారు.ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ పిప్రావీణ్య మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులను స్మరిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా (పోలీస్ ఫ్లాగ్ డే) గా నిర్వహించడం జరుగుతుందని అన్నారు . సంగారెడ్డి పోలీస్ అంటేనే ధైర్యానికి చిరునామన్నారు. విధి నిర్వహణలో తమ విలువైన ప్రాణాలను ప్రజల కోసం త్యాగం చేశారని కొనియాడారు.శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు ధైర్యసహసాలె ప్రధానమన్నారు. ప్రజలందరూ నిర్భయంగా ఏ విధమైన విఘాతాలు కలగకుండా నివసించడంలో పోలీసుల ప్రధాన పాత్ర ఉందన్నారు. దేశవ్యాప్తంగా సంఘవిద్రోహం శక్తుల కారణంగా విధినిర్వహణలో ఇప్పటివరకు 191 మంది పోలీసులు జవానులు అధికారులు అమరులు కాగా సంగారెడ్డి జిల్లాలో ఐదుగురు అమరులైనట్లు కలెక్టర్ తెలిపారు. వీరమరణం పొందిన వారి ప్రాణత్యాగాలను స్మరిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో సంగారెడ్డి పోలీసులకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలు శాంతిభద్రతల పరిరక్షణ పరంగా జిల్లా పోలీసులు రాష్ట్రంలోనే ఉన్నత స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ఎలాంటి విపత్కర పరిస్థితిలలోనైనా పోలీసు శాఖ ఎదురు నిలబడి, పోరాడటం జరుగుతుందని, అలాంటి పోలీసుల సేవలు మనందరి మదిలో చిరస్మరణీయం అన్నారు. గత జూన్ నెలలో జరిగిన సిగాచి పరిశ్రమ పేలుడు ఘటనలో ఎంతోమంది పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా శిధిలాల క్రింద చిక్కుకు పోయిన మృతదేహాలను వెలికి తీసి, తమ ధైర్య సహసాలను చాటుకున్నారు అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర మరువలేనిది అన్నారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసులను స్మరించుకోవడం, వారి కుటుంబ సభ్యులకు స్మరించుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు.

## కుబీర్ మండల ఎంపీడీవో
# ఎం. సాగర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 21(భారత శక్తి): కుబీర్ మండల ఎంపీడీవో ఎం. సాగర్ రెడ్డి జన్మదినాన్ని సందర్భంగా మండల ప్రజలు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉద్యోగులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జి కళ్యాణ్. మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంతోష్, మాజీ సర్పంచ్ విజయ్ తదితరులు పాల్గొని ఎం. సాగర్ రెడ్డికి పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. ఎంపీడీవో సేవా కార్యక్రమాల్లో తన కృషితో ప్రజల మనసు గెలుచుకున్నారని పలువురు నాయకులు




పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎం. సాగర్ రెడ్డి తనపై చూపిన ప్రేమాభిమానాలకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మండల అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తానని ఆయన అన్నారు.

# విషతుల్యంగా మారుతున్న హైదరాబాద్ వాతావరణం..

**తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నేటి రోజుల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న మహానగరంగా నిలుస్తోంది. అయితే ఈ అభివృద్ధి వెనుక ఒక గంభీరమైన సమస్య ముంచుకుని వస్తోంది.. అది విషతుల్యమైన వాతావరణం. వాయు కాలుష్యం, నీటి కాలుష్యం, చెత్త నిర్వహణలో లోపాలు, వాహనాల సంఖ్య పెరుగుదల, పారిశ్రామిక కాలుష్యం మొదలైనవి నగరంలోని పర్యావరణ సమతౌల్యానికి భంగం కలిగిస్తున్నాయి. కాలుష్య నియంత్రణ మండలి ఉన్నా అది కూడా అవినీతి మురికితో నిండిపోయింది అన్నది బహిరంగ వాస్తవం.. అడ్డదిడ్డంగా ఏర్పాటు చేస్తున్న కెమికల్ కంపెనీలకు ఎంతో సులువుగా అనుమతులు లభిస్తున్నాయి.. కనీస జాగ్రత్తలు తీసుకోకుండా ఫ్యాక్టరీలు నడుస్తున్నాయి..వాటిద్వారా విపరీతమైన విషవాయువులు వెలువడుతున్నాయి.. ఆ కంపెనీల నుండి వెలువడుతున్న రసాయనాలు కలిసిన నీరు నగరమంతా వ్యాపిస్తోంది.. దీంతో తాగునీరు కూడా విషతుల్యం అవుతోంది.. అలాగే ఎంతో సారవంతమైన నెల నిస్సారంగా మారిపోతోంది.. ఇన్ని కాలుష్యాలతో నగర ప్రజల ఆరోగ్యం అనారోగ్యం పాలవుతోంది.. దీనికి కారణం ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు, లంచాలతో నిర్మించుకున్న పరిశ్రమలు.. చివరికి ప్రజలు కూడా కారణభూతులవుతున్నారు.. ఈ పరిస్థితుల్లో మార్పు రావాలి.. అప్పడే ఆరోగ్యవంతమైన, స్వచ్ఛమైన నగరంగా మారిపోతుంది..**

- భావితరాలు పెను ప్రమాదంలో పడబోతున్నాయి..
- మన నగరాన్ని కాపాడుకోవడం కోసం ప్రతిన బూనుదాం..
- ప్రభుత్వం నివారణ చర్యలు తీసుకుంటోంది..
- ప్రభుత్వ విధులు సక్రమంగా జరగడానికి సహకరిద్దాం..
- మన నగరాన్ని కాపాడుకోవాలన్సిన కర్తవ్యాన్ని గుర్తిద్దాం..
- నీరు కాలుష్యం అవుతోంది.. వాయువు కాలుష్యం అవుతోంది..
- చెత్త నిర్వహణలో అంతులేని లోపాలు కనిపిస్తున్నాయి..
- కాంట్రాక్టర్లు, జీ.హెచ్.ఎం.సి. సిబ్బంది కలిసి చేస్తున్న నేరం..
- చెత్త వాహనాల విషయంలోనూ అంతులేని అవినీతి..
- ఏమీ చేయకపోయినా చేసినట్లు బిల్లులు.. దానికి అధికారుల వత్తాసు..
- లంచాల మత్తులో పడి.. నగరాన్ని నాశనం చేస్తున్న దుర్మార్గం..
- ప్రజల్లో కూడా చైతన్యం రావాల్సిన అవసరం ఉందని సూచిస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..




**(స్పెషల్ కరస్పాండెంట్)**

**హైదరాబాద్, అక్టోబర్ 21 (భారత శక్తి) :** నగర వాతావరణం విషతుల్యమవడానికి అనేక కారణాలు ఉన్నాయి.. వాహనాల విపరీత పెరుగుదల ఒక కారణం..రోజుకు లక్షల సంఖ్యలో వాహనాలు రహదారులపై తిరుగుతుండడంతో, కార్బన్ మోనో ఆక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్లు, సల్ఫర్ డైఆక్సైడ్ వాయువులు వాతావరణంలో కలిసిపోతున్నాయి..

పారిశ్రామిక కాలుష్యం మరోకారణం.. నగర పరిసర ప్రాంతాలలో ఉన్న పరిశ్రమలు తగిన శుద్ధి పద్ధతులు పాటించకుండానే వ్యర్థాలను విడుదల చేస్తున్నాయి. మొక్కలు అనవసరంగా నరికివేయడం మరో కారణం.. రహదారి విస్తరణ, నిర్మాణాలు మొదలైన కారణాలతో చెట్ల సంఖ్య తగ్గిపోవడం వల్ల ఆక్సిజన్ సరఫరా తగ్గుతోంది.

ఇక ప్లాస్టిక్, చెత్త సమస్య విపరీతమవుతోంది.. ప్లాస్టిక్ వ్యర్థాలను తగిన విధంగా వదలకపోవడం వలన నేల, నీటి నాణ్యత దెబ్బతింటోంది.

దీంతో నగర ప్రజల జీవనం ప్రమాదంలో పడిపోతోంది..



**నివారణ చర్యలు :**



ప్రతి పౌరుడు కనీసం ఒక మొక్క నాటడం, దాన్ని సంరక్షించడం చేయాలి. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వినియోగం క్రమబద్ధీకరించాలి.. వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించి, మెట్రో, బస్సులు వంటి సామూహిక రవాణా పద్ధతులను ప్రోత్సహించాలి. ప్లాస్టిక్ వాడకంపై నియంత్రణ ఖచ్చితంగా విధించాలి.. ఒక్కసారి వాడే ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేధించాలి. చెత్త వేరు చేసి పారవేయడం విధిగా పాటించాలి.. డ్రై, వెట్ వ్యర్థాలను వేరు చేయాలి.

**పరిశ్రమల శుద్ధి కేంద్రాలు :**

పరిశ్రమల నుంచి వచ్చే మాలిన్యాలను శుద్ధి చేసి విడుదల చేయాలి. విధి విధానాలు పాటించని ఫ్యాక్టరీలను నిర్ద్వందంగా మూసివేయాలి.. అలాంటి పరిశ్రమలకు అనుమతులు ఇచ్చిన అధికారులను డిస్మిస్ చేయాలి.. ముఖ్యంగా ప్రభుత్వం కళ్ళు తెరవాలి..

**ప్రజలు తమ కర్తవ్యాన్ని గుర్తించాలి :**

పర్యావరణంపై అవగాహన పెంచుకోవాలి.. చెత్తను రోడ్లపై వేయకుండా తగిన డస్ట్‌బిన్స్‌లో వేయడం చేయాలి.. విద్యుత్, నీరు వంటి సహజ వనరులను పొదుపుగా వినియోగించాలి.. ప్రభుత్వ పర్యావరణ కార్యక్రమాలకు సహకరించడం చేయాలి.. పచ్చదనం పెంచడంలో స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలి..

*** ప్రభుత్వ కూడా ఖచ్చితంగా కొన్ని విధులు పాటించాలి :**

కాలుష్య నియంత్రణ చట్టాలను కఠినంగా అమలు చేయాలి.. వాతావరణ నాణ్యతను కొలిచే పరికరాలను అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించే పథకాలు ప్రవేశపెట్టడం. చెత్త నిర్వహణ, నీటి శుద్ధి ప్రాజెక్టులను విస్తరించడం.

పర్యావరణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం చేయాలి.. ముఖ్యంగా అవినీతిని సంపూర్తిగా అంతం చేయాలి..

ఇక చివరగా.. హైదరాబాద్ అభివృద్ధి పర్యావరణానికి విరుద్ధంగా కాకుండా, సహజ సమతౌల్యాన్ని కాపాడే దిశలో సాగాలి. పర్యావరణాన్ని కాపాడటం అంటే మన భవిష్యత్తును కాపాడటం. అందుకే ప్రభుత్వం, ప్రజలు కలిసి పనిచేసినప్పుడే ఈ మహానగరం మళ్లీ "పచ్చని హైదరాబాద్"గా మారుతుందని విజ్ఞప్తి చేస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..

# అద్భుతమైన సేవలతో అనూహ్యమైన ప్రగతి

- హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ సువర్ణాధ్యాయం..
- వేగవంతంగా బిల్డింగ్, లేఔట్ ల అనుమతులు..
- రికార్డు స్థాయిలో రూ.1225 కోట్ల ఆదాయం..
- గత ఏడాది తో పోలిస్తే 137 శాతం పెరిగిన అనుమతులు..
- ఈ ఏడాది మొదటి 9 నెలలలోనే 88 లక్షల చ.మీ కు పైగా బిల్ట్ అప్ ఏరియా కి అనుమతి..
- ఫైళ్ళ పరిష్కారానికి నిరంతర పర్యవేక్షణ..






హైదరాబాద్, అక్టోబర్ 21 (భారత శక్తి) : నగరం నలు మూలల విస్తృత అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న హెచ్ఎండిఏ అనూహ్యమైన ప్రగతి సాధిస్తూ, వేగవంతమైన పనితీరుతో ముందూ దూసుకుపోతోంది. రేవంత్ రెడ్డి దార్శనికతకు అనుగుణంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ భవనాలు, బహుళ అంతస్తుల భవనాలు, ఇళ్ల లేఔట్ లు, విల్లా లేఔట్ ల అనుమతులలో గణనీయమైన ఫలితాలు సాధిస్తోంది. గత సంవత్సరాలలో ఎప్పుడు లేని విధంగా ఈ ఏడాది మొదటి తొమ్మిది నెలలలోనే అనుమతుల మంజూరు విషయంలో కానీ, ఆదాయం విషయంలో కానీ అద్భుతమైన పనితీరును ప్రదర్శించి ప్రజల మన్ననలు అందుకుంటోంది.

హెచ్ఎండిఏ ప్రస్థానంలో ప్రధానమైన అంశం నిర్దిష్ట కాలపరిమితిలో దరఖాస్తుల పరిష్కారం. ఈ ఏడాది దీనిలో గొప్ప ప్రగతిని సాధించింది. 2025 జనవరి నుండి సెప్టెంబర్ వరకు మాత్రమే చూస్తే.. మొత్తం ఈ తొమ్మిది నెలల్లో 5,499 దరఖస్తులు వస్తే 6,079 దరఖాస్తులు పరిష్కరించడం జరిగింది. ఇది 2024లోని మొదటి తొమ్మిది నెలల తో పోలిస్తే 49 శాతం, 2023 తో పోలిస్తే 36 శాతం అధికం.

భవన అనుమతుల కోసం మొత్తం 2,961 దరఖాస్తులు వచ్చాయి. వీటి సంఖ్య 2024తో పోలిస్తే 18 శాతం, 2023తో పోలిస్తే 8 శాతం పెరిగాయి. వాటిలో 2,904 పరిష్కారం అయ్యాయి. అంటే 98 శాతానికి పైగా పరిష్కారం అయ్యాయి. 2024తో పోలిస్తే 47 శాతం, 2023తో పోలిస్తే 26 శాతం బిల్డింగ్ అనుమతులు పెరిగాయి.

మొత్తం ఈ దరఖాస్తుల ద్వారా 88.15 లక్షల చదరపు మీటర్లకు పైగా బిల్ట్ అప్ ఏరియాకు అనుమతులు ఇవ్వడం జరిగింది. 2025లో, హెచ్ఎండిఏ మొత్తం 3,677 కొత్త దరఖాస్తులను స్వీకరించిందని వీటిలో బహుళ అంతస్తుల భవనాల అనుమతులు, ఓపెన్ ప్లాట్‌లతో లేఅవుట్, గృహాలతో లేఅవుట్, భవన నిర్మాణ అనుమతులకు సంబంధించిన దరఖాస్తులు ఉన్నాయని హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు. వాటిలో 2,887 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేసి 79 శాతం ఆమోద రేటును సాధించామని ఆయన వివరించారు. 2024లో 3,209 కొత్త దరఖాస్తులలో 1,216 అనుమతులు ఇచ్చి 38 శాతం ఆమోదం రేటు సాధించామని అన్నారు. 2023లో కొత్త దరఖాస్తులకు అనుమతులను ఇవ్వడంలో 58 శాతం ఆమోద రేటు నమోదయ్యిందని ఆయన చెప్పారు. 2023 ముందు కన్నా ఇప్పుడు అనుమతులు మంజూరు చేయడంలో గణనీయమైన వేగాన్ని సాధించామని తెలిపారు. నిర్మాణదారులకు, ప్రజలకు తమ సంస్థ ఒక నమ్మకాన్ని కలిగించడంతో వారిలో సానుకూల స్పందన వస్తోందని ఆయన తెలిపారు.

నిర్దిష్ట కాలపరిమితిలో వివిధ భవనాలు, లేఔట్ లు, లేఔట్ గృహాలు, బహుళ అంతస్తుల భవనాలకు వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడంలో కూడా హెచ్ఎండిఏ ఉన్నత ఫలితాలను సాధించిందని సర్ఫరాజ్ అహ్మద్ వెల్లడించారు. 2025 జనవరి నుండి సెప్టెంబర్ మధ్య కాలంలో మొత్తం 6,079 ఫైళ్ళు పరిష్కారం అయ్యాయని, ఇది 2024తో పోలిస్తే 49 శాతం, 2023తో పోలిస్తే 36 శాతం అధికం అని ఆయన వెల్లడించారు. ఈ గణాంకాలు హెచ్ఎండిఏ నిబద్ధతను ప్రతిబింబిస్తాయని ఇది పౌరులు, నిర్మాణదారులు, పెట్టుబడిదారుల కోసం విశ్వసనీయమైన వాతావరణాన్ని ఏర్పరుస్తోందని ఆయన తెలిపారు.

**పటిష్టమైన పర్యవేక్షణ జవాబుదారీతనం :**

మొత్తం ఈ విజయగాథలో కీలకమైనది ఫైళ్ళను త్వరితగతిన పరిష్కరించడంలో ఒక పద్ధతి ప్రకారం నిర్వహిస్తున్న విధానం. ఎప్పటి కప్పుడు పరిశీలన, ఇందుకు సంబంధించి ప్రతి అధికారిని జవాబుదారీ చేయడం, కమిషనర్ స్థాయిలో రోజువారీ వాటిని సమీక్షించడం దీనిలో ముఖ్యమైన అంశాలు. మొత్తం పెండింగ్ ఫైళ్ళను ఒక నిర్దిష్ట కాలపరమితి ప్రకారం విభజించి వాటిని పరిశీలించే యంత్రాంగాన్ని అభివృద్ధి చేశారు. 60 రోజులకు పైగా పెండింగ్ లో ఉన్న ఫైళ్ళు, 30 నుండి 60 రోజులుగా పెండింగ్ లో ఉన్న ఫైళ్ళు, 30 రోజుల లోపు పెండింగ్ లో ఉన్న ఫైళ్ళు, వారం రోజులుగా పెండింగ్ లో ఉన్న ఫైళ్ళు గా మొత్తం ఫైళ్ళను విభజించుకుని, ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించే విధానాన్ని అమలు చేస్తోంది హెచ్ఎండిఏ. ఇది మంచి ఫలితాలను ఇస్తోందని కమిషనర్ తెలిపారు. మొత్తం దరఖాస్తులు రావడం, వాటిని పరిష్కరించడం తమ పని విధానంలో చాలా ముఖ్యంగా భావిస్తున్నామని, అందుకే మంచి ఫలితాలు సాధించగలిగామని ఆయన వెల్లడించారు.

2023 ముందు నాటి పరిస్థితులతో పోలిస్తే, హెచ్ఎండిఏలో పని వేగం పెరగడంతో పాటు, తక్కువ సమయంలో దరఖాస్తులను పరిష్కరించడం, ప్రతి దరఖాస్తుకు తగిన ప్రతిస్పందన ఇచ్చేలా చూడడం, సరైన సమాచారాన్ని తగు రీతిలో పంచుకోవడం వంటి చర్యలు హెచ్ఎండిఏ పట్ల ప్రజలలో సంతృప్తి స్థాయిని పెంచిందని తెలిపారు.

హెచ్.ఎం.డీ.ఏ.లో 30 రోజులకు మించి పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను కఠినమైన మానిటరింగ్, నిరంతర ఫాలో అప్ ద్వారా 2 శాతం లోపు తగ్గించగలిగామని, పూర్తిగా పెండింగ్ లేకుండా చేయడానికి మరిన్ని ప్రయత్నాలు కొనసాగుతున్నాయని ఆయన వెల్లడించారు.

*** అసాధారణ ఆదాయ వృద్ధి: పట్టణాభివృద్ధికి ఆర్థిక పరిపుష్టి :**

ఈ సంస్కరణల వల్ల ఆర్థికంగా కూడా చాలా సానుకూల ధోరణి కనిపిస్తుంది. 2025 జనవరి నుండి సెప్టెంబర్ వరకు 9 నెలల్లో పర్మిట్ ఫీజు వసూళ్లు రూ.1,225 కోట్లకు పెరిగాయి, ఇది 2024తో పోలిస్తే 245 శాతం అంటే రూ.355 కోట్లు, 2023తో పోలిస్తే 82శాతం అంటే రూ.674 కోట్లు గణనీయంగా ఎక్కువ. 2025లో నెలవారీ ఆదాయం 2024, 2023 నెలల సంబంధిత నెలల్లో నెలవారీ ఆదాయం కంటే ఎక్కువగా ఉంది. 2025 సెప్టెంబర్‌లో మాత్రమే ఆదాయ వసూళ్లు రూ. 132 కోట్లు, ఇది సెప్టెంబర్ 2024 నుండి 263 శాతం పెరుగుదల. ఇది మౌలిక సదుపాయాలు పెంచడంతో పాటు, వనరుల సమీకరణ, మెరుగైన ప్రజా సేవలకు అద్దం పడుతుంది.

2025 మొదటి తొమ్మిది నెలలు బహుళ అంతస్తుల భవనాల అనుమతుల పరంగా చూస్తే అసాధారణమైన ప్రగతి సాధించమని మెట్రోపాలిటన్ కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కాలంలో తమ మొత్తం 77 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేశామని, వీటి ద్వారా 78.71 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మాణాలకు అనుమతి లభించగా, రూ.514 కోట్ల ఆదాయాన్ని రికార్డు స్థాయిలో సాధించగలిగామని చెప్పారు. ఇదే కాలంలో 2023లో కేవలం 55 దరఖాస్తులు మాత్రమే మంజూరయ్యాయి. అప్పుడు నిర్మాణ విస్తీర్ణం 37.03 లక్షల చదరపు మీటర్లు కాగా, ఆదాయం రూ.215 కోట్లుగా నమోదైంది. ఈ ఏడాది వృద్ధి గణనీయమైనదిగా నిలిచిందని ఆయన వెల్లడించారు.

హైదరాబాద్ నగర విస్తరణలో భాగంగా, గండిపేట్ మండల పరిధిలోని కొన్ని కీలక ప్రాంతాల్లో హెచ్ఎండిఏ ఇటీవల భారీ మల్టీస్టోరీడ్ నిర్మాణాలకు ఇటీవల కాలంలో కొన్ని అనుమతులు మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టులు నగర రూపురేఖలను మరచేలా కీలకంగా నిలుస్తున్నాయి. వాటిలో ఉదాహరణగా కొన్ని చూస్తే..

కొకాపేట్ గ్రామంలో 2.17 ఎకరాల విస్తీర్ణంలో ఒక బ్లాక్ నిర్మాణానికి అనుమతి లభించింది. ఇది 5 సెల్లార్లు + గ్రౌండ్ + 63 అంతస్తులు కలిగి ఉంటుంది. మొత్తం నిర్మాణ విస్తీర్ణం 15,45,994 చదరపు అడుగులు, యూనిట్లు: 362.

అదే కొకాపేట్‌లో మరో ప్రాజెక్ట్ 7.71 ఎకరాలు, 5 బ్లాకులు, ప్రతి బ్లాక్ 4 సెల్లార్లు + గ్రౌండ్ + 56 అంతస్తులు. నిర్మాణ విస్తీర్ణం 55,44,206 చదరపు అడుగులు, యూనిట్లు: 656.

బండ్లగూడ జగీర్ గ్రామంలో 3.22 ఎకరాల ప్రాజెక్ట్‌లో 2 బ్లాకులు, 3 సెల్లార్లు + స్టిల్ట్ + 30 అంతస్తులు, నిర్మాణ విస్తీర్ణం 15,03,090 చదరపు అడుగులు, యూనిట్లు: 446.

అదే బండ్లగూడ జగీర్‌లో 2.34 ఎకరాల ప్రాజెక్ట్, 1 బ్లాక్, 2 సెల్లార్లు + 5 పోడియం + 47 అంతస్తులు, నిర్మాణ విస్తీర్ణం 13,51,476 చదరపు అడుగులు, యూనిట్లు: 344.

కొకాపేట్‌లో మరో ప్రధాన ప్రాజెక్ట్ 9.71 ఎకరాలు, 3 బ్లాకులు—ఇందులో 2 రెసిడెన్షియల్ బ్లాకులు (5 సెల్లార్లు + గ్రౌండ్ + 57 అంతస్తులు), 1 కమర్షియల్ బ్లాక్ (5 సెల్లార్లు + గ్రౌండ్ + 49 అంతస్తులు) ఉన్నాయి. మొత్తం నిర్మాణ విస్తీర్ణం 66,03,556 చదరపు అడుగులు, యూనిట్లు: 594.

ఈ ప్రాజెక్టులు హైదరాబాద్ నగరానికి కొత్త ఆకృతి, ఆధునికత, ఆకాశాన్ని తాకే నిర్మాణ శైలిని అందిస్తున్నాయి. అనుమతులు, ఆదాయ పరంగా గత రెండు సంవత్సరాల్లో హెచ్ఎండిఏ ప్రగతి రెట్టింపు స్థాయికి చేరింది. ఇది పెరుగుతున్న డిమాండ్‌ను, హెచ్ఎండిఏ పారదర్శక విధానాలపై ప్రజల విశ్వాసాన్ని, అభివృద్ధి ప్రాజెక్టుల క్లియరెన్స్‌లో ఉన్న వేగాన్ని ప్రతిబింబిస్తుంది:

ఓపెన్ ప్లాట్‌లకు మంజూరైన లేఅవుట్ అనుమతులు 2,862 ఎకరాలను కవర్ చేశాయి (2024తో పోల్చితే 512శాతం వృద్ధి), హౌసింగ్‌తో కూడిన లేఅవుట్లు 38.24 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణాన్ని చేరాయి (2024తో పోల్చితే 186శాతం వృద్ధి).. బిల్డింగ్ అనుమతుల ద్వారా 88.15 లక్షల చదరపు మీటర్ల అభివృద్ధికి ఆమోదం లభించింది (2024తో పోల్చితే +239శాతం, 2023తో పోల్చితే +87శాతం)

ఈ అసాధారణ ఆదాయ వనరులు హైదరాబాద్ నగర ప్రణాళికకు ప్రాణాధారంగా నిలుస్తోంది.. రోడ్లు, ప్రజా సౌకర్యాలు, పచ్చదన ప్రదేశాలకు ఇది కొత్త శక్తినిస్తుంది.

హెచ్ఎండిఏ వేగవంతమైన పురోగతి వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన దార్శనికత, ప్రోత్సాహకరమైన మద్దతు, అధికారుల అహర్నిశ శ్రమ ఉందని మెట్రోపాలిటన్ కమిషనర్ పేర్కొన్నారు. పారదర్శకత, బాధ్యత, నిబద్ధత ప్రతి అధికారిని అంచనాలకు మించి పనిచేయడానికి ప్రేరేపించింది. ఈ విధంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ పురోగతికి మార్గదర్శకంగా నిలుస్తోంది.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.